ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 269, పేజీలు : 10+4 వెల : 8.00



ఎసిబిలో అలజడి.. భారీగా డంప్ స్వాధీనం 2లో

గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ విడుదల 7లో









మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగిన భారత్ జోడో యాత్రలో గిరిజనులతో కలిసి కొమ్ము డ్యాన్స్ చేస్తున్న రాహుల్‌గాంధీ

2లో

## బిజెపిది విద్వేషం.. టిఆర్‌ఎస్‌ది దోపిడీ

ఆ రెండు పార్టీలు దొందు దొందే

**మోడీ, కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం**

**తెలంగాణలో నాల్గవ రోజు ఉత్సాహంగా సాగిన భారత్ జోడో యాత్ర**

# ఆ ముగ్గురూ జైలుకు

ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు

నాటకీయ ఫక్కీలో చంచల్‌గూడ జైలుకు తరలింపు

రామచంద్రభారతి, సింహయాజి, నందగోపాల్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు

తీవ్ర సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫాంహౌస్ ఉదంతం



నిందితులు రామచంద్రభారతి, నందగోపాల్, సింహయాజిలను శనివారం జైలుకు తరలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో పట్టుబడ్డ ము గ్గురు నిందితులను రిమాండు తరలించాలన్న పోలీసుల పంతం ఎట్టకేలకు నెగ్గింది. శివార్లలోని మొయినాబాద్‌లో గల పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో గత బుధవా రం సాయంత్రం వేళ వెలుగుచూసిన ఈ ఘటన టిఆర్‌ఎస్, బిజెపిల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీయడం తెలిసిందే. తమ చెందిన నలుగురు ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టి బిజెపిలోకి చేరేలా చూసేందుకు కుట్రజరిగిందని తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్

≫2

## కేసు విచారణపై హైకోర్టు స్టే

2లో



48 గంటలు ప్రచారం

## చేయొద్దు

మంత్రి జగదీశ్‌రెడ్డిపై ఇసి ఆంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్29:** తెలంగాణ రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఆంక్షలు విధించింది. 48 గంటల పాటు ర్యాలీలు, సభలు,

≫7

## మోడీ పెద్ద తప్పు చేశారు..

విభజన హామీలు విస్మరించారు


అమిత్‌షా చెప్పులు మోసిన చేతులతో బండి ప్రమాణం చేయడం పాపం

సమయం వచ్చినప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నీ చెబుతారు..

మోడీ సర్కార్ పాలన తీరుపై ఐదు చార్జ్‌షీట్లు వేసిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్29:** మునుగోడు,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ధనబలంతో కొనాలనుకుంటున్న బిజెపి పైన చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ చార్జ్‌షీట్‌లో నిర్దిష్టమైన ఆధారాలతో

≫2



తెలంగాణ భవన్‌లో శనివారం మీడియాకు ఛార్జిషీట్ చూపుతున్న మంత్రి కెటిఆర్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి




నేడు మునుగోడులో సిఎం కెసిఆర్

## బహిరంగసభ

ఎమ్మెల్యేలకు ఎరపై మాట్లాడే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్29:** మునుగోడు ఉపఎన్నిక ప్రచారం ముగిసేందుకురెండు రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో టిఆర్‌ఎస్ తనబ్రహ్మాస్త్రాన్ని బయటికి తీసింది. ఈనెల 30వ తేదీన (ఆదివారం) మునుగోడు నియోజకవర్గంలోని చండూరు వేదికగా టిఆర్‌ఎస్‌అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్య అతిథిగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఆదివారం సాయంత్రం 3 గంటలకు బహిరంగ సభ ప్రారంభం కానుంది. ఈ సభకు లక్ష మందిని తరలించడమే లక్ష్యంగా మంత్రి జగదీశ్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభకు టిఆర్‌ఎస్ శ్రేణులతో పాటు ఆపార్టీకి మద్దతిస్తున్న సిపిఎం, సిపిఐ శ్రేణులు సైతం పాల్గొననున్నాయి. సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఈ సభకు హాజరుకానున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక ఉప ఎన్నికకు సిఎం కెసిఆర్ ముఖ్య అతిథిగా రెండుసార్లు బహిరంగ సభ నిర్వహించడం ఇదే తొలిసారి. ఉప ఎన్నిక నోటిఫికేషన్‌కు ముందు మునుగోడు కేంద్రంగా టిఆర్‌ఎస్ నేతలు బహిరంగ సభ ఏర్పాటుచేయగా, తాజాగాచండూరులో మరోసారిబహిరంగ సభ నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కెసిఆర్ చండూరులో సుదీర్ఘంగా

≫7




## మావోయిస్టుల భారీ ఆయుధ సామాగ్రి స్వాధీనం
### ఆంధ్ర, ఒడిశా బోర్డర్‌లో ఘటన

**చర్ల, ప్రభాతవార్త:** ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్‌లో మావోయిస్టులు భద్ర పరిచిన భారీ ఆయుధ సామగ్రిని మల్కన్ గిరి పోలీసులు బిఎస్ఎఫ్(బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని జోడాంబో పోలీస్ స్టేషన్ పరిధిలోని కుసుంపేట అటవీ ప్రాంతం భారీ ఎత్తున మావోయి స్టులు ఆయుధ సామాగ్రి(డంప్) భద్రపరిచారన్న విశ్వసనీయ సమాచారం మేరకు భద్రతా బలగాలు అడవిని జల్లెడ పట్టారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున తుపాకులు, డిటోనేటర్లు, సుమారు 100 జిలెటిన్ స్టిక్స్, కెమెరా, ఫ్లాష్, ప్రెం

## ఏఓబిలో అలజడి

టర్, ల్యాప్‌టాప్, బ్యాటరీ, ఎలక్ట్రిక్ వైర్, కార్టెక్స్, వైర్‌గ్యాస్, గన్, రెడ్‌ఫ్లాష్ ఇలామావోయిస్టులు ఉపయోగించే ఆయుధ సామాగ్రి లభ్యమయ్యాయని మల్క న్‌గిరి పోలీసులు శనివారం పత్రికా విలేకర్ల సమావేశంలో ప్రవేశ పెట్టారు. కూబింగ్ కోసం అడవిలోకి వచ్చే పోలీసులనే లక్ష్యంగా చేసుకొని మావోయి స్టులు దాడులు నిర్వహించేందుకు పక్కా పథకం ప్రకారమే ఆయుధాలను సిద్ధం చేసుకున్నారని అన్నారు. మావోయిస్టులు చేసే పలు సంఘటనల వలన అమాయక ప్రజలు బలవుతున్నారని ఆంధ్ర, ఒడిస్సా బోర్డర్‌లో మావోయిస్టుల డంప్ లభ్యం అవ్వడంతో అప్రమత్తం అయిన పోలీస్ యంత్రాంగం అడవిలో కూంబింగ్‌ను ముమ్మరం చేసినట్లు మల్కాజ్‌గిరి ఎస్‌పి తెలిపారు.


శనివారం మావోయిస్టుల ఆయుధసామాగ్రిని చూపిస్తున్న పోలీసులు

## వారం - వర్జ్యం

**30-10-2022 ఆదివారం**
శ్రీ శుభకృత నామ సంవత్సరం దక్షిణాయనం కార్తీక మాసం, శుక్ల పక్షం, శర్ది స్వాతి
పంచమి ఉ.07-46; తదుపరి షష్ఠి తె.05-26
మూల ఉ.10-08
వర్జ్యం ఉ.08-37 ల 10-08
తిరిగి వర్జ్యం రా.07-05 ల 08-34
రా.కా.సా.4-30 – 6-00వ
యమగండం మ.12-00 ల 1-30వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి. వర్తలు వాయిదా.

**వృషభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. ఖర్చులు అధికం.

**మిథునం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** కుటుంబ వివాదాలు సమసిపో తాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**సింహం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. క్రీడా కారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వర్తలు వాయిదా.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బం దులుంటాయి. ఉద్యోగులకు సామాన్యం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచ క్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకా శాలు లభిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

**మకరం:** స్థిరాస్తులు కొనుగోలు. ఉద్యోగులకు పనిఒత్తిడి పెరుగుతుంది.

**కుంభం:** కళాకారులకు సన్మాన యోగం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మీనం:** మొండి బకాయిలు వసూలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మోడీ పెద్ద తప్పు చేశారు..

≫ కూడిన ఆరోపణలు చేసినట్లు కెటిఆర్ వివరించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.'ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉన్న పార్టీ చేసిన పనులు చెప్పాలి. వ్యక్తిగత దూషణలు చేయడం సరి కాదు. దివాళాకోరు రాజకీయాలను మునుగోడు ప్రజలు హర్షించరు. మునుగోడు లో అసాధారణమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ధ్యాంలో అధికారంలో ఉన్న మేం ఏం చేశామో స్పష్టంగా చెప్పి ఓట్లు అడుగుతున్నామని తెలిపారు.గెలిస్తే చేయబోయే పనులు కూడా చెబుతున్నామన్నారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మునుగోడును అనాథలా వదిలేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి మునుగోడులో ఏం చేసింది? బిజెపి వ్యక్తిగత నిందారోపణలు చేస్తోంది. బిజెపిని ఎండగట్టేం దుకే చార్జిషీట్ తీసుకొచ్చామన్నారు. జేపీనడ్డా ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఫ్లోరోసిస్ కేంద్రాన్ని పెడతానన్నారు. ఫ్లోరోసిస్ నిర్మూలన కోసం బిజెపి ఏమీ చేయలేదని పేర్కొన్నారు. ఫ్లోరోసిస్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయలేదు.ఫ్లోరో సిస్ వ్యాధిగ్రస్తులను అనాథలుగా చేసిందని ఆరోపించారు. దేశంలో ఏ ప్రధాని చేయని తప్పు మోడీ చేశారని, చేనేత,ఖాదీ ఉత్పత్తులపై పన్ను విధించిన మొట్టమొదటి ప్రధాని మోడీ అని తప్పుపట్టారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే దుర్మార్గపు కుట్ర చేసింది బిజెపియేనన్నారు. తెలంగాణను విద్యుత్ సమస్యల వలయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. సిలిండర్ ధర రూ.1100 దాటిందని తెలిపారు. పెట్రోలుధర పెంపుతో దిగువ, మధ్య తరగతి,పేదల నడ్డి విరిచారని దుయ్యబట్టారు..ముడి చమురు ధర పెరగకపోయినా మోడీ ధర పెంచేశారని ఆగ్రహంవ్యక్తం చేశారు. పెట్రోధరల పెంపుతో ఉప్పు,పప్పులు, బియ్యం, నూనె ధరలు పెరిగాయి. పేదల సంక్షేమ పథకాలకు కోత పెట్టాలని బిజెపి చూస్తోందన్నారు. నల్లధనం విషయంలో తెల్ల ముఖం వేశారన్నారు. జన్‌ధన్ ఖాతాల విషయంలో మధ్య తరగతి కుటుంబాల తరఫున చార్జిషీట్ వేస్తున్నామని కెటిఆర్ పేర్కొన్నారు.

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసుపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు కెటిఆర్ స్పందించారు. 'మేం ఏం మాట్లాడినా వక్రీకరిస్తారు. చట్టం కచ్చితంగా తన పని తాను చేస్తుందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సందర్భానుసారంగా సిఎం కెసిఆర్. దర్యాప్తు సంస్థల వివరాలు వెల్లడిస్తాయన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేలా మేం మాట్లాడబోయేది లేదని, తొందరపడొద్దని మా పార్టీ శ్రేణులకు ఇప్పటికే సూచించానని తెలిపారు. సమయం వచ్చినప్పుడు సిఎం అన్ని వివరాలు వెల్లడిస్తారన్నారు. ప్రమాణాలతో సమస్యలు పరిష్కారమైతే పోలీసులెందుకు? దొంగ ఎవరో.... దొర ఎవరో ప్రజలకు ఇప్పటికే అర్థమైందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణతో పాటు దేశ యువతకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ద్రోహం చేసిందని రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి ఇప్పటికే లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు, నల్లగొండలో ఫ్లోరైడ్ లూమ్ పార్క్ కడతామంటూ ఇచ్చిన హామీని కేంద్రం మరిచిందని విమర్శించారు. విభజన హామీలను ఇప్పటికీ నెరవేర్చకుండా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా కేంద్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. కృష్ణా జలాల పంపకాలలో నిర్లక్ష్యమైన రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి 19వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్స్ చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని కెటిఆర్ ఆరోపించారు. ఫ్లోరోసిస్ సమస్యపై మొదటి చార్జిషీట్, చేనేత,ఖాదీపై జిఎస్‌టికి వ్యతిరేకంగా రెండో చార్జిషీట్,రైతుల మోటార్లకు మీటర్లపై మూడో చార్జిషీట్, నీటి పంపకాల్లో తెలంగాణకు అన్యాయంపై నాలుగో చార్జిషీట్,పెట్రోల్,డీజిల్ ధరల పెరుగుదలపై ఐదో చార్జిషీట్ వేస్తున్నట్లు కెటిఆర్ చెప్పారు. మునుగోడు ప్రజలందరి తరఫున బిజెపిపై ఈ చార్జిషీట్లను వేస్తున్నట్లు తెలిపారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి మోడీ యువతను మోసం చేశారని కెటిఆర్ విమర్శించారు. ఉచిత పథకాలంటూ దాడి చేసి సంక్షేమ పథకాలకు సమాధి కడతాం అని ప్రకటించారు. కాశీకోట్ కోచ్ ఫ్యాక్టరీపై కేంద్రం నయవంచన చేసిందని ధ్వజమెత్తారు. ధాన్యం కొనకుండా కుటిల రాజకీయం చేసిన మోడీ రైతు విరోధి అని మండిపడ్డారు. బేటీ ఇండియా అంటూ ప్రభుత్వ రంగ సంస్థల్ని క్లియరెన్స్ సేల్ చేస్తున్నారని, కార్పొరేట్లకు కానుకలు ఇస్తూ సామాన్యులను పన్నులతో బిజెపి వేధిస్తోందని దుయ్యబట్టారు.

**కేంద్ర ప్రభుత్వంపై చార్జిషీట్ పెట్టడానికి కారణాలివే... కెటిఆర్**

నోట్ల రద్దు పేరుతో పనికి మాలిన నిర్ణయం తీసుకుని ప్రజలను ఇబ్బందుల పాలు చేసినందుకు కొత్త వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను అవస్థల పాలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వంపై చార్జిషీట్ దాఖలు చేస్తున్నామని పేర్కొన్నారు. 13 నెలల పాటు ఢిల్లీ రోడ్లపై అన్నదాతలు ఆందోళన చేయడానికి కారణమైనందుకు...లఖీంపూర్‌లో రైతులపైకి వాహనాలు ఎక్కించి చంపినందుకు చార్జిషీట్ దాఖలు చేస్తున్నామని తెలిపారు. రూపాయి మారకం విలువ పడిపోవడంతో, డాలర్ బలపడుతోందంటూ తలతిక్క వాదనలు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వంపై చార్జిషీట్ దాఖలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్ యాదాద్రి ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేసిన అంశంపై విలేకరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా చెప్పులు మోసిన చేతులతో బండి సంజయ్ యాదాద్రిలో ప్రమాణం చేయడం పాపమని, భక్తు మనోభావాలను దెబ్బతీశాయన్నారు. యాదాద్రిని సంప్రోక్షణ చేయాలని వేద పండితులను కోరుతున్నట్లు పేర్కొన్నారు.ప్రమాణాలు చేసుకుంటూ పోతే చట్టాలు, కోర్టుల అవసరం ఏముందీ? అని ప్రశ్నించారు.

## ఆ ముగ్గురూ జైలుకు

≫ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదు మేర కు పోలీసులతో పాటు రోహిత్ రెడ్డిలు కలిసి స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం విదితమే. ఈ క్రమంలో ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మతో పాటు ఎపిలోని చిత్తూ రుకు చెందిన సింహయాజీ అలియాస్ సింహయాజులు, హైదరాబాద్‌కుచెందిన నందకుమార్ ఊరఫ్ నందగోపాల్‌లు పట్టుబడ్డారు. ఈ ము గ్గురు రోహిత్ రెడ్డితో ఫోన్‌లో టిఆర్ఎస్ ఎంఎల్‌ల కొనుగోలు కోసం ఫోన్‌లో మాట్లాడిన వ్యవహారం స్టింగ్ ఆపరేషన్‌లో రట్టవడం సంచలనం రేపింది. రోహిత్ రెడ్డికి వ ంద కోట్ల రూపాయలు, మిగతా ముగ్గురు ఎంఎల్ఎలకు తలా 50 కోట్ల రూపాయలు చెల్లించేందుకు రెడీగా వున్నట్లు నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహ యాజి, నందకుమార్‌లు సిద్ధమవడం స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగు చూసింది. ఈ సందర్భంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సిబిఐ పేర్లను కూడా వారు వాడడం మరిం త సంచలనం రేపింది. దీని తరువాత స్టింగ్ ఆపరేషన్‌లో భాగంగా రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు రంగంలో దిగి ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను 26వ తేదీ రాత్రి అరెస్టు చేసి వీరిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. దీని తరువాత 27వ తేదీన వీరిని సరూ ర్‌నగర్‌లోని ఏసిబి కోర్టులో హాజరు పరచగా ప్రైవేటు వ్యక్తులపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడంపై న్యాయమూర్తి అభ్యంతరం చెప్పడంతో పా టు ఈ కేసులో లంచం తాలూకు సొమ్ము పట్టుబడక పోవడం వల్ల ముగ్గురు నిందితులకు వెంటనే బెయిలు మంజూరు చేయడంతో పాటు వీరికి సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇవ్వాలని పోలీసులను ఆదేశించారు. దీంతో సైబరాబాద్ పోలీసులు చేసేదిలేక ముగ్గురు నిందితులకు సిఆర్‌పిసి 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి పం పించి వేశారు. అయితే దీనిపై మరుసటి రోజు అంటే శుక్రవారం నాడు సైబరాబాద్ పోలీసులు ఎసిబి కోర్టు తీర్పును హైకోర్టులో అత్యవసర పిటిషన్ కింద సవాల్ చేశా రు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ముగ్గురు నిందితులను హైదరాబాద్ విడిచి వెళ్లరాదని ఆదేశించింది. దీనిపై శనివారంనాడు అత్యవసరంగా విచారణ చేబట్టి ఈ కేసులో ఎసిబి కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయడంతో పాటు టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులు రా మచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను వెంటనే సైబరాబాద్ పోలీసులకు లొంగిపోవాలని ఆదేశించింది. వీరిని రిమాండుకు తరలించాలన్న సైబరాబాద్ పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. దీని తరువాత వెంటనే రంగంలో దిగిన సైబరాబాద్ పోలీసులు టోలిచౌకిలోని హిల్‌టాప్ అపార్ట్‌మెంట్‌లో వున్న రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను అదుపులోకి తీసుకుని నేరుగా కమిషనర్ స్టీపెన్ రవీంద్ర ఎదుట హాజరు పరిచారు. అనంతరం న్యాయవాదుల సమక్షంలో సంతకాలు జరిగిన తరువాత ముగ్గురిని నార్సింగిలోని సైబరాబాద్ ఎస్ఓటి కార్యాలయానికి తరలించారు. అక్కడ వారిని కొంతసేపు విచారించారు. అనంతరం చేవెళ్లలోని సర్కారు ఆసుపత్రికి ముగ్గురిని తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇదే సమయంలో కరోనా పరీక్షలు కూడా నిర్వహించారు. ముగ్గురు ఆరోగ్యంగా వున్నట్లు వైద్యు లు నిర్ధారించిన తరువాత సాయంత్రం ఆరు గంటల సమయంలో తిరిగి మొయినాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసు స్టేషన్‌లో రామచంద్ర భారతి, సింహ యాజి, నందకుమార్‌లను పోలీసు అధికారులు మరోసారి విచారించి ఎంఎల్ఎలను ప్రలోభ పెట్టేందుకు సంబంధించిన కుట్ర కేసుకు సంబంధించి వాంగ్మూలం తీసుకు న్నారు. ఈ సమయంలో ముగ్గురు నిందితులు తమకు ఏమీ తెలియదని బుకాయించినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన సమయంలో జరి గిన స్టింగ్ ఆపరేషన్‌లో రట్టయిన ఆడియో, వీడియో సాక్ష్యాలను ముందు వుంచి ముగ్గురు నిందితులను భిన్న కోణాల్లో విచారించి తగిన సమాచారాన్ని పోలీసులు రా బట్టినట్లు తెలిసింది. దీని తరువాత రాత్రి తొమ్మిది గంటల సమయంలో రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను పోలీసులు భద్రత మధ్య సరూర్‌నగర్‌లోని ఎసిబి కోర్టు న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచారు. దీని తరువాత ఈ కేసును మరోసారి విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు రెండు వారాల పాటు రిమాండు విధించారు. దీని తరువాత ముగ్గురు నిందితులను సైబరాబాద్ పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## కేసు విచారణపై హైకోర్టు స్టే

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనానికి దారితీసిన ఎంఎల్ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసుపై పోలీసుల విచారణను నిలిపి వేయాలని బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారణకు స్వీకరించడంతో పాటు దీనిపై మునుగోడు ఎన్నికలు ముగిసే వర కు స్టే ఇచ్చింది. ఎంఎల్ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్రకేసు అంతా బోగస్‌గా బిజెపి చెబుతుండడం తెలిసిందే. మునుగోడు ఎన్నికల వేళ టిఆర్ఎస్ ఆడుతున్న నాటకంగా బిజెపి పేర్కొంటుండడం విదితమే. ఈ నేపథ్యంలోనే దీనిపై సిబిఐ లేదా హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని ఆ పార్టీ డిమాండ్ చేయసాగింది. ఈ కేసుపై రాష్ట్ర పోలీసుల విచారణపై తమకు నమ్మకం లేదని బిజెపి చెబుతున్నారు. ఇదే విషయమై బిజెపి నేతలు తమ డిమాండ్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు ఎంఎల్ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసు విచారణను మునుగోడు ఎన్నికలు ముగిసే వరకు స్టే ఇచ్చింది. అయితే ఇదే సమ యంలో ఈ కేసులో నిందితుల అరెస్టు, రిమాండు యధావిధిగా కొనసాగవచ్చని హైకోర్టు పేర్కొంది.

## రాష్ట్రంలో తాజా కేసులు 75

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్29:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 75 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రం లో 8,40,069పాజిటివ్ కేసులు నమోదయ్యా యి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్ప టివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8174మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,14,187మందికి కరోనా పరీ క్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుం చి 8,35,460మంది కోలుకోగా (99.45 శాతం) శనివారం 78 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 498కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధి లో 42 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## బిజెపిది విద్వేషం.. టిఆర్ఎస్‌ది దోపిడీ

### ఆ రెండు పార్టీలు దొందు దొందే
### మోడీ, కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం
### తెలంగాణలో నాల్గవ రోజు ఉత్సాహంగా సాగిన భారత్ జోడో యాత్ర

**హైదరాబాద్/ మహబూబ్‌నగర్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి విద్వేషం,రాజకీయాలు చేస్తుంటే, టిఆర్ఎస్ ప్రతిఅంశంలోనూ దోపిడికి పాల్పడు తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు దొందు దొందుగానే వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. మోడి, కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం భారత్ జోడోన యాత్ర 52వ రోజు తనయాత్రను ధర్మాపూర్‌లోని జయప్రకాష్ నారా యణ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ప్రారంభించారు. ఉదయం ఆరుగంటలకే తెలంగాణలో నాలుగవ రోజు యాత్రలో భాగంగా దేవరకద్ర నియోజవకర్గం నుంచి పాదయాత్రగా సాగిన రాహుల్ భారత్ జోడో జన జాతరగా ముందుకు సాగింది. జనసంద్రంతో సాగుతున్న యాత్ర పాలమూరు యూనివర్సిటీ, బడమీదపల్లి, గణేష్‌నగర్, వన్‌టౌన్ చౌరస్తా మీదుగా ఆర్‌టిసి బస్టాండ్ వరకు చేరుకున్న తరువాత అక్కడ అల్పాహారం కోసం విరాం తీసుకుని ఆ తరువాత న్యూటౌన్ చౌరస్తా, షాషాబ్ గుట్ట చౌరస్తా,మెట్టుగడ్డ, పద్మావతి కాలనీ మీదు గా సాగి ఎనుగొండలోని గోపాలరెడ్డి గార్డెన్ భోజన విరామం శిబిరానికి చేరు కుంది. నాలుగవ రాజు యాత్రలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మధుయాష్కి, సీతక్క, వంశీచందర్‌రెడ్డి, బల్మూరి వెంకట్, మెట్టుసాయికుమార్, సినీ నటి పూనమ్‌కౌర్ రాహుల్ వెంట సాగారు. పాదయాత్ర ప్రారంభం కాగానే ఎమ్మెల్యే సీతక్క అడవి బిడ్డలతో అడుగులూ వేస్తూ దేశాన్ని ఐక్యం చేస్తూ ముందుకు కదులుదాం అంటూ నిన దిస్తూ ముందుకు సాగింది. తమ అడవి బిడ్డలతో రాహుల్‌గాంధీ కొమ్ముడాన్స్ చేశారు. తమ జాతి సంతోషం ఉన్న దు:ఖమున్న ఆదివాసీ డోలుమోగిస్తూ ఆట పాటలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటామని, అలాంటి సంప్రదాయాన్ని రాహుల్ అన్న గౌరవిస్తూ మాతో పాటు కలిసి కొమ్ము నృత్యం చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని సీతక్కా సంతోషాన్నివ్యక్తం చేసింది. భోజన విరామ సమయంలో వివిధవర్గాలతో సమావేశమైన రాహుల్ వారికి యాత్ర ద్వారా భరోసాఇచ్చారు. అనంతరంఅప్పన్నపల్లి, కెసిఆర్ ఏకోపార్కు, శంకరాయ పల్లి, తండా మీదుగా రాహుల్ యాత్ర జడ్చర్ల చౌరస్తాకు చేరు కుంది. అక్కడ ప్రజలను ఉద్దే శించి రాహుల్‌గాంధీ ప్రసంగిం చగా, తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నేతలబల్మూరి వెంకట్ అను వదించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బిజెపి అన్నదమ్ముల నడువ విద్వేషాలు రగిలించి మనదే శాన్ని బలహీన పరిచేందుకు ప్రయత్నిస్తుందని మండిప డ్డారు. నోట్ల రద్దుతో దేశాన్ని విచ్ఛినం చేసిందని ధ్వజమె త్తారు. ఒకవైపు నరేంద్రమోడి రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే, తెలంగాణలో కెసిఆర్ దళిత, గిరిజనల భూ ములు గుంజుకునే పనిలో పడ్డా రని ఆరోపించారు. మోడి నల్ల చట్టాలను కెసిఆర్ పూర్తి ఇచ్చా దనిగుర్తుచేశారు.జిఎస్‌టి ద్వారా చేనేత కార్మికుల నడ్డి విరిచారన్నారు. దేశంలో విధ్వంసాలకు, విద్వేషాలకు వ్యతిరేకంగా ప్రజలు నిలుస్తున్నారన్నారు యాత్ర ద్వారా దేశ సమైక్యతను చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మన దేశ చరిత్రకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని వ్యాఖ్యానించారు. దేశంలోని నలుగురు సంపన్నులకు మాత్రమే సంపదను కొల్లగొట్టి పెడుతున్నారని మండిపడ్డారు. భారత్‌దేశంలో బిజెపి వలన అధిక సంపన్నులు, అధిక నిరుద్యోగులు ఉండటానికి బిజెపి కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యా, వైద్య సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనంతరం అక్కడి నుంచి నుంచి గొల్లపల్లి సమీపంలోని లలితాంబిక ఆలయం వద్ద ఏర్పాటుచేసి రాత్రి బస వద్దకు యాత్ర చేరుకుంది. కాగా రాహుల్‌గాంధీతో ఆ పార్టీ వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్యతో పాటు పలువురు వికలాంగులు కలిసారు.


మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగిన భారత్ జోడో యాత్రలో రాహుల్, సినీనటి పూనమ్‌కౌర్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 561668
2nd Prize Rs.7000/- 16247
3rd Prize Rs.3500/-
12522 13300 19607 33075 39851
59099 72199 75063 87659 87906
4th Prize Rs.200/-
0393 1977 4616 4780 5109 5410 6907
7814 8156 9627
5th Prize Rs.100/-
2475 4362 4722 4796 6074 7747 7978
8059 8994 9969
6th Prize Rs.50/-
0090 2620 3989 5335 6214 7503 8500
0130 2901 4024 5391 6236 7571 8511
0267 2906 4030 5490 6363 7629 9013
0365 2941 4223 5525 6474 7684 9068
0775 3142 4295 5722 6624 7692 9363
1127 3224 4300 5738 6694 7744 9665
1242 3266 4557 5749 6784 7896 9785
1392 3346 4632 5780 6795 7953 9835
2137 3376 4809 5796 6905 7968 9890
2228 3405 4812 5818 6996 8098 9982
2234 3455 4860 5906 6997 8139
2370 3484 4942 5913 7146 8152
2387 3828 4949 5965 7199 8189
2422 3869 5012 6088 7260 8363
2446 3911 5310 6149 7444 8372

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 625834
2nd Prize Rs.7000/- 05389
3rd Prize Rs.3500/-
01783 06695 20212 30255 58828
86321 87205 91169 96486 98311
4th Prize Rs.200/-
0677 0712 1163 1296 2738 3421 3564
4275 5039 6530
5th Prize Rs.100/-
1757 2568 3001 3145 3485 4434 4973
5513 6528 7917
6th Prize Rs.50/-
0206 1805 2812 4109 5965 7381 9331
0333 1901 2874 4127 6206 7730 9381
0418 1917 2903 4241 6331 7777 9444
0670 1959 2937 4414 6465 7948 9487
0837 2050 3085 4436 6526 8005 9506
0935 2054 3226 4445 6535 8036 9507
0974 2093 3313 4449 6654 8090 9565
1143 2130 3329 4476 6665 8200 9794
1149 2152 3398 4663 6732 8266 9804
1470 2375 3424 4987 6862 8372 9957
1483 2486 3536 5113 7087 8506
1522 2519 3682 5148 7107 8573
1728 2537 3895 5196 7182 8852
1755 2600 4058 5380 7263 8908
1766 2708 4103 5531 7323 9145

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:29/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 534526
2nd Prize Rs.7000/- 40365
3rd Prize Rs.3500/-
01027 09194 21471 25011 37369
43974 57610 60752 61960 90334
4th Prize Rs.200/-
2338 2583 3118 4564 5529 6288 6337
6938 7636 8803
5th Prize Rs.100/-
0111 1001 1428 2448 3158 4796 5648
6245 6776 9526
6th Prize Rs.50/-
0002 2197 3484 4357 5956 7146 8900
0013 2206 3602 4476 6118 7195 9196
0445 2238 3674 5061 6134 7262 9299
0712 2305 3680 5135 6137 7342 9384
0880 2441 3721 5337 6287 7368 9475
1115 2544 3875 5418 6335 7575 9645
1255 2558 3991 5534 6348 7874 9717
1307 2663 4076 5563 6496 7930 9766
1332 2831 4145 5615 6617 8080 9790
1344 2897 4146 5654 6669 8101 9939
1676 2926 4184 5656 6923 8427
1777 3065 4274 5685 6931 8507
1921 3076 4306 5793 7014 8552
1969 3136 4319 5852 7107 8785
2181 3426 4349 5869 7109 8831

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 639879
2nd Prize Rs.7000/- 87106
3rd Prize Rs.3500/-
08835 16275 23489 24141 39167
57885 69503 71644 78886 99906
4th Prize Rs.200/-
1498 1986 3353 3969 5519 6259 7374
7501 7667 9746
5th Prize Rs.100/-
0744 1947 2481 4309 5588 7605 7924
8003 9256 9883
6th Prize Rs.50/-
0210 1750 3149 4998 5942 7774 9462
0215 1761 3305 5033 5952 7853 9463
0295 1860 3471 5102 6330 7935 9472
0392 1895 3546 5192 6345 7958 9559
0719 1926 3728 5265 6606 8089 9576
0732 2159 3729 5326 6661 8177 9666
0817 2244 3918 5384 6714 8212 9728
0854 2311 4125 5444 6816 8512 9760
0976 2334 4238 5467 6830 8705 9764
1040 2443 4426 5556 7086 8734 9790
1143 2536 4502 5638 7161 8946
1197 2749 4537 5714 7235 8980
1375 2772 4539 5793 7398 9065
1641 2903 4544 5849 7585 9131
1728 2919 4894 5865 7648 9289

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 833285
2nd Prize Rs.7000/- 78434
3rd Prize Rs.3500/-
01357 20696 25327 45696 47603
54584 56923 57609 62282 94676
4th Prize Rs.200/-
1201 2352 2621 5506 7004 7445 7584
8392 8862 9228
5th Prize Rs.100/-
0449 0906 2859 2999 4358 4445 4580
6331 6971 8744
6th Prize Rs.50/-
0252 1649 3537 4943 6191 8049 9123
0330 1697 3615 5123 6363 8076 9150
0503 2002 3651 5208 6368 8100 9192
0550 2070 3707 5231 6414 8103 9321
0672 2201 3908 5232 6522 8196 9450
0728 2242 3922 5235 6532 8206 9531
0976 2480 4105 5292 6723 8290 9538
1106 2583 4182 5309 6873 8383 9590
1204 2806 4263 5315 6889 8501 9795
1240 2834 4399 5379 7203 8519 9851
1281 2912 4590 5567 7342 8737
1317 3196 4617 5648 7591 8775
1349 3232 4689 5834 7736 8895
1417 3322 4764 5855 8042 9096
1546 3367 4865 6127 8046 9099

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 429547
2nd Prize Rs.7000/- 14467
3rd Prize Rs.3500/-
07382 17755 23335 24519 42673
60059 65621 68470 72518 76931
4th Prize Rs.200/-
0476 2329 2476 3795 5665 5968 6176
8478 8995 9916
5th Prize Rs.100/-
0125 0884 1355 1498 3513 6678 7342
8947 9079 9872
6th Prize Rs.50/-
0031 1282 2574 3769 5023 6677 8681
0171 1311 2631 3888 5053 6698 8695
0191 1351 2679 4167 5134 6710 8705
0231 1410 2757 4200 5220 6739 9143
0311 1458 2859 4290 5371 6761 9385
0351 1510 2936 4372 5412 7136 9389
0422 1597 3035 4549 5618 7224 9561
0660 1765 3098 4631 5711 7524 9587
0699 1984 3317 4716 5825 7651 9650
0976 2278 3567 4733 6037 7738 9710
0991 2340 3584 4833 6144 7789
0999 2419 3586 4847 6241 8043
1142 2425 3701 4918 6345 8064
1145 2434 3723 4953 6432 8541
1214 2561 3743 5002 6501 8614

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 673503
2nd Prize Rs.7000/- 49015
3rd Prize Rs.3500/-
13065 17303 18734 31646 33111
42922 56945 65558 83028 93635
4th Prize Rs.200/-
0340 1329 3654 3908 4026 5690 6145
6209 6277 6392
5th Prize Rs.100/-
2853 3096 3234 3579 3986 4670 5181
5832 6049 8909
6th Prize Rs.50/-
0013 1056 2990 4457 5567 7274 9295
0027 1438 3200 4488 5844 7280 9344
0106 1931 3280 4518 5874 7344 9411
0201 1969 3419 4779 5888 7483 9452
0291 2000 3588 4841 5936 7487 9503
0382 2039 3590 4866 6152 7575 9535
0486 2067 3611 4954 6210 7619 9605
0519 2176 3685 4961 6283 7650 9701
0602 2442 3892 4978 6307 7930 9799
0640 2503 4069 5029 6364 7954 9867
0737 2582 4076 5042 6679 8062
0920 2733 4155 5063 6730 8215
0933 2771 4173 5098 6769 8414
0980 2939 4331 5169 6824 8878
1036 2976 4377 5399 7001 9031

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 419970
2nd Prize Rs.7000/- 27215
3rd Prize Rs.3500/-
03469 03630 19265 37546 49387
57446 67652 84409 92798 95054
4th Prize Rs.200/-
0218 0626 2311 3234 4968 5794 6174
6979 7475 8028
5th Prize Rs.100/-
0032 1698 2920 4154 4467 5940 6651
7636 7759 9454
6th Prize Rs.50/-
0176 0975 3197 5249 6198 7739 8951
0195 1281 3361 5402 6265 7780 9050
0281 1526 3429 5429 6295 7906 9158
0329 1655 3483 5463 6388 7981 9410
0346 1725 3698 5471 6425 8036 9414
0462 1817 3896 5757 6605 8273 9489
0503 2236 4032 5828 6668 8274 9600
0514 2360 4042 5865 6781 8299 9757
0650 2387 4133 5879 7037 8550 9940
0754 2429 4518 5891 7042 8625 9971
0771 2543 4611 5970 7276 8650
0830 2720 4789 5985 7338 8766
0877 2842 4833 5995 7394 8789
0910 2936 5109 6074 7555 8792
0950 3069 5230 6189 7693 8918

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/10/22


DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 335818
2nd Prize Rs.7000/- 59549
3rd Prize Rs.3500/-
03305 16510 20240 24533 36817
74688 78986 79611 86389 94520
4th Prize Rs.200/-
1247 2498 3476 3842 4319 5898 6098
6364 8107 8957
5th Prize Rs.100/-
1025 1494 3204 3770 4757 5016 6067
6698 6699 7797
6th Prize Rs.50/-
0033 2111 3503 4763 6007 7562 8881
0131 2131 3530 4918 6025 7664 8906
0652 2312 3561 4938 6065 7725 9035
0746 2391 3860 4952 6185 7801 9044
0869 2698 4084 5057 6330 7818 9088
1001 2755 4171 5131 6447 7885 9393
1041 2765 4238 5134 6724 8005 9478
1354 2899 4353 5255 6738 8060 9690
1425 3153 4437 5273 6772 8228 9814
1564 3154 4521 5362 6820 8259 9817
1805 3180 4552 5395 6982 8298
1840 3241 4582 5467 7088 8367
1846 3258 4620 5732 7292 8686
2043 3343 4665 5876 7386 8771
2080 3368 4745 5930 7534 8831

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 178201
2nd Prize Rs.7000/- 63167
3rd Prize Rs.3500/-
02691 03605 04041 13735 36159
57789 62617 62908 77929 88188
4th Prize Rs.200/-
0943 1439 2417 4013 4803 5848 6781
7076 7604 8713
5th Prize Rs.100/-
0300 1286 3323 4785 4935 5103 6048
6761 8768 9254
6th Prize Rs.50/-
0048 1201 3051 4359 6272 7617 9033
0062 1430 3061 4422 6279 7622 9079
0137 1458 3144 4450 6386 7850 9256
0433 1520 3255 4524 6629 7870 9272
0466 1557 3407 4651 6630 8019 9405
0613 1634 3523 4904 6741 8032 9426
0618 1740 3809 4964 6888 8168 9719
0692 1750 3841 5019 6898 8269 9720
0723 1790 3890 5032 6939 8492 9752
0911 1885 4051 5215 6959 8563 9820
0941 2256 4114 5536 7151 8655
0948 2647 4190 5823 7168 8657
1010 2648 4259 5955 7348 8686
1105 2689 4261 6071 7505 8820
1156 2839 4294 6124 7587 8968

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 126210
2nd Prize Rs.7000/- 59739
3rd Prize Rs.3500/-
15358 15909 26840 37419 48200
59219 61440 72858 83912 94733
4th Prize Rs.200/-
2258 2544 2560 4364 6365 6906 7565
8415 8814 9208
5th Prize Rs.100/-
0088 0853 2894 2923 3088 3444 3946
6497 6972 9512
6th Prize Rs.50/-
0057 0936 2270 3434 4869 6721 8815
0223 0938 2302 3545 4917 6856 8873
0228 1125 2310 3579 5220 7126 9585
0424 1173 2340 3597 5543 7255 9654
0427 1201 2457 3719 5545 7324 9673
0479 1353 2678 3929 5546 7397 9719
0502 1589 2766 3949 5768 7541 9832
0540 1732 2876 3955 5874 7555 9917
0596 1745 2905 3981 5929 7775 9955
0617 1753 2928 4187 6011 7908 9976
0683 1787 3194 4513 6143 8166
0697 1854 3197 4527 6290 8293
0799 1934 3362 4556 6551 8498
0851 2013 3382 4612 6568 8555
0913 2190 3394 4824 6632 8696

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 214233
2nd Prize Rs.7000/- 47864
3rd Prize Rs.3500/-
14889 25278 25699 36269 47249
58265 69627 71372 82425 93227
4th Prize Rs.200/-
0425 1749 1753 1940 4714 7273 7490
7575 7892 9643
5th Prize Rs.100/-
0153 1221 1894 3820 5141 6111 7911
8770 8915 9299
6th Prize Rs.50/-
0101 2106 3140 4503 5758 7266 8738
0196 2199 3249 4651 5808 7324 9067
0248 2240 3277 4976 5839 7466 9079
0351 2258 3287 5085 5925 7720 9118
0361 2369 3432 5371 6020 7825 9129
0477 2413 3460 5373 6086 8039 9290
0669 2443 3493 5417 6253 8075 9325
0706 2450 3517 5460 6430 8175 9664
0777 2481 3605 5502 6609 8247 9862
1098 2679 3791 5526 6622 8342 9921
1204 2695 4006 5567 6641 8522
1258 3003 4085 5628 6703 8566
1583 3028 4237 5647 6743 8638
1643 3082 4251 5681 6856 8672
1714 3085 4311 5715 7171 8684




## ఉమ్మడి పౌరస్మృతి అమలుకు గుజరాత్ నిర్ణయం

**అమ్మాదాబాద్, అక్టోబరు 29:** గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వం సంచలన నిర్ణయం ప్రకటించింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలుకు సంబంధించి కమిటీ ఏర్పాటుచేయాలని మంత్రివర్గం శనివారం ఆమోదం తెలిపింది. రాష్ట్ర హోంమంత్రి హర్ష్‌సంఘ్వి ఈమేరకు ఆమోదం వివరాలను తెలిపారు. త్వరలోనే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలవుతున్న నేపథ్యంలో కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటుకానున్న కమిటీలో ముగ్గురునుంచి నలుగురుసభ్యులు ఉంటారని కేంద్ర మంత్రి పర్షోత్తమ్‌రూపాల తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో సిఎం భూపేంద్రపాటిల్ శనివారం జరిపిన మంత్రివర్గ సమావేశంలో ఈచరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు సంఘ్వి తెలిపారు. గుజరాత్‌లో ఉమ్మడి పౌరస్మృతిని అమలుచేసేందుకు కమిటీ ఏర్పాటుచేయాలనే నిర్ణయానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలు అవసరాన్ని కమిటీ పరిశీలించి అందుకు సంబంధించిన ముసాయిదాను సిద్ధంచేస్తుందని సిఎం భూపేంద్ర పటేల్ ట్వీట్‌చేసారు. అంతకుముందు ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలు కూడా తమ రాష్ట్రాల్లో ఉమ్మడిపౌరస్మృతిని అమలుకు సిద్ధమేనని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## గుజరాత్‌లో పంట దెబ్బతిన్న రైతులకు రూ.630 కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతాంగానికి నష్టపరిహారంగా గుజరాత్ ప్రభుత్వం 630.34 కోట్ల రూపాయలను ప్రకటించింది. ఇందువల్ల ఆ రాష్ట్రంలోని 14 జిల్లాల్లోని 2,554 గ్రామాల్లోని 8 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటికే దీనికి సంబంధించి 14 రాష్ట్రాల్లో సర్వే నిర్వహించినట్లు గుజరాత్ వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రెండు హెక్టార్ల సాగు భూమి ఉండి అందులోని అరటి పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు 30 వేల రూపాయలు అందించనున్నారు. కనిష్ట పరిహారం 4 వేల రూపాయలుగా నిర్ణయించారు. దీనికి సంబంధించి పంట నష్టపోయిన రైతులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోకునేలా ఏర్పాట్లు చేశారు.

## కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆర్టీసి పిఆర్సీ ఫైల్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) కార్మికులకు పిఆర్సీ అమలు చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సంబంధిత ఫైలును కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు. ఈ మేరకు దీనికి సంబంధించిన పిఆర్సీ ప్రతిపాదన ఫైలును రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేంద్ర కమిషన్‌కు పంపించింది. ఈ నేపథ్యంలో పిఆర్సీ అమలు చేసేందుకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వివిధ అనుమానాలను లేవనెత్తుతూ వాటికి వివరణ ఇవ్వాల్సిందిగా తిరిగి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపించింది. వాటిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ ప్రభుత్వానికి పంపి వివరాలను తెప్పించుకుని వాటిని మళ్లీ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో తమకు పిఆర్సీని అమలు చేసేందుకు వీలుగా ఎన్నికల నియమావళి నుండి మినహాయింపు నివ్వాలని ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీలో పనిచేస్తున్న 47 వేల మంది కార్మికుల కుటుంబాలను పరిగణనలోకి తీసుకుని పిఆర్సీ అమలు చేసేందుకు వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు.

## హైదరాబాద్‌లో భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నవంబరు 1వ తేదీన హైదరాబాద్ జరగనుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ నవంబరు 1వ తేదీన ఉదయం శంషాబాద్ నుంచి ఆరంఘర్ వరకు పాద యాత్ర ఉంటుందన్నారు. సాయంత్రం 4గంటల నుంచి చార్మినార్ వద్ద రాజీవ్ సద్భావన యాత్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కణ ఉంటుందన్నారు.

ఆ తరువాత పాతబస్తీ మీదుగా గాంధీభవన్ నుంచి అసెంబ్లీ, సెక్రటేరియట్ మీదుగా నెక్లెస్ రోడ్డులోని ఇంద్రిగాంధీ విగ్రహం వరకు యాత్ర ఉంటుందని, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సభ ఉంటుం దన్నారు. అక్కడి నుంచి బోయిన్‌పల్లి రాజీవ్‌గాంధీ సెంటర్‌లో రాత్రి బస చేస్తారన్నారు. నవంబరు 2వ తేదిన బాలనగర్ చౌరస్తా, బిహెచ్‌ఇఎల్ మీదుగా నగరం దాటి వెళ్తారన్నారు. ప్రజలు, కాంగ్రెస్ అభిమానలు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రను విజయవంతం చేయాలన్నారు.

# వారసత్వ యోచనలకు టెక్నాలజీని జోడిస్తే ఫలితాలు అద్భుతం

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్
- రెండేళ్లలో దేశమంతా 5జి సేవల విస్తరణ: కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29, ప్రభాతవార్త:** భారత ప్రాచీన కాలం నుంచి పాటించిన పద్ధతులు, ఆలోచనలు ఎంతో ఉత్తమంగా ఉండేవని, మన వారసత్వ ఆలోచనలకు టెక్నాలజీని జోడిస్తే నేటి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. స్టార్టప్ రంగంలో రాణించాలనుకునే నేటి విద్యార్థులకు మన గత చరిత్రను పరిశీలిస్తే ఎన్నో ఉత్తమ ఆలోచనలు వస్తాయని అన్నారు. టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా ఉన్న 5 సంస్థలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఫుట్‌వేర్ డిజైన్ ఆండ్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్(ఎఫ్‌డిడిఐ), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడి), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టి), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్(ఐఐపి)ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశ్రమలు, ఆహార, టెక్స్‌టైల్ శాఖమంత్రి పీయుష్ గోయల్‌తో కలిసి ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వృద్ధికి డిజిటలైజేషన్, ఇన్నోవేషన్ ఆండ్ ఎంట్రపెన్యర్‌షిప్ అనే అంశంపై ప్రసంగించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ రానున్న 25 ఏళ్లలో దేశం 5 రంగాల్లో వృద్ధి సాధించాలని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారని, నేటి యువత అందుకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. ఎంతో ఉన్నతమైన మన సాంస్కృతిక, వారసత్వ ఆలోచనలను మరోసారి ముందుకు తీసుకురావాలని సూచించారు. గత చరిత్రకు నేటి ఆధునికతను జోడిస్తే నేటి సమాజానికి ఉపయోడపడే ఎన్నో ఆవిష్కరణలు పుట్టుకువస్తాయని అన్నారు. నేటి యువత కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆయా రంగాల్లోని వారికి ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. ప్యాకేజింగ్ రంగంలో సైతం యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సూచించారు. పరిశ్రమల శాఖమంత్రి పీయుష్ గోయల్ మాట్లాడుతూ రానున్న 18 నుంచి 24 నెలల్లో దేశమంతా 5జి సేవలను విస్తరిస్తామని అన్నారు. 5జి సేవల విస్తరణతో స్టార్టప్ రంగం మరింత వృద్ధి సాధిస్తుందన్నారు. స్టార్టప్ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు పేటెంట్ వ్యవస్థను పరిష్టం చేస్తున్నట్లు తెలిపారు. పేటెంట్ రైట్స్ దరఖాస్తు కోసం ఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, మొత్తం విధానాన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు.

రానున్న రోజుల్లో కంట్రోలర్స్, ఎక్జామినర్స్ నియామకాలను సైతం పెద్దఎత్తున చేపడుతామని అన్నారు. ప్రతి ఇనిస్టిట్యూట్‌లో రీసెర్చ్ ల్యాబ్ ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. నేడు ప్రపంచం కొత్త ఆలోచనలు, ఐడియాల కోసం చైస్తుందన్నారు. ప్రజలు రోజువారి జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనే స్టార్టప్‌లు విజయవంతం అవుతాయని అన్నారు. రానున్న 30 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 30 నుంచి 35 ట్రిలియన్ డాలర్ల శక్తిగా అవతరిస్తుందన్నారు. నేడు భారత టెక్నాలజీ రంగం ప్రపంచంతో పోటీపడుతుందని, కోవిడ్ సమయంలో దిగుమతి చేసుకున్న ఆర్‌టిపిసిఆర్ స్వాప్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకొని కేవలం 10 రోజుల్లోనే అభివృద్ధి చేసి 1రుపాయికే అందించిన ఘనత భారత టెక్నాలజీదని అన్నారు.

తాను వేసుకున్న కోవిడ్ వ్యాక్సిన్ నగరం నుంచి అభివృద్ధి చెంది, ఉత్పత్తి కావడం అభినందనీయమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక రంగంలో స్థబ్దత నెలకొన్నా, భారత ఆర్థిక రంగం మాత్రం అభివృద్ధి పథంలో వెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆప్ ఐఐటి అసిస్టెంట్ సెక్రెటరీ రాజీవ్‌సింగ్ ఠాకుర్, ఎఫ్‌డిడిఐ ఎండి అరుణ్‌కుమార్ సిన్హా, నిఫ్ట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ మంత్రి, ఎన్ఐడి ఎండి శేఖర్ ముఖర్జీ, ఐఐఎఫ్‌టి ఎండి సతీంధర్ భాటియా తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్

# ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సుప్రీం ఝలక్

### కేన్సర్ రోగి బెయిల్ రద్దు పిటిషన్‌పై లక్ష జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది ఎంతో విలువైన కోర్టు సమయాన్ని వృథాచేసారంటూ ఆక్షేపించింది అక్కడితో ఆగకుండా లక్ష రూపాయలు జరిమానా కూడా విధించింది. కేన్సర్‌తో బాధపడుతున్న ఓ నిందితుడి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఇడి దాఖలుచేసిన పిటిషన్ శనివారం సుప్రీం కోర్టు విచారించింది. ఈ క్రమంలోనే ఇడిపై అగ్రహించింది. అంతేకాకుండాస్టేషనరీ లీగల్‌ఫీజులు కూడా వృధా అయ్యాయని విచారం వ్యక్తంచేసింది. కేన్సర్ బాధితుడైన నిందితుడు ఓ ప్రైవేటు బ్యాంకులో పని చేస్తున్నాడు. ఆతడు రూ.24 కోట్లమేర మోసం చేసినట్లు ఆరోపణలు రావ డంతో పోలీసులు అరెస్టుచేసారు. అప్పటినుంచి కేసు విచారణ కొనసాగుతూనే ఉంది. ఇందులో భాగంగా గత ఏడాది నవంబరు 12న అలహాబాద్ హైకోర్టు ఆయన చికిత్స రిపోర్టులను చూసి నిందితుడికి బెయిల్ మంజూరుచేసింది. కేన్సర్ వ్యాధిగ్రస్తుడు కావడంతో ఆతనిని జైలులో ఉంచలేమని వెల్లడించింది. ఆ తీర్పును సవాల్‌చేస్తూ ఇడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ ఎంఎం సుందరేశన్‌లతో కూడిన ధర్మాసనం విచారణజరిపింది. ఈకేసులో సుప్రీంకోర్టు జోక్యమే అవసరం లేదని న్యాయమూర్తులు తెలిపారు. ఇలాంటి వాటివల్ల కోర్టు సమయం వృధా అవుతుందన్నారు. పిటిషన్ వేసిన ఇడి అధికారికి లక్షరూపాయలు జరి మానా విధించింది. ఆ సొమ్మును నెల రోజుల్లోపు సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఆ సొమ్ములో సగం నేషనల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీకి మిగిలిన సొమ్ము సుప్రీంకోర్టు ఆర్బిట్రేషన్ అండ్ కన్సీలియేషన్ ప్రాజెక్టుకమిటీకి అందచేయ నున్నట్లు కోర్టు వెల్లడించింది.



## 12న పిఎం మోడీతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని నవంబరు 12వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించి దాన్ని జాతికి అంకితం చేయనున్నారు. ఇందుగాను ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎరువులు, రసాయన శాఖ కార్యదర్శి అరుణ్ సింఘాల్ శనివారం రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల కర్మాగారంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎరువుల కర్మాగారంతో పాటు, ఎన్టీపీసీ టౌన్‌షిప్, మహాత్మాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్, ప్రధాని సభ ప్రాంగణం, ఎరువుల కర్మాగారంలో ప్రధానమంత్రి వెళ్లే రూట్ మ్యాప్‌ను ఆద్యాంతం క్షణ్ణంగా పరిశీలించారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాటను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పత్తి కొనుగోళ్లలో వ్యాపారులదే ఇష్టారాజ్యం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** పత్తి కొనుగోళ్లలో వ్యాపారులదే ఇష్టారాజ్యమవుతోంది. కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో పలువురు రైతులు పత్తిని వ్యాపారులకు తక్కువ ధరలకు తెగనమ్ముకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ పేరుతో వ్యాపారులో ధరల్లో కోత పెడుతున్నారు. క్వింటాలుకు కొందరి వద్ద 7 వేల రూపాయలకు, మరికొందరి వద్ద తేమ ఎక్కువగా ఉందని చెబుతూ 5 వేల రూపాయలకే కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. సగటున క్వింటాకు 5 వేల రూపాయలు కూడా రావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాలు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతున్నాయి. డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాలతో పోలిస్తే విద్యుత్ వాహనాలు ఖరీదు ఎక్కువైనా, పలువురు వినియోగదారులు వీటిపైనే మక్కువ చూపుతున్నారు. పెట్రోల్ భారం లేకుండా కేవలం తక్కువ ఖర్చుతో చార్జింగ్ చేసుకోవడంతో ప్రధానంగా మధ్య, పేద తరగతి వర్గాలకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతోంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విద్యుత్ వాహనాలకు జీవితకాల పన్ను (లైఫ్ టాక్స్) సైతం కలిసివస్తోంది. విద్యుత్ వాహనాలకే కేవలం రిజిస్ట్రేషన్ వ్యయం మాత్రం అవుతోంది. దీంతో పలువురు విద్యుత్ వాహనాలపైనే ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్‌లో గత మూడు నెలల్లో 21 వేల విద్యుత్ వాహనాలు రోడ్లపైకి వచ్చినట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి నుండి ఈ నెల 26వ తేదీ వరకూ మొత్తం 38,600 విద్యుత్ వాహనాలు రిజిస్ట్రేషన్ అయినట్లు తెలిపారు. వీటిలో 33 వేల వాహనాలు కేవలం ద్విచక్రవాహనాలు కావడం విశేషం. అలాగే రాయితీల్లో భాగంగా విద్యుత్ వాహనాల విషయంలో జీవితకాల పన్నుకు సంబంధించిన రాయితీ 120 కోట్ల రూపాయలు వినియోగదారులకు కలిసివచ్చినట్లు అధికారులు లెక్కకట్టారు. కాగా విద్యుత్ వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం విధిగా ఉండాలి. గంటకు గరిష్టంగా 25 కిలో మీటర్ల లోపు వేగంతో ప్రయాణించే విద్యుత్ వాహనాలు నడిపే వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదని తెలిపారు. అంతకు మించి వేగంతో వెళ్లే సామర్థ్యం కలిగిన విద్యుత్ ద్విచక్ర వాహనాలు నడిపే వారికి విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## నాగులచవితి పర్వదినాన పెద్దశేషునిపై దేవదేవుడు

**తిరుమల,అక్టోబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసాన...శనివారం సాయంత్రం చల్లటి గాలులు వీస్తుండగా నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహ నంగా చేసుకుని ఊరేగారు. కలియుగవైకుంఠం తిరుమలలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలంకృతుడ్నిచేసి మాడవీధుల్లో ఊరేగించారు. చిరుజల్లులు పడు తుండగా చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవేంక టేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజ లందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూర్యులలో ఆద్యుడు. పెద్దశేషవాహనాన్ని వీక్షించిన భక్తులు గోవిందనామస్మరణలతో భక్తితో లీనమయ్యారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంప తులు, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్,ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# రష్యా నౌకాదళాలపై డ్రోన్ల దాడి

### సమర్థంగా తిప్పి కొట్టామంటున్న రష్యా



**మాస్కో, అక్టోబరు 29 :** క్రిమియాలోని రష్యా దళాలపై డ్రోన్ దాడి జరిగింది. అయితే, ఈ దాడులను రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని అధికారులు తెలిపారు. 2014 నుంచి క్రిమియా రష్యా ఆక్రమిత ప్రాంతంగా ఉంది. క్రిమియాలోని సెవాస్టోపోల్ ఓడరేవు వద్ద విధుల్లో ఉన్న రష్యా నౌకాదళాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాల సమయంలో ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. మొత్తం 9 డ్రోన్లతో దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే, వాటన్నిటినీ కూల్చివేసినట్లు రష్యా చెబుతోంది. తమ మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం జరగలేదని పేర్కొంది. అయితే, ఈ దాడుల్లో రష్యాకు చెందిన పలు యుద్ధ నౌకలు దగ్ధమైనట్లు సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. తీరప్రాంతంలో దట్టంగా పొగలు కమ్మేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనతో ఓడరేవును తాత్కాలికంగా మూసివేశారు. ఈ దాడికి పాల్పడింది ఉక్రెయిన్ సైన్యమేనని రష్యా భావిస్తోంది. కొన్ని రోజుల క్రితం సెవాస్టోపోల్ సమీపంలోని ఓ థర్మల్ విద్యుత్ కేంద్రంపై డ్రోన్ దాడి జరిగింది.

ఇటీవల క్రిమియాతో రష్యాను కలిపే కెర్చ్ వంతెనపై పేలుడు అనంతరం రష్యా, ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రమైన విషయం తెలిసిందే. ఆ పేలుడు జరిపింది ఉక్రెయిన్‌గా ఆరోపించిన రష్యా దాడుల్ని ఉధృతం చేసింది. ఇప్పుడు జరిగిన డ్రోన్ దాడితో రష్యా ఎలాంటి ప్రతీకార చర్యలకు దిగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## దేశం వేగంగా రూపాంతరం

### సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ అద్వితీయ ప్రగతి

### రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ సతీష్‌రెడ్డి


సతీష్‌రెడ్డిని సన్మానిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు29, ప్రభాతవార్త:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత దేశం వేగంగా రూపాంతరం చెందుతుందని రక్షణ శాఖా మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ జి. సతీష్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటరాక్షన్‌లో పాల్గొన్న సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళుగా శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్వితీయ ప్రగతి కనబర్చిన భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశం చాలా రంగాలలో దూసుకుపోతుందని ఇందులో స్పేస్, డిఫెన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థ, క్వాంటమ్ టెక్నాలజీ, ఐ.టి రంగాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు. ఆతరువాతే విజయాలు వస్తాయని అన్నారు. స్పేస్ టెక్నాలజీ అందుబాటులోకివచ్చాక ఇస్రో నుంచి ఎస్ఎల్‌వి, ఏఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, మార్స్ మిషన్, మూన్ మిషన్, జియో శాటిలైట్ లాంచింగ్ స్టేషన్ ద్వారా ఘననీయవృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు. సైన్స్ అంట్ టెక్నాలజీలో అకామిక్ ఎనర్జీ, న్యూక్లియర్, పోక్రాన్, డిఫెన్స్‌లో 1988 నుంచి విజయాలు సాధిస్తూనే ఉన్నామన్నారు.

# ఇన్‌ఫార్మర్ల సృష్టికర్తలు పోలీసులే

### ఇర్పా కనకమ్మ చావులో మా ప్రమేయం లేదు: మావోయిస్టు నేత ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** ఇన్‌ఫార్మర్‌ల సృష్టికర్తలే (పోలీసులు) ఇర్పా కనకమ్మ చావుకు బాధ్యత వహించాలని, మావోయిస్టులపై, నాయకత్వంపై పోలీసులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్ (బీకే -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు అవార్డులు, రివార్డుల కోసం అమాయకులను నక్లలెట్ల ముద్ర వేసి బూటకపు ఎన్‌కౌంటర్‌లు చేసి కిరాతకంగా చంపే పోలీసులు వేదాలు వల్లిస్తున్నారని విమర్శించారు. వీళ్ళ ప్రమోషన్‌ల కోసం చంపిన వాళ్లకు కుటుంబాలు లేవా? వాళ్లు పేదలు కాదా? ఇప్పటికి ఎందరో అమాయకులైన ఆదివాసీలు, నిరుపేదలు, మా పార్టీతో ఎలాంటి సంబంధాలు లేకుండా ఏళ్ల తరబడి అక్రమంగా జైళ్లో మగ్గుతున్నారని అన్నారు. వాళ్ళంతా మావోయస్టు ప్రభావిత ప్రాంతాలలో నివాసం ఉండడమే దీనికి కారణమా? ఇదే వారు చేసిన పెద్ద నేరమా ? అని ప్రశ్నించారు. ఇటీవల కుర్నపల్లికి చెందిన ఇర్పా రామారావును పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నందున పార్టీ శిక్షించిందని, దీనికి పెడద్దాలు తీస్తూ మావోయిస్టు పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం పోలీసులు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇదే క్రమంలో పార్టీ నాయకత్వంపై నమ్మసఖ్యం కాని ఆరోపణలు, కేసులు బనాయిస్తూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, పార్టీ నుండి ప్రజలను వేరు చేసి నాయకత్వంపై నిందలు మోపితే ప్రజలు నమ్ముతారని ఆశపడుతున్నారు. బానిసకు ఒక బానిస అయిన పోలీసులు ఎవరి కోసం పనిచేస్తున్నారో మావోయిస్టు పార్టీ ఎవరి కోసం పనిచేస్తుందో తెలుసుకోలేని అంతా అమాయకులు కారు ప్రజలు అని, నిత్యం ప్రజలను వేధింపులకు గురి చేస్తూ డబ్బు, అధికారం, ఉన్నవాడి చేతిలో కీలు బొమ్మలుగా పనిచేసే మీరు పార్టీ నాయకత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇర్పా కనకమ్మ చావును మావోయిస్టు పార్టీకి ఆపాదిస్తున్నారని, దీనికి ముమ్మటికి పోలీసులు బాధ్యత వహించాలని, పార్టీకి ద్రోహం చేసే వాడిని క్షేమించేది లేదని, కనకమ్మ చావుతో పాటు ఇన్‌ఫార్మర్‌ల చావులన్నింటికి పోలీసులదే అని, మావోయిస్టు పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, పార్టీపై నాయకత్వంపై పోలీసులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

## మరో ఎల్‌విఎం3 ప్రయోగానికి ఇస్రో సిద్ధం

### మహేంద్రగిరిలో కీలక క్రయోజనిక్ ఇంజన్ పరీక్ష విజయవంతం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవు తున్నారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో రాకెట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా మహేంద్ర గిరిలోని ఎల్‌పీఎస్ఈ కేంద్రంలో క్రయోజనిక్ మోటారు స్థిర పరీక్ష విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో శనివారం ప్రకటించింది. ఈ స్థిర పరీక్ష 25 సెకన్లపాటు విజయవంతంగా మండింది. ఘన, ద్రవ ఇంధనాలతో కూడిన ఇంజన్లతో పాటు ఎల్‌వీఎం 3 రాకెట్‌తో క్రయోజనిక్ దశ కూడా కీలకంగా ఉంది.

ఈ దశలో 25 టన్నుల అతిశీతల క్రయో ఇంధ నాన్ని వాడతారు. కీలకమైన ఈ పరీక్ష విజయ వంతం కావడంతో వచ్చే జనవరి, ఫిబ్రవరిలలో రాకెట్‌ను ప్రయోగించడానికి మార్గం ఏర్పడినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. యూకేకి చెందిన వన్‌వెబ్ ఇండియా వారి మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇటీవలే ఇందులో మొదటి ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి విశ్వవ్యాప్తంగా ఇస్రో జేజేలు అందుకుంది.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నం.DB/HD/05/2022-23, తేది: 22.10.2022
క్ర.సం.1. పనిపేరు: వనపర్తి జిల్లాలో వనపర్తి-ఆత్మకూరు 27/2-6 కి.మీ. నుండి సిసి రోడ్ నిర్మాణానికి ER. టెండరుకు సుమారు మొత్తం (రూ.లక్షలలో): 7.50. టెండర్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 04.11.2022 మ.3.00గం. నియమ నిబంధనలకు 'ఇప్రొక్యూర్ మెంట్ ప్లాట్‌ఫాం www.telangana.eprocurement.gov.in వద్ద లాగ్ ఆన్ అవ్వండి. ఫోన్ నం. 08545-232031.
సం/-. జిల్లా R&B అధికారి, వనపర్తి జిల్లా.
DIPR.No.2072-DP/CL/Advt/1/2022-23 తేదీ: 29.10.2022

నాలుగు వందల కోట్ల రూపాయలతో నలుగురు అధికార టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే భారీడీల్ ప్రకంపనలు సృష్టించింది. పార్టీ ఫిరాయిస్తే ఒక్కొక్కరికీ రూ.100 కోట్లతోపాటు కాంట్రాక్టుల ఆశచూపుతూ ఢిల్లీలో అధికార బిజెపికి చెందిన ఒక అగ్రనేతతో ఫోన్‌లో మాట్లాడించే యత్నంచేసిన మధ్యవర్తులను రాష్ట్ర పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుకున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారంతోనే పక్కాగా వల పన్ని, మొత్తం బేరసారాలనూ దాదాపు గంటన్నరపాటు ఆడియో,వీడియో రికార్డింగ్ చేసిన ఆధారాలతో సహా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో పెనుప్రకంపనలుచోటు చేసుకున్నాయి.అధికార టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను రూ.400 కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు చేసిన యత్నాన్ని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేశారు.ఎమ్మెల్యే కొనుగోలుకు యత్నించిన మధ్యవర్తులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వ్యవహారం ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ విషయంలో తెలంగాణ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. కేసును సిబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో రిట్‌పిటీషన్ దాఖలు చేసింది.ఘటనపై సిట్‌ను నియమించాలని పిటీషన్‌లో కోరింది.బిజెపి తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. బిజెపి పార్టీ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో తమపార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టిఆర్‌ఎస్ కుట్ర చేసిందని పిటీషనర్ పేర్కొన్నారు.సిబిఐ,సిట్టింగ్ జడ్జితో ఈకేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు.పిటీషన్‌లో 8 మందిని ప్రతివాదులుగా చేర్చారు. తెలంగాణ హోం ప్రిన్సిపల్ సెక్రటరీ,తెలంగాణ డిజిపి,సైబరాబాద్ పోలీస్ కమీషనర్,రాజేంద్రనగర్ ఏసీపీ,మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో,కేంద్ర హోంఅఫైర్స్,సిబిఐ,ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు.

# హీటెక్కిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఫిరాయింపు తెలంగాణ రాజకీయాలకు పర్యాయపదంగా మారింది. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ హోరు పెరిగింది. రాజకీయ ఫిరాయింపులు దేశంలో అందునా తెలుగు రాష్ట్రాల్లో కొత్తేమీ కాదు. సందర్భాన్ని బట్టి ప్రభుత్వాన్ని కూల్చడానికో, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకో ఫిరాయింపులు జరగిన ఉదంతాలు ఉన్నాయి. ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు ఫిరాయింపులను ఒక నిరంతర వ్యూహంగా మార్చుకోవడం అనేది తెలంగాణ రాష్ట్ర సమితి వినూత్న ప్రయోగమన్న విమర్శల ప్రతిపక్షాల నుంచి వినిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు తాజాగా టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నలుగురిని బిజెపిలోకి ఆ పార్టీ యత్నాలు చేసిందని, రూ.100 కోట్లకు ఒకరు చొప్పున కొనుగోలు చేసేందుకు బేరసారాలు ఆడిందని వీడియో,ఆడియో లీక్‌లు బయటకు వస్తున్నాయి. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి బిజెపి డబ్బుఆశ చూపినట్లుగా ఆరోపణలు ఉన్నా,రెడ్‌హ్యాండెడ్‌గా డబ్బులు దొరకనందున ఏసీబీ న్యాయమూర్తి సదరు ముగ్గురు వ్యక్తులను పోలీసుల రిమాండ్‌కు అంగీకరించలేదు. 41 సిఆర్‌పీసీ నోటీసు జారీచేసి నిందితులపై విచారణ జరపాలని ఆదేశించారు.ఈ మేరకుముగ్గురు నిందితులకు 41 సిఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లోగా పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలని అందులో పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల కొనుగోలుకు ఎమ్మల్యే రోహిత్‌రెడ్డితో నిందితులు బేరసారాలు జరిగినట్లు శుక్రవారం సాయంత్రం కూడా రెండు ఆడియోలీక్‌లు వచ్చాయి. మొత్తంగా రోహిత్ రెడ్డితోపాటు మరో ముగ్గరు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయించి బిజెపిలోకి వచ్చేందుకు వీలుగా ప్రోత్సహించారన్న ప్రయత్నం జరిగినప్పటికీ, ఆ ఫిరాయింపు జరగలేదు. పైగా తమను కొనుగోలు చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయనే ఎమ్మెల్యేలు స్వయంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు ఫిర్యాదు చేశారుకూడా. దీనికి సంబంధించి మొయినాబాద్‌లో రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌పై దాడులు చేసి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఉన్నట్లుగా భావిస్తున్న ముగ్గరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం (మొయినాబాద్ ఫామ్‌హౌస్) కేసులో అరెస్టయిన ముగ్గరు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టున్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులను నివాసానికి తీసుకొచ్చారు. కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు.సరైన ఆధారలు లేవని న్యాయ



మూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీయాక్ట్ కింద ఈ కేసువచ్చిందని, 41 సిఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్,ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే ముగ్గరు నిందితులను విచారించారు. అనంతరం గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జిఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు.నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గరి సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. ఈ ముగ్గరూ, టిఆర్‌ఎస్‌కు చెందిన అచ్చంపేట,పినపాక,కొల్లపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్ రెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు,పదవులుఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం.ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిఎం కెసిఆర్ ప్రెస్‌మీట్ పెడతారని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యేలకు ఎర్రపై అన్ని వివరాలు చెబుతారని అంటున్నారు. ప్రగతి భవన్‌లో నలుగురు ఎమ్మెల్యేలు మూడు రోజులుగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గరు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెనుక ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8,సెక్షన్-120 బి కింద మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి,ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపిలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతీ ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. టిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపింది.ఇప్పుడు ఈ వ్యవహారం ఢిల్లీకి చేరింది. పూర్తి సమాచారం కోసం కెసిఆర్ వేచి చూస్తున్నారు. పూర్తి సమాచారం రాగానే బిజెపికి వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు యత్నాలు చేయనున్నారు. ఈ పర్యటనలో పలువురు జాతీయ,ప్రాంతీయ పార్టీల నేతలను కెసిఆర్ కలవనున్నారు.ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని హైదరాబాద్‌లో ఎండగట్టాలని మొదట్లో భావించినా ఢిల్లీ వేదికగా మీడియా సమావేశం నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని సమాచారం.2014 ఎన్నికల్లో మెజారిటీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి తిరుగులేని శక్తిగా మారేందుకు టిఆర్‌ఎస్ నిరంతరం వాడుతూ వస్తున్న ఆయుధం ఇది. 2020 దాకా ఫిరాయింపులనేవి కేవలం ప్రముఖంగా టిఆర్‌ఎస్‌లోకి మాత్రమే జరిగేవి. అప్పుడు కాంగ్రెస్,బిజెపిలకు రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్నట్లు ఎవరికీ అనిపించలేదు.అందువల్ల ఫిరాయింపుదారుల ఏకైక గమ్యస్థానం టిఆర్‌ఎస్ మాత్రమే. దుబ్బాక ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాక పరిస్థితి మారింది. జిహెచ్‌ఎంసీ, హుజురాబాద్ ఎన్నికల తర్వాత బిజెపి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలు మారాలనుకునే వారికి బిజెపి మరొక గమ్యం అయింది. ఈ విషయంలో కాంగ్రెస్ వెనుకబడింది. ఇలా 2014లో మొదలైన ఫిరాయింపుల మునుగోడు ఉప ఎన్నికల నాటికి వికార రూపం తీసుకున్నాయి. పంచాయతీ వార్డు మెంబర్ నుంచి మాజీ ఎంపీలు,ఎమ్మెల్యేల దాకా ఫిరాయింపు వార్తలకెక్కని నాయకుల పేర్లు తక్కువ. పొద్దున ఒక పార్టీలోకి దూకి సాయం కాలానికి మరొక పార్టీలో తేలినవారూ ఉన్నారు. ఒక పార్టీ మారబోతున్నారని ఊహాగానాలకెక్కిన పేర్లకు లెక్కే లేదు. ఇప్పుడు పార్టీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులు తప్ప మిగతా వాళ్లంతా పార్టీ మారరన్న గ్యారంటీ లేదు. ఇప్పుడు టిఆర్‌ఎస్‌లో ఉన్నా, కాంగ్రెస్‌లో ఉన్నా, బిజెపిలో ఉన్నా రేపు ఎక్కడ ఉంటారో వాళ్లు కూడా చెప్పలేరని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ●

కేరళ

# 'ఆధిక్య'పోరు!

**ఎ.వి.వి ప్రసాద్**

వివాదం మొదలవకూడదు.. కానీ మొదలైతే అది తాడుతెగే దాకా వెడుతుంది. కేరళలో కనిపిస్తున్న పరిస్థితి అదే. అక్కడ వామపక్ష ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉంది. గవర్నర్‌గా కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వం నియమించిన ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఉన్నారు. ఇద్దరిమధ్య మొదటి నుంచి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితే ఉన్నా, అది ఇటీవల మరింతగా రాజుకొని ఒకరి ఆధిక్యతను మరొకరు ప్రశ్నించుకునే స్థాయి వరకు వెళ్లింది. ముఖ్యమంత్రిగా ఉన్న వామపక్ష నేత, పినరైవిజయన్, గవర్నర్ ఇద్దరూ కత్తులు ఝుళిపిస్తున్నారు.ఎవరి కత్తికి ఎక్కువ పదును ఉందన్నదే ప్రస్తుతం ప్రశ్నార్థకం.విజయన్ ప్రభుత్వం, గవర్నర్ ఆరిఫ్‌ఖాన్ మధ్య చాలాకాలం నుండి వివాదాలు నడుస్తున్నా,తాజాగా చెలరేగిన విసిల వివాదంతో అవి మరింత ముదురు పాకాన పడినట్లు కనిపిస్తుంది. అక్రమంగా నియామకాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో 11మంది వైస్‌ఛాన్సలర్లు పదవులకు రాజీనామా చేయాలంటూ గవర్నర్ ఇటీవల ఆయా విసిలకు రాసిన లేఖలు ఇప్పుడు పెద్ద దుమారాన్నే సృష్టిస్తున్నాయి. అక్కడితో ఆగకుండా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న కె.ఎన్. బాలగోపాల్‌ను పదవి నుంచి తొలగించాలని సూచిస్తూ ముఖ్యమంత్రి విజయన్‌కు రాసిన లేఖ కూడాపెద్ద సంచలనాన్నే సృష్టిస్తోంది. గవర్నర్ ఈ రెండు చర్యలు సమర్థనీయమా, కాదా అన్నది పక్కన పెడితే, అసలు గవర్నర్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ చర్యలను ఎందుకు ఇంతలా టార్గెట్ చేస్తు న్నారనేది పెద్ద ప్రశ్నగా కనిపిస్తోంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా, గవర్న మెంట్ అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి ఎందుకు ఈవిధంగా వివాదాస్పదమవుతున్నా డనేది పరిశీలించవలసి ఉంది. 11మంది విసిలు రాజీనామా చేయాలని గవర్నర్ డిమాండ్ చేయడంతోలుత అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తే,ఆర్థికమంత్రిని తొలగించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖ చాలా మందిలో ఆగ్రహాన్ని కూడా కలిగించింది.తాను ప్రమాణం చేయించిన వ్యక్తి తనవిశ్వాసాన్ని కోల్పోయినప్పుడు అతడిని తాను ఎలా కొనసాగించగలనంటూ గవర్నర్ వేస్తున్న ప్రశ్న కూడా వివిధ వర్గాలలో ఆలోచనను రేకెత్తిస్తోంది. గవర్నర్ లేఖకు విజయన్ సమాధానమిస్తూ ఆ మంత్రిపై తనకు విశ్వాసం తగ్గలేదనీ, అందువల్ల ఆయన్ని తాను కొనసాగించదలిచాననీ పేర్కొనడంతోరెండు మదగజాలు ఢీకొన్నట్లుగా పరిస్థితిమారింది. ఆ 11 మంది విసిలు గవర్నర్ లేఖపై హైకోర్టుకువెళ్లడంతో కోర్టు స్టేఇచ్చింది. దానితో



ఆరిఫ్ మహ్మద్‌ఖాన్


పరిస్థితి మరింత గందరగోళంగా తయారైంది. ఎవరి కత్తులకు వారు మరింత పదును పెట్టడంలో నిమగ్నమయ్యారు. ఇటువంటి ఘటనలే కేజ్రివాల్ ఆప్ ప్రభు త్వం అధికారంలో ఉన్న ఢిల్లీ,పంజాబ్‌లోను, మమతా బెనర్జీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లోను, స్టాలిన్ అధికారంలో ఉన్న తమిళనాడులో కూడా సంభవించాయి. అంత ఎక్కువగా కాకపోయినా, తెలంగాణలో కూడా గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య రుసరుసలు సాగుతూనే ఉన్నాయి. వర్సిటీలపై గవర్నర్ పెత్తనాన్ని తొలగిస్తూ మమత, స్టాలిన్ ప్రభుత్వాలు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాయి. ఢిల్లీ, పంజాబ్‌లో రగడ కొనసాగుతోంది. అదే తరహాలో తమ గవర్నర్ అధికారాలకు కూడా కత్తెర వేయడానికి విజయన్ ప్రభుత్వం ఆలోచనలు సాగిస్తోంది. విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న గవర్నర్‌ను ఆపదవి నుంచి తొలగిస్తే సగం సమస్యలు పరిష్కారమవుతాయన్నది విజయన్ ప్రభుత్వ వ్యూహం. రేపోమాపో ఆ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టే సూచనలున్నాయి. అయితే ఈలోగానే తన ప్రత్యేకాధికారాలను ఉపయోగించి రాష్ట్రప్రభుత్వంపై గట్టి చర్యలు తీసుకోవాలన్నది ఆరిఫ్‌ఖాన్ ఆలోచన. ఈ రెండు కత్తుల్లో ఏ కత్తికి పదును ఎక్కువో కొద్ది రోజుల్లో తేలవచ్చు. ఆ మధ్య కలాం వర్సిటీ విసిగా డా.ఎం.ఎస్ రాజశ్రీ నియామకం రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని వర్సిటీల్లో గవర్నర్‌జోక్యం ఎక్కువైందని పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి అవకతవకలు ఎక్కువగా జరిగేది విద్యారంగమే కావడంతో వివాదాలు కూడా వాటి చుట్టూరా ఎక్కువగా ముసురుతున్నాయి. తనకు అధికారం ఉన్న చోట గవర్నర్లు అందుకే కొరడా ఝుళిపిస్తున్నారు. ఆరిఫ్ ఖాన్ రాష్ట్ర ఆర్థిక మంత్రిపై ఇంత ఆగ్రహం వ్యక్తం చేయడానికి కొన్ని కారణాలు కనిపిస్తాయి. ఒక సందర్భంలో బాలగోపాల్ మాట్లాడుతూ 'కేరళలోని విశ్వవిద్యాలయాల గురించి యుపి నుంచి వచ్చిన వారికి ఏం తెలుస్తుంది? బెనారస్ వర్సిటీలో సెక్యూరిటీ గార్డులు ఐదుగురువిద్యార్థుల్ని కాల్చిచంపారు.అప్పట్లో ఎంపిగా ఉన్ననేను అక్కడికి వెళ్లి చూశాను. విసికి కొన్ని డజన్లమంది గార్డులు రక్షణగా ఉన్నారు. అక్కడ చాలా విశ్వవిద్యాలయాల పరిస్థితిఇంతే' అని వ్యాఖ్యానించడంతో దానిని నిరసిస్తూ గవర్నర్ సిఎంకుతొలుత ఓ లేఖరాశారు. దానికి సిఎం నుంచి స్పందన లేకపోవడంతో బాలగోపాల్ వెంటనే రాజీనామా చేయాలంటూ మరో లేఖ రాశారు. ఆ రెండో లేఖతో గవర్నర్, ప్రభుత్వం మధ్య ఉద్రిక్తపరిస్థితి పెరిగిపోయింది. యేడాదిగా గవర్నర్, ప్రభుత్వంమధ్య వివాదాలు నడుస్తుండడంతో, గవర్నర్ అధికారాలు కత్తిరించడానికి కేరళ న్యాయశాఖ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవి అమలు చేయాలంటే రాష్ట్రపతి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రపతి అనుమతిస్తారా? అన్నది సందేహమే. ఈలోగా వివాదాలు మరింత ముదిరితే అది ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదంగా పరిణమించవచ్చు. అందుకే గవర్నర్, సిఎం తమ కత్తులను ప్రస్తుతానికైనా దాచి వేయడం ఉత్తమం. ●

ఉక్రెయిన్

# రష్యాకు 'డర్టీబాంబ్' ముప్పు

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ఇపుడు ఒకే ఒక్కపేరు వినిపిస్తోంది. అది అణుబాంబా అంటే కానేకాదు. సామూహిక విధ్వంసమా అంటే అసలే కాదు. ఒకే ఒక్క చిన్న పేరుతో ఇపుడు ఉక్రెయిన్ ప్రపంచదేశాలను సైతం కలవరపాటుకు గురిచేసింది. అందులోను దండయాత్ర చేస్తున్న రష్యా ఇపుడు నిలువెల్లా వణికిపోతోంది. కారణం ఉక్రెయిన్ దేశం ఇపుడు ఒకే ఒక్క బాంబును ప్రయోగించేందుకు సిద్ధం అవుతోందని ప్రకటించి ఆందోళన వ్యక్తంచేసింది. అదే 'డర్టీబాంబ్' ఈపేరు గతంలో విన్నా అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. అణుబాంబు విధ్వంసం, వాటివల్ల ఒనగూరే ప్రమాదాలను హీరోషిమా, నాగసాకి నగరాలు ప్రత్యక్ష సాక్షులుగా ఇప్పటికీ మనకు చరిత్రలో కనిపిస్తుంటాయి. అలాంటిది ఇపుడు రష్యా ఆరోపిస్తున్నట్లుగా ఉక్రెయిన్ ప్రయోగించే ఈ డర్టీ బాంబువల్ల వచ్చే నష్టాలేమిటి?అసలు డర్టీబాంబ్ అంటేనే అణుబాంబా? లేక ప్రత్యామ్నాయమా? అన్నదే ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా నలుగుతోంది. యురేనియం వంటి అణుధార్మిక పదార్థాలను కలిపి మిశ్రమంచేసి తయారు చేస్తారు.సాంప్రదాయ పేలుడు పదార్థాలు పేలినపుడు వాటితోపాటు ఉన్న అణుధార్మిక పదార్థాలు గాలిలో కలిసి అపారమైనప్రాణనష్టం కలిగిస్తుంది.ఈ బాంబుకు అణుబాంబులో ఉపయోగించే తరహా అత్యంతశుద్ధి చేసిన అణుధార్మికపదార్థం ఏమీ అవసరం లేదని ఆసుపత్రులు,అణువిద్యుత్‌ప్లాంట్లు,పరిశోధన ల్యాబ్‌లో ఉండే అణుధార్మిక పదార్థాలనే ఈ బాంబుల్లో ఉపయోగిస్తారు. ఇప్పటివరకూ డర్టీబాంబు విజయవంతంగా ప్రయోగించలేకపోయారు. కొన్ని ప్రయత్నాలే జరిగాయి. ఇపుడు గడచిన ఏడునెలలుగా ఉక్రెయిన్‌పై దండయాత్రసాగిస్తున్న రష్యాపై ఫోకస్‌పెంచిన ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రయోగిస్తోందన్న ఆరోపణలు పెంచింది. అమెరికా,ఫ్రాన్స్,తుర్కియే దేశాల రక్షణమంత్రులతోకూడా రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు ఈ అంశం ప్రస్తావించారు. అంతేకాకుండా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలోకూడా రష్యా ఇదే ఆరోపణలుచేసింది. డర్టీబాంబు ఉపయోగించడం అణు ఉగ్రవాదచర్యలకు బీజం వేసినట్లేనని, అదేజరిగితే రష్యా అణుయుద్ధానికి మొగ్గుచూపించక తప్పదన్న పరోక్ష హెచ్చరికలుకూడా చేసింది.అయితే రష్యా వ్యాఖ్యలను బ్రిటన్, ఫ్రాన్స్ అమెరికా దేశాలు తిరస్కరించినా రష్యా తనకుమద్దతున్న దేశాల సాయంతో ఈ ప్రచారాన్ని ముమ్మరంచేసింది. వాస్తవానికి డర్టీబాంబును ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్‌నుంచి కూడా ఎలాంటి నిఘా సంస్థల హెచ్చరికలులేవు.దేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీమాత్రం యుద్ధంలో వెలువడే చెత్త, విషవాయువు అంతా కూడా రష్యావల్లనేవస్తోందని ప్రత్యారోపణలుచేసారు. అంతేకాదు రష్యా తనకు వ్యూహాత్మక మిత్రదేశంగా ఉన్నభారత్‌ను కూడా ఈ విషయమై సంప్రదింపులు జరిపి ఉక్రెయిన్ చర్యలను ఖండించేవిధంగా ప్రయత్నాలుచేసింది.అందులో భాగమే రక్షణమంత్రి చేసిన



డర్టీబాంబ్

ప్రకటన అని తెలుస్తోంది.అణ్వాయుధాలకంటే చౌకగా వేగంగా ఇలాంటిపదార్థాలతో డర్టీబాంబును తయారు చేయవచ్చని అణుపరిశోధనరంగాల నిపుణుల విశ్లేషణ. వీటిని వాహనాల్లోకూడా సులువుగా తీసుకుపోవచ్చు. ఈ అణుధార్మికత సోకితే కేన్సర్ వంటి తీవ్రజబ్బులు వస్తాయి.ఈ బాంబుపేలిన ప్రాంతం చుట్టూ అత్యంత భారీ విస్తీర్ణంలో జనావాసాలను పూర్తిగాఖాళీచేయాలి. అమెరికా శాస్త్రవేత్తల సమాఖ్య లెక్కలప్రకారంతొమ్మిది గ్రాముల కోబాల్ట్60ని, ఐదు కిలోల టిఎన్‌టిని న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ శిఖరాగ్రంపై పేల్చితే ఈ నగరం దశాబ్దాలపాటు నివాసయోగ్యంకాకుండాపోతుంది. అందువల్లనే ఈ దర్టీబాంబులను'సామూహికవిధ్వంసక ఆయుధం'గా కూడాపిలుస్తారు.ఈ దర్డీబాంబులోనింపే పొడి మరీపలుచగా ఉండి బాంబుపేలినపుడుగాలిలోకి విడుదలై భారీప్రాంతాలను చుట్టుముట్టేస్తుంది. ఫలితంగా అత్యధికశాతం ప్రాణనష్టం, విధ్వంసం కూడా జరుగుతుందని అంచనా.1996లో చెచెన్యా తిరుగుబాటుదారులు మాస్కోలోని ఇజమాయిలోవోపార్కులో డైనమైట్ సిజిఎం137 బాంబును పెట్టినా భద్రతా సంస్థలు నిర్వీర్యం చేసాయి.1998లో చెచెన్యాలోని రైల్వేస్టేషన్‌వద్ద పెట్టిన డర్టీబాంబుకూడా ఆ దేశ ఇంటెలిజెన్స్‌సర్వీస్ నిర్వీర్యం చేసింది.అల్‌ఖైదా సంబంధాలున్న బ్రిటిషర్ ధీరేన్‌బాలోట్‌ను డర్టీబాంబుతో అమెరికా బ్రిటన్‌లలో దాడిచేసాడన్న అభియోగాలపై30ఏళ్ల జైలుశిక్ష విధించారు.అలాగే ఆల్‌ఖైదాతో లింకులున్న మరోఅమెరికన్ డర్టీబాంబుదాడికి ప్లాన్‌చేసాడన్నఆరోపణలపై చికాగోలో అరెస్టుచేసి 21సం॥ జైలుశిక్ష విధించారు.దీన్నిబట్టే చరిత్రలో 'డర్టీబాంబ్'కున్న ప్రాధాన్యత తెలిసిపోతోంది.రష్యాకు ఇప్పటివరకూ చెచెన్యా, చైనా,పాకిస్థాన్ వంటిదేశాలు ఉక్రెయిన్‌పై దండయాత్రలో మాటసాయం చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని దేశాలనుంచి పరోక్షంగామిలిటరీ వలంటీర్లు సైనిక సేవలందిస్తూనాటో చర్యలను తిప్పికొట్టే యత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రకటించిన పక్షంలో కేవలం అది రష్యాను టార్గెట్ చేసుకుని మాత్రమే ఉంటుంది.రష్యాపై డర్టీబాంబు ప్రయోగం మద్దతిస్తేరానురాను ప్రపంచదేశాల్లో ఈ అణుధార్మికశక్తి ఉన్న డర్టీబాంబు ప్రయోగాలు పెచ్చుమీరిపోతాయి. అందుకే ముందు రష్యాను'అణుయుద్ధం'మాటలనుంచి తప్పించేందుకు ప్రపంచదేశాలు నడుంబిగించాయి.అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌సైతం అణు యుద్ధానికి తెరతీస్తే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఇపుడు ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న 'అణు' హెచ్చరికలకు దీటుగా జెలెన్‌స్కీ'డర్టీబాంబు' ప్రయోగానికి తెరతీస్తే రష్యాకే ఎక్కువముప్పు ఉంటుంది.అంతే కాకుండా పరిసరాల్లోని బెలారస్, మాల్డోవా, హంగరీ, స్లొవేకియా,పోలెండ్ వంటిదేశాలకు అణుధార్మికముప్పు ఎదురవుతుంది. ఇందుకోసమే రష్యాతోపాటు ఇపుడు ఉక్రెయిన్‌ను కూడా ఈ చర్యలనుంచి వారించేపరిస్థితి అగ్రరాజ్యాలకు ఎదురైందని చెప్పకతప్పదు. ●

# మాటల్లోనే పర్యావరణ పరిరక్షణ!



రుద్రరాజు

వాతావరణ మార్పులతో కలిగే వినాశకరమైన పర్యవసానాల నుంచి భూగ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో అంతర్జాతీయ కార్యాచరణకు మరోఅడుగుపడింది. అదే మిషన్ లైఫ్ (ఎల్ఐఎఫ్ఇ) లైఫ్‌స్టైల్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్. అంటే పర్యావరణ పరిరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చే దిశగా ప్రజలందరూ తమ జీవన శైలిని మార్చుకోవడం.ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్యగుజరాత్‌లో కేవడీయాలోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈమిషన్‌ఆరంభించారు.గ్లాస్గోలో నిర్వహించిన కాప్ 26 సమావేశంలోనే భారత ప్రధాని ఈ లైఫ్ కార్యక్రమాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రతిపాదనకు గల కారణాలు పరిశీలిస్తే ప్రపంచంలో ప్రతిచోట వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తూ ఉంది. అయితే వాతావరణ మార్పుల ప్రభావం అనేది విధానపరమైన సమస్య తప్ప వ్యక్తిగత బాధ్యతకాదు అనేఅభిప్రాయం సాధారణంగా ఎక్కువ మంది ప్రజల్లో నెలకొని ఉంది. దీని కారణంగానే పర్యావరణానికి జరిగే హానిని అరికట్టవలసిన బాధ్యత దేశీయ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలదే అనే భావం అందరిలో నాటుకుపోయింది. అయితే ఈ వాతావరణ మార్పులకు ప్రజలు కూడా కారణం అనేది దానికి విస్తృత ప్రచారం కలుగలేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా పర్యావరణ విధ్వంసానికి ప్రపంచంలో గల కొన్ని దేశాలు ఎక్కువ కారణం కాగా దాని ఫలితాన్ని మాత్రం అన్ని దేశాలు భరిస్తున్నాయి.అయితే ఈ విషయంలో సదస్సులు పేరిట ప్రభుత్వాలు అంతర్జాతీయ సంస్థలు చర్చలు చేయడం లక్ష్యాలు ప్రకటించడం తప్ప వాస్తవంలో వాతావరణ మార్పులను అరికట్టగలగడం అనేది జరగడం లేదనే చెప్పవచ్చు. ఈ విషయంలో ప్రజలను దీనిలో భాగస్వామ్యం చేసి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల జీవన శైలిని మార్చుకోవడం తప్పనిసరి అని వారిని చైతన్యవంతులను చేయగలిగితే మంచి ఫలితాలు సాధించగలం అనేది లైఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అంటే ప్రతీ ఒక్కరూ దీనిని ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలి. అప్పుడే జీవన శైలిలో వచ్చే మార్పుల ద్వారా పర్యావరణానికి గొప్పలు చేసిన వారం అవుతాం. అయితే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో మాత్రం మన శ్రద్ధ చూపడం లేదు. ముందుగా మనం తీర్చుకునే అవసరాలు, పొందే సౌకర్యాలవలన పర్యావరణానికి ఎంత హాని కలుగుతుంది అనేది మనం గుర్తించగలగాలి. అంటే ఇక్కడ అవసరాలు వాయిదా వేయమని కాదు. సహజ వనరులు దుర్వినియోగం జరగకుండా వాటిని వినియోగించగలగాలి. అప్పుడే మనం పర్యావరణానికి మేలు చేసిన వాళ్లం అవుతాం. దీనికి భిన్నంగా ఇదొక విధానపర సమస్యగా భావించి సదస్సులు తీర్మానాలు ధీమ్‌లు ప్రకటించుకుంటూపోతే ప్రయోజనం మాత్రం శూన్యమనే చెప్పాలి. వాతావరణ మార్పుల వలన గ్లోబల్ వార్మింగ్ ఉధృతమై హిమానీనదాలు కరిగి సముద్ర మట్టాలు పెరిగిపోయే ప్రమాదం పొంచి ఉంది. నదులు ఎండిపోతున్నాయి. మరొకపక్క మనం అవసరానికి మించి వినియోగించే వనరులవలన పరిశ్రమలనుంచి వెలువడే వాయువులు వలన,వాహనాలు నుంచి వెలువడే వాయువుల వలన రోజురోజుకు భూతాపం పెరిగిపోవడం చూస్తూనే ఉన్నాం. ఎడారీకరణ తీవ్రత కూడా రోజురోజుకూ పెరిగిపోతూ ఉంది. ఇటువంటి క్లిష్ట సమయంలో ఈ భూగోళంపై మెరుగైన జీవనాన్ని మనం కొనసాగించాలంటే భూగోళాన్ని కూడా మెరుగ్గా ఉంచాలి.దానికి ఈ భూగోళంపై గల మనందరమూ వ్యక్తిగతంగానూ,సమూహంగానూ బాధ్యతలు చేపట్టవలసిన అవశ్యకత ఉంది. దానికి అవసరం అయిన, మనం చేపట్టవలసిన కార్యక్రమాలపై మిషన్ లైఫ్ మనకు దిశానిర్దేశం చేస్తోంది. ఈ కార్యక్రమం మనల్ని భూగోళ హితాన్ని కోరేవారుగా మారుస్తుంది. మన లక్ష్యాన్ని మనకు ఎల్లవేళా గుర్తుచేస్తూ ఉంటుంది.పర్యావరణానికి ప్రియమైన జీవన శైలిని ఇది ప్రసాదిస్తుంది. అంటే పర్యావరణంపై మనకు వ్యక్తిగత బాధ్యత లేకపోవడం వలన గతంలో ఎంత నష్టపోయాం అనేది గుర్తెరిగేలా చేస్తూ వర్తమానంలో పర్యావరణ హితంగా మన బాధ్యతలను చేపడుతూ భావితరాల వారి ప్రయోజనాలను కాపాడే దిశగా ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ప్రభుత్వాలు



విధానపరంగానే కాదు వ్యక్తులు కూడా తమ ప్రాథమికబాధ్యతగా చేపట్టినప్పుడే సుస్థిర అభివృద్ధి సొంతం అవుతుంది. అందరూ కలిసికట్టుగా,దృఢంగా పనిచేసినప్పుడే సుస్థిరఅభివృద్ధి ముందుకు సాగుతుంది. సులువుగా,సమర్థవంతంగా ఉండే పర్యావరణ హితకరమైన పనులు చేసేవిధంగా ప్రజలను ప్రోత్సహించడం, ఈ పనులను ప్రజలు తమ దైనందిన జీవితంలో ఆచరించే విధంగా ప్రేరేపించడం, మారుతున్న డిమాండ్‌కు తగినట్లుగా వేగంగా స్పందించే విధంగా పరిశ్రమలు, మార్కెట్లను ప్రోత్సహించడం, సుస్థిర వినియోగానికి,ఉత్పత్తికి మద్దతునిచ్చే విధానాలను రూపొందించాలని ప్రభుత్వాలను, పరిశ్రమలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యాలు. భారతదేశం దృష్ట్యా చూస్తే రీయూజ్, రెడ్యూస్, రీసైకిల్ అనేవి మన సంస్కృతిలో ఎప్పటి నుండో భాగంగా ఉన్నప్పటికీ క్రమేపీ వాటికి మనం తిలోదకాలు ఇస్తూ వస్తున్నాం.దానివల్లనే నేడు వాతావరణంలో ప్రతికూల మార్పులు చవిచూస్తున్నాం. ఈ మార్పుల ప్రభావాన్ని అరికట్టాలి అంటేమన ఆలోచనలు ప్రపంచంతో పంచుకుని మనం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలి అనేది భారతప్రభుత్వ ఆశయం.ఈ ఆశయం సాధనకు ప్రజల భాగస్వామ్యం ప్రధానం. దీనికోసం ప్రభుత్వ త్రిముఖ వ్యూహాన్ని కూడా సిద్ధం చేసింది. వాతావరణ మార్పుల ప్రభావంతో ఏదో ఒక దేశానికి చెందినదికాదు. దీనికి సరిహద్దులు లేవు.మనం ఒక్కరమే జాగ్రత్తలు పాటించినా ప్రయోజనం ఉండదు. ఈ భోగోళంపై సమిష్టిపోరు జరపాలి. ఎందుకంటే వాతావరణ మార్పుల ఫలితంగా ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ అరికట్టాలి. ఇది మొత్తంగా భూగోళం సమస్య దీనిపై సమిష్టి పోరు జరిపితేనే తప్ప సత్ఫలితాలు సాధించలేం. ఇది ఈ భూమిపై ఉన్న ప్రజలందరి బాధ్యత. మన మనుగడ మాత్రమే కాదు భావితరాల వారి మనుగడ కూడా దృష్టిలో పెట్టుకుని మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనేది ప్రతి ఒక్కరు గమనించే సమయం నేడు ఆసన్నమయింది.దీనికి ప్రకృతి పట్ల మనం చూపే సంప్రదాయాలకు సాంకేతికతను జోడించి చేయడం ద్వారా మిషన్ లైఫ్ ఉద్యమ లక్ష్యం సఫలీకృతం అవుతుంది అని భారత్ భావన. మనకు ఉన్నది ఒకే భూమి. దానిని కాపాడుకోవాలి అంటే పలు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే వాతావరణ మార్పులను అరికట్టగలుగుతాం. దీనికి అత్యుత్తమ మార్గం పొదుపుగా వినియోగం, రీ సైకిల్ అనే సూత్రాలను అనుసరించడం అనేది అందరి తక్షణ కర్తవ్యంగా గుర్తెరగాలి. ఆనాడే రాబోయే తరాలకు మనం భద్రమైన భవిష్యత్తును అందించి సుస్థిర అభివృద్ధిని సాధించగలుగుతాం. మెరుగైన పర్యావరణాన్ని ప్రపంచ ఆరోగ్యాన్ని సాధించడానికి గాను చేసే ప్రయత్నమే మిషన్ లైఫ్. గతంలో కూడా పర్యావరణం పరిరక్షణకై శిలాజేతర ఇంధనాలు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని భారత్ అంతర్జాతీయ సౌరవేదిక అనే ప్రతిపాదనను తీసుకువచ్చింది. ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒకే గ్రిడ్, అనే కార్యక్రమాన్ని ప్రపంచం ముందు ఉంచింది. చాలా దేశాలు ఈ విషయంలో భారత్ కృషిని ప్రశంసించాయి. ఈ వ్యూహంలో భాగస్వామ్యం కావటానికి కొన్ని దేశాలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. అయితే విధానపరంగా భారత ప్రభుత్వ ప్రతిపాదనలు బాగానే ఉన్నా కార్యాచరణలో మాత్రం వెనుకబడి ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో అడవులు కూడా ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం అటవీ చట్టానికి చేపట్టిన సవరణలు చూస్తే 33 శాతం అడవులు కొనసాగింపు అనేది సాధ్యం కాదు అనేది స్పష్టం అవుతోంది. అదేవిధంగా పర్యావరణ కాలుష్యానికి తీవ్రహాని కలిగింపచేసే ప్లాస్టిక్ ఉత్పత్తుల విషయంలో ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను జులై1వ తేదీ నుండిబ్యాన్ చేస్తున్నాం అని ప్రకటించినా వాస్తవంలో మాత్రం అవి అమలు చేయలేకపోతున్నారు. ఉత్పత్తి దశలోనేవాటిని కట్టడి చేయడంలో విఫలం కావడం మనం చూస్తూనేఉన్నాం. యధేచ్ఛగా నీటి కాలుష్యం వాయు కాలుష్యం జరిగిపోతూనే ఉంది. వెరసి కర్బన ఉద్గారాల కట్టడిలో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోయాం. ఈ సందర్భంలో ప్రభుత్వాలు విధానపరంగా పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కఠిన చర్యలు చేపట్టిన నాడు ప్రజలు కూడా అదే రీతిలో తమ బాధ్యతలు గుర్తెరిగి ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ విధానాల పట్ల చిత్తశుద్ధి చూపకుండా ప్రజల బాధ్యతలు గురించి ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా దాని వలన పెద్ద ఫలితం ఉండకపోవచ్చు. మనం ప్రపంచానికి మార్గదర్శనం చేసే ముందు మన దేశంలో వాటి అమలు ద్వారా సత్ఫలితాలు సాధించిన నాడు మిగిలిన దేశాలు మనల్ని అనుసరిస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనాడే సుస్థిర అభివృద్ధి లక్ష్యానికి సార్థకత చేకూరుతుంది. ●



## ఛాత్ పూజలలో అగ్ని ప్రమాదం

### సిలిండర్లు పేలి 50మందికి గాయాలు

**పాట్నా:** బీహార్‌లోని ఔరంగాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఛాత్ పూజలకు సన్నాహాలు చేస్తుండగా..రెండంతస్తుల భవనంలో గ్యాస్ సిలిండర్లు పేలాయి. దాంతో, 50మంది గాయపడ్డారు. వీరిలో ఏడుగురు పోలీస్ సిబ్బంది ఉన్నారు. వీరందరిని సమీపంలోని సదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన భవనం ఔరంగాబాద్‌లో ఇరుకైన వీధిగా పిలిచే ఓదియాగలీలో ఉన్నది. పాత జిటి రోడ్డులో ఉన్న షహ్గి రేడియో వీధిలో రెండంతస్తుల భవనంలో అనిల్ అనే వ్యక్తి జనరల్ స్టోర్‌ను నిర్వహిస్తున్నారు. స్టోర్ యజమాని కుటుంబం ఛాత్ పూజల కోసం శనివారం తెల్లవారుజామున ప్రసాదం తయారు చేస్తుండగా గ్యాస్ సిలిండర్లు పేలాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకొని మంటల్ని ఆర్పేందుకు యత్నిస్తుండగా ఏడుగురు పోలీసులు గాయపడ్డారు. గాయపడినవారిలో స్టోర్ యజమాని కుటుంబసభ్యులు కూడా ఉన్నారు. ఛాత్ పూజల్ని బీహార్, యుపి, బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో జరుపుకుంటారు. కార్తీక మాసం శుక్ల షష్ఠినాడు ఈ పండుగ జరుపుకుంటారు. గంగా నదిలో స్నానమాచరించి, ఉపవాస దీక్ష చేస్తారు. ఈ పండుగ సందర్భంగా సూర్యుడితో పాటు ఆయన సోదరి ఛఠిమాతను పూజిస్తారు. సూర్యోదయానికి ముందే ప్రసాదం చేయాలన్నది సంప్రదాయం.




## చక్కెర ఎగుమతులపై ఆంక్షల్ని పొడిగించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** చక్కెర ఎగుమతులపై ఆంక్షల్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఇంతకుముందు విధించిన ఆంక్షల గడువు అక్టోబర్ 31తో ముగియనున్నది. దాంతో, ఎగుమతలుపై ఆంక్షల్ని 2023 అక్టోబర్ 31 వరకు పొడిగిస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(డిజిఎఫ్‌టి) శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అయితే, ఇయు, యుఎస్‌లకు సిఎక్స్ఎల్, టి ఆర్ క్యూ డ్యూటీ కింద పంపే కోటాలకు ఈ ఆంక్షలు వర్తించవని తెలిపింది. సిఎక్స్ఎల్, టి ఆర్ క్యూ కోటాల కింద నిర్దేశిత మొత్తంలో చక్కెరను ఆ దేశాలకు ఎగుమతి చేస్తారు. దేశీయ మార్కెట్‌లో చక్కెర తగినంతగా అందుబాటులో ఉండేందుకు వీలుగా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ప్రపంచంలోనే అత్యధిక చక్కెరను ఉత్పత్తి చేసే దేశం భారత్ అన్నది గమనార్హం. విదేశాలకు ఎగుమతుల్లో భారత్‌ది రెండో స్థానం. దేశీయంగా 2 కోట్ల 75లక్షల టన్నుల చక్కెర అవసరమని అంచనా. బఫర్‌స్టాక్‌గా కనీసం 60 లక్షల టన్నుల చక్కెర నిల్వఉంచాల్సి ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం మరో 45 లక్షల టన్నులను ఇథనాల్ ఉత్పత్తి కోసం వినియోగించనున్నట్లు అంచనా.

## యుపిలో 400 మందితో బలవంతపు మత మార్పిడి
### 9 మందిపై కేసు నమోదు

**మీరట్:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో బలవంతపు మతమార్పిడి సంఘటన వెలుగు చూసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో సహాయమందించే మిషతో దాదాపు 400మందిని క్రైస్తవంలోకి బలవంతంగా మత మార్పిడి చేశారు. దీనిపై బాధితుల ఫిర్యాదుతో 9మంది నిందితులపై కేసు నమోదైంది. మంగత్‌పురంలోని మలిన్ గ్రామంలో ఈ మతమార్పిడి ఘటన జరిగింది. కొవిడ్ సమయంలో తమకు డబ్బు, ఆహారం ఆశ చూపి క్రైస్తవంలోకి మారాలని ఒత్తిడి చేశారని బాధితులు తమఫిర్యాదులో పేర్కొన్నారు. క్రైస్తవ ఆచారాలను పాటించాలని, హిందూ దేవుళ్ల ఆరాధనకు దూరంగా ఉండాలని తమపై ఒత్తిడి చేసినట్లు బాధితులు తెలిపారు. స్థానిక బిజెపినేతతో కలిసి బాధితులు తమ సమీపంలోని బ్రహ్మపుత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీపావళి రోజున తమ ఇళ్లల్లోకి ప్రవేశించి హిందూ దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేశారని బాధితులు తెలిపారు. ఆధార్‌కార్డుల్లో పేర్లు మార్చుకోవాలనికూడా చెప్పారని వారు తెలిపారు. తాము చెప్పినట్లువినకపోతే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసునమోదు చేశామని జిల్లాఎస్‌పి పీయూష్‌సింగ్ తెలిపారు.

## ఉగ్రవాదుల టూల్‌కిట్‌లో కీలక ఆయుధంగా సోషల్ మీడియా: విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్



**న్యూఢిల్లీ:** సమాజాన్ని అస్థిరపరిచే లక్ష్యంతో కుట్ర సిద్ధాంతాలను వ్యాప్తి చేయ డానికి ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు ఉగ్ర బృందాల టూల్‌కిట్‌లో శక్తిమంతమైన సాధనాలుగా మారాయని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ ఆం దోళన వ్యక్తం చేశారు. మానవాళికి ఉగ్రవాద ముప్పు పెరుగుతోందని, అది మరింత విస్తరిస్తోందని జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి చెందిన కౌంటర్ టెర్రరిజం కమిటీ ఢిల్లీలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరుగుతున్న కౌంటర్ టెర్రరిజం కమిటీ(సిటిసి) సమావేశాల్లో ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొ న్నారు. మొదటిరోజు ముంబయిలో, రెండోరోజు ఢిల్లీలో ఈ సమావేశాలను నిర్వహించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం సరికొత్త సవాళ్లను విసురుతోందని ఆయన గుర్తు చేశారు. మానవాళికి పొంచి ఉన్న ఉగ్రముప్పును ఎదుర్కో వడానికి ఐరాస భద్రతామండలి తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఉగ్రవాదం విస్తరిస్తోందని జైశంకర్ అన్నారు. ఉగ్ర సంస్థలకు నిధులు అందించే దేశాలను కట్టడి చేయడంలో భద్రతా మండలి కీలకంగా వ్యవహరించిందని జైశంకర్ అన్నారు. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్(ఎఫ్‌టిఎఫ్) గ్రేలిస్ట్ వల్లే జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తగ్గిపోయాయన్నారు. పరోక్షంగా పాకిస్థాన్‌ను గుర్తు చేస్తూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇటీవల గ్రేలిస్ట్ నుంచి పాక్‌ను తొలగించారు. దాంతో, ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్, ఎడిబి తదితర సంస్థల నుంచి నిధులు పొందే అవకాశం పాక్‌కు లభించింది. ఉగ్ర సంస్థలకు నిధులు అందకుండా చేయడంలో గతంలో విఫలమైన కారణంగా నాలుగేళ్లపాటు పాక్‌ను గ్రే జాబితాలో ఉంచారు.

ఉగ్ర సంస్థలను ప్రభుత్వ నిధులతో నడిచే వ్యవస్థగా మార్చిన దేశాలపై ఆంక్షలు విధించాల్సిన అవసరాన్ని మరోసారి జైశంకర్ గుర్తు చేశారు. ఐరాస పలు చర్యలు చేపట్టినా ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఉగ్రవాదం ఇంకా విస్తరిస్తూనే ఉన్నదని జైశంకర్ తెలిపారు. ఐరాస కౌంటర్ టెర్రరిజం ట్రస్ట్‌కు భారత్ ఈ ఏడాది 5 లక్షల డాలర్లను అందిస్తుందని జైశంకర్ తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడే సభ్య దేశాలకు ఈ నిధులు అందించాలని సూచించారు.

# ద్వారకలో జనాభాకంటే మందిరాలెక్కువ

## కోస్తా తీరప్రాంత భద్రతకు ముప్పు: హోంమంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్‌షా

**చండీగఢ్, అక్టోబరు 29:** గుజరాత్‌లోని ద్వారక కోస్తా ప్రాంతంలో జనాభా కంటే ఎక్కువ మందిరాలు అక్రమంగా ఉన్నాయని, వీటివల్ల ద్వారక ప్రతిష్టకు ముప్పు రావడమేకాకుండా కోస్తా తీరానికి సైతం ముప్పు కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేసారు. కోస్తా రక్షణకు ఈ మందిరాల పెరుగుదల కొంత ప్రమాదం తెచ్చిపెడుతుందని హోంమంత్రులు, డిజిపిల సమావేశంలో మంత్రి వెల్లడించారు. సమావేశం ముగింపురోజు హోంమంత్రి మాట్లాడుతూ ఈ చిన్న ద్వీపంలో ఎక్కువ మందిరాలు స్తూపాలు జనాభాకంటే ఎక్కువ ఉన్నాయన్నారు. ఇటీవలే గుజరాత్ యంత్రాంగం వీటిని కూల్చివేత కార్యాచరణచేపట్టి మందిరాన్ని చేసిందని, ఆక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోందన్నారు. ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న ఈ ద్వీపంలో ద్వారకాధీష్ ముఖ్యమందిర్ ఉందని, ఈప్రాంతం కష్టదినివాసంగా భావిస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రధాని మోడీ కూడా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ చేపట్టిన ఈ కూల్చివేతను ఆమోదించారు. చింతన్‌శివిర్‌పేరిట నిర్వహించిన రాష్ట్రాల హోంమంత్రుల సమావేశం బిజెపి అధికారంలోకి వచ్చిన మొట్టమొదటిసారి జరిగింది. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈసమావేశాలు నిరంతరం జరుగుతుండేవి. అంతర్గత భద్రత సమీక్షకింద సమావేశాలు నిర్వహించేవారు. ఇపుడు జన్మధనం, మరణధ్రువీకరణలను డిజిటైజేషన్‌చేయడం మందిపని అయిందని పలువురు రాష్ట్రాల డిజిపిలు వెల్లడించారు. అలాగే భారత్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయుల సమస్య కూడా పెరిగిందని వెల్లడించారు. సైబర్ సమస్యలు, శిక్షలు పడుతున్న కేసుల్లో వృద్ధి, డ్రగ్‌మాఫియా అరాచకాలు, జాతీయ భద్రత, సరిహద్దు నిర్వహణ అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయి. 2047 నాటికి శాతిభద్రతల నిర్వహణలో కేంద్రం రాష్ట్రాలు పూర్తిగా పరస్పరం సహకరించుకుని నేరాలను కట్టడిచేయాలని, ఇప్పటివరకు సుమారు 9200 మంది మిలిటెంట్లు ఈశాన్యప్రాంతంలో లొంగిపోయారని, అందువల్లనే ఇపుడు అభివృద్ధి ఈ ప్రాంతంలో వేగం పుంజుకుందని అన్నారు. అఫ్స్పా చట్టం అమలుతో ఈ ప్రాంతంరూపురేఖలు మారుతున్నాయన్నారు. రాష్ట్రాల న్నింటికీ ఒకే విధమైన శాంతిభద్రతల చట్టాలుండాలని, అందుకు ఒకే విధానం రూపొందాలన్నారు. వీటిసాయంతో సరిహద్దు ఉగ్రవాదం, సైబర్‌నేరాలను అరకట్టగలుగుతామని ప్రాంతీయ సరిహద్దు వివాదాలను సైతం పరిష్కరించుకోగలుగుతామని అమిత్‌షా వెల్లడించారు.




## గుజరాత్ ఆప్ సిఎం అభ్యర్థిపై ప్రజాభిప్రాయసేకరణ

### మూడో తేదీ ఒపినియన్‌పోల్,4వ తేదీ అభ్యర్థి వెల్లడి

### ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**అహ్మదాబాద్, అక్టోబరు 29:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ గుజరాత్ ఎన్నికల్లో పోటీచేయనున్న ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడించారు. వచ్చేనెల నాల్గవ తేదీ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని వెల్లడిస్తామని, రాష్ట్రప్రజలనుంచి వచ్చే అభిప్రాయసేకరణ మెజార్టీతోనే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికవుతారని ప్రకటించారు. మీడియాతో మాట్లాడుతూ ఆప్ జాతీయ కన్వీనర్ పార్టీని ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్, వాయిస్ మెయిల్, ఇమెయిల్‌లను వినియోగించి వారి అభిప్రాయాలను వెల్లడించాలని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆప్‌నుంచి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో తెలియజేయాలనిసూచించారు. గుజరాత్‌లో ఇపుడు ప్రజల మనోభావాలు మారాయని, ఆప్ ప్రభుత్వం ఏర్పాటుచేసే వాతావరణం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రానున్న ముఖ్యమంత్రిని ఏపార్టీ లేదా ఏతరహా నాయకుడిని ఎన్నుకుంటారో చెప్పాలని కోరారు. ఇందుకోసం ఆయన ఒక ప్రత్యేక నంబరును కూడా విడుదలచేసారు. ఈనెంబరుకు ఎస్ఎంఎస్, వాట్సాప్ సందేశాలు, వాయిస్ మెసేజ్‌లను కూడా విడుదలచేయవచ్చని, ఆప్‌నోసిఎంజిమెయిల్ డాట్‌కామ్‌కు కూడా తమ పేర్లు అభిప్రాయాలు పంపించవచ్చన్నారు. నాలుగు మార్గాల్లోప్రజలు తమ విజ్ఞప్తులు పంపించవచ్చని, నవంబరు మూడోతేదీ సాయంత్రం ఐదు గంటలవరకూ ఈ సేకరణ జరుగుతుందని, తర్వాత నాల్గవతేదీనే ఫలితాలను వెల్లడిస్తా మన్నారు. గుజరాత్‌లో ముఖ్యమంత్రులను బిజెపి తరచూ మార్చివేస్తోందని, ప్రజాభిప్రాయం లేకుండానే విజయ్ రూపానిని మార్చి భూపేంద్ర పటేల్‌ను నియ మించిందన్నారు. రూపానిని తొలగించడం ద్వారా రాష్ట్రంలో ఏదో తప్పుజరిగిందని బిజెపి అంగీకరించిందన్నారు. ఆయన అవినీతిపరుడు లేదా అసమర్థుడని తొలగించారా మరెందుకు చేసారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి విధానాలు ఆప్‌లో ఉండబోవని, అందువల్లనే ప్రజల నుంచే నేరుగా సిఎం అభ్యర్థిని అభిప్రాయసేకరణతో ఎంపికచేస్తున్నట్లు తెలిపారు. పంజాబ్ ఎన్నికల్లోకూడా ఇదేవిధానం అనుసరించామని, ప్రజలు భగవంత్ మాన్‌ను భారీ మెజార్టీతో ఎంపిక చేసుకున్నారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే ఆయన పేరును ప్రకటించామని కేజ్రీవాల్ వెల్లడించారు.

## రెడ్‌లైట్ ఆన్ గాడీఆఫ్‌కు ఎల్జీ అభ్యంతరాలు

### కేజ్రీవాల్ ఆప్‌ప్రభుత్వం మరోసారి గవర్నర్‌పై ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రెడ్‌లైట్ ఆన్, గాడీ ఆఫ్ కార్యాచరణకు అడ్డువేస్తున్నారని అరవింద్ కేజ్రీవాల్ ఆప్ ప్రభుత్వం ధ్వజమెత్తింది. తాత్కాలిక చర్యలతో కాలుష్యనివారణ ఎలా సాధ్యం అవుతుందని గవర్నర్ ప్రశ్నలు వేస్తూ ఈ కొత్త కార్యాచరణను నిలిపివేసారని విమర్శించింది. ఆమ్ ఆద్మీప్రభుత్వం ఢిల్లీలో అంతకుముందు వాతావరణ కాలుష్యం కట్టడిచేసేందుకు ట్రాఫిక్ కూడళ్లలో రెడ్‌లైట్ ఆన్ అవగానే వాహనాల ఇగ్నిషన్‌ను నిలిపివేయాలని దీనివల్ల కొంతమేర వాతావరణపరిరక్షణ జరుగుతుందని ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదంకోసం ఫైలును పంపించింది. అయితే సక్సేనా నిర్ణయం వల్ల ఈనెల 28నుంచి ప్రారం భించాల్సిన ఈ ప్రచారజాతాను వాయిదావేయాల్సి వస్తోందని ఆప్ వాదిస్తోంది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయ వివరాలనుచూస్తే కాలుష్యనివారణమంత్రి గోపాల్‌రాయ్ అబద్దాలవల్లనే ఫైలునిలిపివేసారని చెపుతున్నారు. నెలరోజులపాటు రెడ్‌లైట్ ఆణ్ గాడీ ఆఫ్ ప్రచారం నిర్వహించాలనినిర్ణయించారు. ట్రాఫిక్ సిగ్నళ్లవద్ద వేచి ఉండే సమయాల్లో వాహణ ఇంజన్లను పూర్తిగా ఆపివేయాలన్నదే ఈ కార్యాచరణ సారాంశం. అయితే లెఫ్టినెంట్‌గవర్నర్ ఈ కార్యాచరణలో సివిల్ డిఫెన్స్ వలంటీర్లను వినియోగించడం భారీగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో వీరి విధులు వీరి ఆరోగ్యానికి చేటు తెస్తాయని అభ్యంతరాలు వ్యక్తంచేసారు. తాత్కా లిక పద్ధతులతోకాకుండా సాంకేతిపరమైన పరిజ్ఞానంతో శాశ్వతప్రాతిపదికన దూరం చేయాలని ఏటికేడాది ఎప్పటికప్పుడు తాత్కాలిక చర్యలు ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ ప్రశ్నించారు. గతంలోచేపట్టిన కార్యాచరనలన్నీ సత్ఫలితా లివ్వలేదని అన్నారు. అంతేకాకుండా వలంటీర్ల భద్రత, ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని అందువల్ల మరోసారి పునరాలోచనచేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ తిప్పిపంపించారు. ముఖ్యమంత్రివద్దనే ఈనిర్ణయం ఫైలు పదిరోజులు ఉందని, ఈనెల 12నుంచి 21వ తేదీవరకూ సిఎం వద్దనే ఉందని, తన కార్యాలయానికి ఈనెల 21వ తేదీ మాత్రమే వచ్చిందని గవర్నర్ కార్యా లయం వివరణ ఇచ్చింది. మొత్తంమీద ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్; ఆప్ ప్రభుత్వం మధ్య ఉన్న ఈ అంతరాలు రోజురోజుకూ పతాకస్థాయికి చేరుతున్నాయి.

## విదేశీ సాయం నిలిపివేతకు రిషి సునాక్ నిర్ణయం



**లండన్, అక్టోబరు 29:** ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో కఠిన నిర్ణయాలు తప్పవని ఇప్పటికే స్పష్టంచేసిన బ్రిటన్ నూతన ప్రధాని రిషి సునక్ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విదేశీ సాయాన్ని మరో రెండేళ్లపాటు నిలిపివేయాలని భావిస్తున్నట్లు టెలిగ్రాఫ్‌పత్రిక తన కథనంలో వెల్లడించింది. మొత్తం జాతీయ ఆదాయంలో 0.5శాతం మొత్తాన్ని బ్రిటన్ విదేశీ సాయంకోసం వినియోగిస్తోంది. అయితే కరోనా నేపథ్యంలో ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయిన యుకె రెండేళ్లక్రితం విదేశీ సాయాన్ని పూర్తిగా నిలిపివేసింది. తాజాగా రిషి సునక్ నేతృత్వంలోని ప్రభుత్వం దీనిని మరో రెండేళ్లపాటు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విదేశీ సాయానికి సంబంధించిన అన్ని నిర్ణయాలను ప్రధానితోపాటు ఛాన్సలర్ ఉమ్మడిగా తీసుకుంటారని యుకో ట్రెజరీ అధికారప్రతినిధి వెల్లడించారు. కరోనా విజృంభణకు ముందు బోరిస్‌జాన్సన్‌ప్రభుత్వంలో రిషిసునక్ ఆర్థికమంత్రిగా ఉన్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి వస్తే 2025 నాటికి విదేశీ సాయాన్ని 0.7శాతానికి పెంచుతామని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా 2026 వరకూ విదేశీ సాయాన్ని పూర్తిగా నిలిపివేయాలని రిషి ప్రభుత్వం యోచిస్తున్నట్లు టెలిగ్రాఫ్‌పత్రిక వెల్లడించింది. బ్రిటన్ తీవ్ర ద్రవ్యోల్బణపరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేవలం విదేశీ సాయాన్ని నిలిపివేయడమే కాకుండా ఇతర అంశాల్లోనూ మరో మూడేళ్లపాటు కోతలుపడే అవకాశం ఉందని రాసుకొచ్చింది. దేశంలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ఆహారం ఇంధనం గృహకొనుగోలుపై పన్ను తగ్గింపును రద్దుచేస్తూబ్రిటన్‌ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## టోల్‌ప్లాజా సిబ్బందిపై ఎమ్మెల్యే దాడి



**రాంచి, అక్టోబరు 29:** జార్ఖండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టోల్‌ప్లాజా ఉద్యోగి చెంప ఛెళ్లుమనిపించాడు. హజారీబాగ్ పాట్నారోడ్‌లో ఉన్న నాగ్వాన్ టోల్‌ప్లాజా ఉద్యోగిపై బర్హి ఎమ్మెల్యే ఉమాశంకర్ అకేలా దాడిచేసారు. ఆలస్యంగా గేట్‌తీయడంతో ఎమ్మెల్యే ఉమాశంకర్ ఆగ్రహానికి గురయ్యారు. దాంతో లోపలికి ప్రవేశించి టోల్‌ప్లాజా ఉద్యోగిని కొట్టారు. గురువారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించి సిసి ఫుటేజి వీడియోబయటకు రావడంతో వైరల్ అయింది. అయితే దీనిపై ఎవరూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయలేదు. ఎమ్మెల్యే ఉమాశంకర్ బర్హినుంచి రాంచీకి వెళుతుండగా ఆతడితోపాటు బాడీగార్డులు, భద్రతా సిబ్బందికూడా కారులో ఉన్నారు. నాగ్వాన్ టోల్‌ప్లాజాలోని రెండులైన్లలో బారికేడ్ వేయడంతో అక్కడ చాలాసేపు వాళ్లు ఆగిపోయారు. అయితే ఎమ్మెల్యే బాడీగార్డ్ కిందకు దిగి అడ్డంకులను తొలగించి టోల్‌ప్లాజా దాటేందుకు ప్రయత్నించాడు. అయినా వారిని అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ఉమాశంకర్ కారుదిగి టోల్‌కార్మికుడిని కొట్టారు. స్థానిక కొర్రపోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి ఉత్తమ్ తివారీ ఎమ్మెల్యేకు, టోల్‌వర్కర్‌కు మధ్య వాగ్వాదంజరిగిందన్నాడు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదురాలేదని వెల్లడించారు. మరోవైపు ఇదే విషయమై ఎమ్మెల్యే స్పందించారు. టోల్‌ప్లాజా కార్మికుడు దుర్భాషలాడాడని అసభ్యకరకంగా ప్రవర్తించాడని ఎమ్మెల్యే చెప్పారు. అసభ్యకరంగాప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని టోల్‌ప్లాజాలోని అన్ని లైన్లను తెరిచి ఉంచాలని టోల్ మేనేజర్‌ను కోరారు.

## జర్నలిస్టులకు కర్ణాటక సిఎంఒ నగదు గిఫ్టులు


### మరో వివాదంలో చిక్కుకున్న సిఎం బొమ్మయి

**బెంగళూరు, అక్టోబరు 29:** కర్ణాటకలో జర్నలిస్టులకు దీపావళి గిఫ్టు బాక్సుల్లో లక్షరూపాయల నగదును ముఖ్యమంత్రి కార్యాలయం పంపిణీ చేయడంపై జర్నలిస్టుల్లో నిరసన వ్యక్తం అవుతోంది. బెంగళూరుకు చెందిన కొందరు జర్నలిస్టులకు మాత్రమే ఈ గిఫ్టులు అందాయని తెలియడంతో మిగిలిన జర్నలిస్టులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఒక్కొక్క జర్నలిస్టుకు లక్షరూపాయలు నగదును కవర్‌లో ఉంచి ఈ గిఫ్టుబాక్సులను ముఖ్యమంత్రి కార్యాలయం అందచేసిందన్న విమర్శలు వెల్లువెత్తడంతో ఇపుడు కర్ణాటక సిఎం బొమ్మయి మరో వివాదానికి గురయ్యారు. బొమ్మయి వెంటనే క్షమాపణలు చెప్పారని జర్నలిస్టుల కానుకగా ఇచ్చిన సొమ్ములపై తనకు తెలియదని సిఎంఒ వర్గాలు కూడా ప్రకటించాయి. ఆయన విచారణకు ఆదేశించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలంటున్నాయి. ఎంపికచేసిన మీడియా సంస్థల జర్నలిస్టులకు దీపావళి సందర్భంగా ఈనెల 22న స్వీట్లు డ్రైఫ్రూట్స్ తోకూడిన గిఫ్ట్ బాక్సులతోపాటు లక్ష రూపాయల నగదు ఉన్న కవర్ కూడా ఉందన్న ఆరోపణలు వినిపించాయి. అయితే ఈ మొత్తం వ్యవహారంలో ఇపుడు కర్ణాటక సిఎంఒ విమర్శలపాలయింది.



## ఆవును ఢీకొట్టిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు: నెల రోజుల్లో మూడో ప్రమాదం

**గాంధీనగర్:** కొన్ని వారాల క్రితం ప్రారంభమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం గుజరాత్‌లోని అతుల్ రైల్వే స్టేషన్ సమీపంలో సెమీ హైస్పీడ్ రైలును ఆవు ఢీకొనడంతో కొద్దిసేపు ఆగిపోయింది. ఉదయం 8 గంటల 17 నిమిషాల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రైలులో డ్రైవర్ కూర్చునే బోగీ నోస్ కోన్ కవర్ ధ్వంసమైందని రైల్వేశాఖ తెలిపింది. నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఈ నెల 6న ఈ రైలు నాలుగు బర్రెలను ఢీకొట్టింది. ఆ మరుసటి రోజే గుజరాత్‌లోని ఆనంద్ స్టేషన్ సమీపంలో ఓ ఆవును ఢీకొట్టింది. గాంధీనగర్..ముంబయి మధ్య ప్రధాని మోడీ ఇటీ వలే వందేభారత్ సెమీ హైస్పీడ్ రైలును ప్రారంభించారు. అక్టోబర్ 1 నుం చి ఈ రైలు సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. పశువులు ఢీకొనకుండా చేయలేకపోతున్నామని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ గత ప్రమాదాల సందర్భంగా అన్నారు. రైలు డిజైనింగ్‌లో మార్పులు చేయడం ద్వారా వీలవుతుందేమో చూడాలన్నారు.



## ఎన్నికల బాండ్ల విరాళాల్లో 95 శాతం బిజెపికే..

### ఇతర పార్టీలకిస్తే ఇడి, ఐటి దాడులు: రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్



**సూరత్ :** ఎన్నికల బాండ్ల ద్వారా వస్తున్న విరాళాల్లో 95 శాతం బిజెపికే వెళ్తున్నాయని రాజస్థాన్ సిఎం, కాంగ్రెస్ నేత అశోక్‌గెహ్లాట్ ఆరోపించారు. దాతలు భయంతో ఇతర పార్టీలకు విరాళాలు ఇవ్వడంలేదన్నారు. గుజరాత్ అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గెహ్లాట్ శనివారం సూరత్ లో మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్లను బిజెపి బెదిరిస్తోందని, దాంతో అత్య ధిక విరాళాలను ఆ పార్టీకే ఇస్తున్నారని గెహ్లాట్ విమర్శించారు. కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలకు విరాళాలు ఇవ్వొద్దని బిజెపి బెదిరిస్తోందన్నారు. ఇతర పార్టీలకు ఎవరైనా విరాళాలు ఇస్తే..వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయం పన్నుశాఖ అధికారులు విరాళాలిచ్చిన దాతల ఇళ్ల తలుపులు తట్టుతారని ఆయన అన్నారు. బిజెపి పెద్ద మొత్తాల్లో విరాళాలు వసూలు చేస్తోందని, ఆ డబ్బుతో ఫైవ్‌స్టార్ పార్టీ కార్యాలయాను నిర్మించుకుంటోందని గెహ్లాట్ ఆరోపించారు. విరాళాల డబ్బుతోనే రాష్ట్రాల్లోని ప్రతిపక్షాల ప్రభుత్వాలను కూలుస్తోందని ఆయన విమర్శించారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను కూలగొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపిని ఫాసిస్ట్ శక్తిగా గెహ్లాట్ అభివర్ణించారు. మతం ఆధారంగా ఆ పార్టీ గెలుస్తోందని.. విధానాలు. పథకాల ప్రాతిపదికన గెలవడంలేదని ఆయన అన్నారు. మహాత్మాగాంధీ పుట్టిన గుజరాత్‌లో ఇప్పుడు హింస, అశాంతి నెలకొన్నాయని గెహ్లాట్ అన్నారు. ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని మార్చేందుకు సమయం ఆసన్నమైందన్నారు. తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నదన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీపైనా గెహ్లాట్ విమర్శలు గుప్పించారు. ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ తనకు వ్యతిరేక వార్తలు రాకుండా మీడియాకు డబ్బులు వెదజల్లుతున్నారని ఆరోపించారు. అది కూడా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1569, మృతులు 4
### దేశంలో మొత్తం బాధితులు 4,46,50,662

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి.నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,50,662కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,02,852మంది కోలుకోగా 18,802మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకుదేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,008కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,31,139కిచేరగా,79,81,135మంది వరకు కోలుకున్నారు. 1,48,383మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,21,230కి చేరింది.అందులో 67,46,453మంది కోలుకున్నారు.71,375మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,68,558కి చేరింది.అందులో 40,26,318మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,571కి చేరింది.అందులో 35,51,409మంది కోలుకున్నారు.38,048 మంది మరణించారు.

## ప్రపంచంలో 63.51కోట్లమందికి కరోనా, 65.92 లక్షలమంది మృతి

**జెనీవా, అక్టోబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా చాపకిందనీరులా విస్తరిస్తోంది.రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.51 కోట్లమందికి కరోనాసోకి 65.92 లక్షల మంది చనిపోయారు. మరో 36,287 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 61.41 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.42 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.41 లక్షలమంది చనిపోయారు. మరో 7726 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.67 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 55.02 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7873 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.46 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరంగానే కొనసాగుతున్నారు.

ఆసియా దేశాల్లో మొత్తం 19.35 కోట్లమందికికరోనాసోకి 14.87 లక్షల మంది చనిపోయారు. మరో 9535 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.32 లక్షలమందిచనిపోయారు. మరో 10,152 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,850 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే వారిలో 4,.09 లక్షలమంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే ఉన్నట్లు సమాచారం. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,563 మందిచనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా ఉంటే మరో 2,45,402 మందిపరిస్థితి మరింతగా విషమించినట్లు తేలింది.

# ఉపఎన్నికల్లో ఓట్ల కోసమే బిజెపిపై నిందలు

### రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి నేత కార్మికులను మోసం చేస్తున్నదని రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో ఓట్ల కోసమే బిజెపిపై నిందలు వేస్తున్నారంటూ మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల అభిప్రాయం మేరకే జిఎస్‌టి కౌన్సి ల్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేనేతపై ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వమే ఐదు శాతం పన్ను భరించాలని అన్నారు. 40 లక్షల టర్నోవరు ఉన్న సంస్థలకు మాత్రమే ఐదు శాతం పన్ను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతోనే చేనేతపై ఐదు శాతం పన్ను విధిస్తున్నట్లు వెల్లడించారు. చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కెసిఆర్ సర్కార్ మోసం చేస్తుందని మండిపడ్డారు. చేనేతలను వంచన చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి చేనేతలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే యోచనలో బిజెపి అధిష్ఠానం

**హైదరాబాద్ (గోషామహాల్), అక్టోబరు 29, ప్రభాతవార్త:** గోషామహాల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై విధించిన సస్పెషన్ ఎత్తివేసే యోచనలో బిజెపి అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది. రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేత వెనుక తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ఆపార్టీ బిజెపి నేతలు చర్చించుకుంటున్నారు. రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేయాలని అధ్యక్షులు బండి సంజయ్ కోరారు. మునుగోడు ఎన్నికల పోలింగ్ ముందే సస్పెషన్ ఎత్తివేసే యోచనలో బిజెపి ఉన్నట్లు సమాచారం. రాజాసింగ్ ఇచ్చిన వివరణపై బిజెపి హైకమాండ్ సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. రాజాసింగ్‌కు అన్నివిధాలుగా మద్దతివ్వాలని అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజాసింగ్‌కు సంబంధించిన కేసుల విషయంతోపాటు పార్టీకి వ్యవహారాల్లో ఎప్పటికప్పుడు బిజెపి లీగల్‌సెల్ టీమ్‌తో బండి సంజయ్ చర్చిస్తున్నారు. పార్టీ తరపున రాజాసింగ్‌పై ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు న్యాయ సహాయం అందిస్తున్నారు. రాజాసింగ్‌పై సస్పెషన్ ఎత్తివేసే మునుగోడులో బలం పెరుగుతుందని రాష్ట్రబిజెపి నేతలు భావిస్తున్నారు. ఆగస్టు25వ తేదిన రాజాసింగ్‌పై పిడియాక్టు నమోదు చేసి చర్లపల్లి జైల్‌కు తరలించిన విషయం తెలిసిందే

# నా రాజీనామాతో అసెంబ్లీనే మునుగోడుకు రప్పించా: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మర్రిగూడ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** కనీసం మునుగోడు సమస్యలను వినడానికి కూడా సమయం కేటాయించని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రివర్గం, అసెంబ్లీని నా రాజీనామాతో మునుగోడుకు రప్పించానని మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్ధి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరొ న్నారు. శనివారం మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, యరుగండ్లపల్లి, మర్రిగూడ, కొండూరు, కమ్మగూడెం, వట్టిపల్లి గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. యరుగండ్లపల్లిలో గజమాలతో ఆయనను పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. మహిళలు బోనాలు, బతుకమ్మలు, కోలాటాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో పలుమార్లు మునుగోడు అభివృద్ధి విషయంపై గళం విప్పినప్పటికీ నిర్లక్ష్య ధోరణి వ్యవహరించారని సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి, తన పదవికి రాజీనామా అనంతరం తెలంగాణలో 10 లక్షల మందికి ఫించన్లు, మునుగోడు నియోజకవర్గంలో గట్టుప్పల్ మండలం, రోడ్ల మరమ్మత్తులు కొనసాగాయన్నారు. బిజెపి అభ్యర్ధి అయిన నన్ను ఓడించడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఇంచార్జిలు మునుగోడు నియోజకవర్గం నిండా ప్రచారంలో పాల్గొనడమే తన బలానికి నిదర్శనమన్నారు. బిజెపితో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోయడమే తన కర్తవ్యమని, కెసిఆర్ కుటుంబ పాలనను అంతమొందించేందుకు రాజీనామాకు సిద్ధమయ్యానని తెలిపారు. తనను ఓడించడానికి రాష్ట్ర సిఎం కెసిఆర్ ఎన్నో ఎత్తులు, కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మునుగోడు ప్రజల అభివృద్ధి తన ధ్యేయంగా ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తండ్రి గెలుపు కోసం కొడుకు సంకీర్తన్‌రెడ్డి కూడా రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేయడం మరింత ఆకర్షణీయంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇంచార్జి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, స్థానిక నాయకులు అమరేందర్‌రెడ్డి, రాందాసు శ్రీనివాస్, నర్సిరెడ్డి, పిట్టల శ్రీనివాస్, యాదయ్య, రాజేందర్‌నాయక్, ఎంపిటిసి బాలయ్య, కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఎంకు ప్రాజెక్టులపై ఉన్న ప్రేమ రైతుల మీద లేదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ప్రాజెక్టుల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. శనివారం ప్రజాప్రస్థాన పాదయాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామం మీదుగా రైతులు, మహిళలతో కలిసి పాదయాత్ర చేసుకుంటూ ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామములో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొని రైతుల సమస్యలపై, రైతు కూలీలు, మహిళల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్లు ఖర్చు చేసి కొల్లగొట్టిన డబ్బుల్లో కొంతైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీలపై వెచ్చించి ఉంటే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరుచుకుని చెరుకు రైతులు, ఉద్యోగులు, ఫ్యాక్టరీపై ఆధారపడ్డ సిబ్బంది బాగుపడే వారాని తెలిపారు. తెలంగాణకే తల మాణికం అన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మూడు షుగర్ ఫ్యాక్టరీలను ముచ్చటగా మూసివేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాజన్న బ్రతికుంటే ఫ్యాక్టరీలు ప్రభుత్వపరమయ్యేవని తెలిపారు. రైతాంగం రోడ్డెక్కి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వమే ఫ్యాక్టరీలను నడపలేని స్థితిలో ఉంటే రైతులు ఎలా నడిపిస్తారాని 80వేల పుస్తకాలు చదివిన కెసిఆర్‌కు సోయి లేదని ప్రశ్నించారు. వరి వేస్తే ఉరి అన్న సన్నాసి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దౌర్భగ్యమన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసేంది ఏమి లేదన్నారు. నిజం దక్కన్ కర్మాగారాలు తెరిచే వరకు ఉద్యమాన్ని ఆపొద్దని రైతులకు భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీలను తెరిచి రైతుల చేతుల్లో పెడతామన్నారు. అనంతర గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వసతిలో ఆమె బస చేశారు. ఆమె వెంట వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, వైఎస్సార్ నాయకులు రెబ్బటి రాజేంధర్‌యాదవ్, మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్, రైతు నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ బంగారిగడ్డ సభను విజయవంతం చేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**నాంపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డలో నేడు నిర్వహించే ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు.

శనివారం స్థానిక సునంద ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండూరులో ఆదివారం జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఏమి చేశారని బిజెపి ఓటు వేయాలో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టు కోసం పార్టీ మారారని, ఈ ఉప ఎన్నిక వలన ఆయనకు లాభం చేకూరిందని, నియోజకవర్గ ప్రజలకు ఏమి మేలు జరగలేదన్నారు. మూడున్నర సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి గ్రామల వైపు కన్నెత్తి చూడలేదని, ప్రజల సమస్యలను తెలుసుకోలేదని ధ్వజమెత్తారు. మూడున్నర సంవత్సరాల్లో చేయని అభివృద్ధి ఉప ఎన్నికల్లో గెలిస్తే ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన బిజెపి నేతలు ఏం చేస్తారో, ఏమి చేశారో చెప్పకుండా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, తెలంగాణ ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. నవంబర్ 3వ తేదీన ఎన్నిక జరుగుతుందని, ఈ మూడు రోజులు చాలా కీలకమని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రజా సంక్షేమ పథకాల గురించి అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఎఫ్ చైర్మన్ అనిల్‌కుమార్ కూర్మాచలం, జడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి, నాంపల్లి సత్తయ్య, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, కు ంభం చరణ్, చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, కామిశెట్టి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల విక్రయాలను నిలిపివేయాలి

### సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** శివార్లలో అనేకచోట్ల ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను సర్కారు అమ్మకానికి పెట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు శనివారం ఒక లేఖ రాశారు. శివార్లలోని 11 ప్రాంతాలలో గల 1923 ప్లాట్లతో పాటు 18.05 ఎకరాల భూమిని సర్కారు అమ్మకానికి పెట్టిందని, వీటిని అమ్మడం ద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం రావచ్చని, అయితే భవిష్యత్తులో ఆయా ప్రాంతాల అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలో భవిష్యత్తులో పార్కులు, శ్మశానవాటికలు, పాఠశాలలు, ఆసుపత్రులు ఇతర అవసరాల కోసం స్థలాలు అవసరం అవుతాయని ఆయన తెలిపారు. ఆ సమయంలో స్థలాలను ఎక్కడి నుంచి కొంటారని ఆయన ప్రశ్నించారు.

ఇప్పటికే అనేకచోట్ల సర్కారు అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు భూములను కొంటుండడం చూస్తున్నామని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అనేకమంది కోర్టులకు వెళుతున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో మన పూర్వికులు భవిష్యత్ అవసరాల కోసం సర్కారు భూములను కాపాడి, నేటి త రాలకు అందించారని, ఇప్పటి పాలకులు వాటిని తమ ఆదాయం కోసం అమ్మడం ఎంతమాత్రం సరికాదని ఆయన తెలిపారు.

ఇప్పటికే సర్కారు నుంచి భూములను పొ ందిన అనేక సొసైటీలు నేడు వాటి ధరలు పెరగడంతో గోల్‌మాల్ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉదంతాలు చూస్తూనే వున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట కొన్నింటి విషయంలో ఇష్టానుసారం ఖర్చు చేయడం వల్ల అప్పుల పాలయ్యిందని ఆయన ఆవేదన చెందారు. ఈ అప్పుల నుంచి బయట పడేందుకు సర్కారు భూము లను అమ్ముతున్నారని, ఇలా అమ్ముకుంటూ పోతే చివరకు ఏమీ మిగలదని ఆయన తెలిపారు. శివార్లలోని భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేసి, వీటిని ఆయా ప్రాంతాల అవసరాల కోసం కేటాయించాలని ఆయన కోరారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 10 శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు కోసం ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలలో 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలలో కటాఫ్ మార్కులు తగ్గించాలని దీక్షా కార్యక్రమం ఇందిరా పార్కు వద్ద నిరసన దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని సూచించినా తెలంగాణలో నేటికి అమలు చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే 10 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలో ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు 25శాతం కటాఫ్ మార్కులు తగ్గించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్, తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం నేతలు సంపూర్ణమద్దతు ప్రకటించారు. దీక్షలో రెడ్డిజాగృతి ప్రతినిధులు జైపాల్‌రెడ్డి, హరినథ్‌రెడ్డి, ఉనీత్‌రెడ్డి, పశుపతతి, రాంరెడ్డి, ఉదయ్, వీరన్న, పుష్పలత, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరెడ్డి తదితరులు

# గానసభలో వివాహాలకు 'కల్యాణలక్ష్మి' వర్తింపు

### ● రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం



ప్రసంగిస్తున్న రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 29, ప్రభాతవార్త:** త్యాగరాయ గానసభలో వివాహాలు చేసుకున్న ప్రతి ఒక్కరికి కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం అందించే లక్షా116లు అందించడానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. త్యాగరాయ గానసభలో నిర్వాహకులు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాల వారికి ఉచితంగా కళ్యాణమందిరాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన బుర్రా వెంకటేశం పైవిధంగా స్పందించారు. గాన సభలో వివాహం చేసుకునే యువతుల వివరాలతో వారి కుటుంబ సభ్యులు వివాహ తేదీ పది రోజుల ముందుగా దరఖాస్తు చేసుకుంటే వివాహ వేదికపై 'కల్యాణలక్ష్మి' పథకం కింద లక్షావేయి నూటపదహారు రూపాయల చెక్కును అప్పుడే అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని అన్నారు.

ఇందుకోసం పైలట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తానని అన్నారు. కల్యాణలక్ష్మి పథకం బడుగు, బలహీన, వెనుకబడిన కులాల వారు అందరికి వర్తిస్తుందని అన్నారు. త్యాగరాయ గానసభలో బుర్రా వెంకటేశం ప్రకటించడం పట్ల గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అభినందనలు తెలిపారు.

# వివేకానంద విదేశీ విద్యాపథకానికి నవంబరు 15 చివరి తేదీ

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** విదేశాలలో చదువుకోవాలనే ఆసక్తి ఉండి వివిధ కారణాల వల్ల వివేకానంద విదేశీ విద్యా పథకం కింద దరఖాస్తు చేయలేకపోయిన బ్రహ్మణులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మరో సారి అవకాశం ఇచ్చింది. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ దరఖాస్తు స్వీకరణకు ఈ నెల 31 నుంచి నవంబరు 15వ తేదీ వరకు పొడగించినట్లు పాల నాధికారి ఎం.రఘురామశర్మ తెలిపారు. విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకునే బ్రాహ్మణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సుప్రీంకోర్టు జడ్జి పర్యవేక్షణలో

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై విచారణ జరిపించాలి

### ● ఎ1, ఎ2లుగా కెసిఆర్, కెటిఆర్‌లను చేర్చాలి
### ● పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**మునుగోడు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసును విచారించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కొంపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను, మునుగోడు ఉప ఎన్నికలను పక్కదోవ పట్టించే క్రమంలో టిఆర్ఎస్, బిజెపిలు ఎమ్మెల్యేల కొనుగోలు అంటూ నాటకాలు ఆడుతున్నాయని ఆయన విమర్శించారు. సిబిఐ, ఈడి, ఐటి సంస్థలు కేంద్రం చేతుల్లో ఉన్నాయని, రాష్ట్ర పోలీసులు, ఎసిబి కెసిఆర్ డైరెక్షన్‌లో పనిచేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద నమ్మకం లేదని సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణలో రోజూ నివేదికలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసును విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎ1, ఎ2లుగా కెసిఆర్, కెటిఆర్‌లను చేర్చాలన్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చినప్పుడల్లా రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా టిఆర్ఎస్, బిజెపిలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. కెసిఆర్‌ను ఓడించాలనుకునే వారు బిజెపికి, బిజెపిని ఓడించాలనుకునే వారు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. తద్వారా కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలనుకుంటున్నాయన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఇదే జరిగిందని, అప్పుడు హరీష్‌రావు ఏదో ఒక వివాదం సృష్టించే వారన్నారు. ఆ ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు బంధువు వద్ద డబ్బులు దొరికాయి. రఘునందన్‌రావు మీద కేసులు పెట్టారు. ఫలితంగా రఘునందన్‌రావు మీద సానుభూతితో కెసిఆర్‌ను ఓడించాలనే లక్ష్యంతో దుబ్బాకలో బిజెపికి ఓటు వేశారన్నారు. గెలిచిన రఘునందన్‌రావు అసెంబ్లీకి పోయారని, ఆయన మీద పెట్టిన కేసులు, దొరికిన డబ్బులు ఎటుపోయాయో ఇప్పటికీ తెలియదన్నారు. హుజూరాబాద్‌లో కూడా ఈటెల రాజేందర్ సానుభూతితోనే గెలిచాడన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

సానుభూతితో కాంగ్రెస్ ఓట్లు కూడా ఈటెలకు పడ్డాయన్నారు. గెలిచిన తరువాత ఈటల ఆక్రమించుకున్న భూముల కేసులు ఏమయ్యాయని, ఆయనను జైలుకు పంపిస్తామన్న వారు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో అమిత్‌షా, రాష్ట్రంలో కెసిఆర్ ఇద్దరు కలిసి ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీని ఆటలో నుండి తప్పించే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ఉప ఎన్నికలు వచ్చినప్పుడల్లా భావోద్వేగాలను ముందు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నాయన్నారు. మునుగోడు ఉప ఎని ్నకల్లో కూడా అదే జరిగే అవకాశం ఉందని, ఇలాంటి కుట్రలను తిప్పి కొట్టాలని కొన్ని రోజులకు ముందే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చామన్నారు.

మూడు రోజుల క్రితం వెలుగు చూసిన ఫామ్‌హౌజ్‌లో నాటకం పరాకాష్టకు చేరిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను, మునుగోడు ఉప ఎని ్నకల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నాటకానికి తెర లేపారన్నారు. కెసిఆర్, కెటిఆర్‌లకు ఫామ్‌హౌజ్‌లుగా బాగా అచ్చొచ్చాయన్నారు. అందుకే టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలు అంశాన్ని చర్చకు తెచ్చారని, ఇప్పటి వరకు విడుదలైన ఆడియో రికార్డుల ప్రకారం పైలట్ రోహిత్‌రెడ్డి వాళ్లను డబ్బులు అడుగుతున్నాడని, ఇతరులను తీసుకువస్తానని బేరం చేస్తున్నాడన్నారు. అప్పుడు రోహిత్‌రెడ్డితో పాటు అతని వెంట ఉన్న ఎమ్మెల్యేలను నిందితులుగా చేర్చకుండా పీసీ యాక్టు ఎలా నిలబడుతుందన్నారు. డబ్బు డిమాండ్ చేసిన రోహిత్‌రెడ్డిని నిందితుడిగా చేర్చకుండా ఆ డిమాండ్‌ను నెరవేరుస్తామన్న తాంత్రికుల మీద కేసు పెడితే ఎలా నిలబడుతుందని, అందుకే ఎసీబి రిమాండ్‌ను తిరస్కరించిందన్నారు. ఈ మాత్రం కూడా స్టీఫెన్ రవీంద్రకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో భాగస్వాములైన తాంత్రికుల ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు ఎమ్మెల్యేల ఫోన్‌లను ఎందుకు సీజ్ చేయలేదన్నారు. కేసును నిరూపించాలన్న సెల్‌ఫోన్‌లు, సిసి కెమెరాలు చాలా కీలకమన్నారు. నేరం జరిగిన ప్రదేశం నుండి ఎమ్మెల్యేలను ప్రగతిభవన్‌కు పోలీసులే తీసుకెళ్లారని, అప్పటి నుండి ఎమ్మెల్యేలు కనిపించడం లేదన్నారు. కెసిఆర్ పర్యవేక్షణలోనే ఈ వ్యవహారమంతా నడిచిందని కెసిఆర్‌ను ఎ1గా, కెటిఆర్‌ను ఎ2గా సంతోష్‌జీని ఎ3గా తర్వాత తాంత్రికులను నిందితులుగా చేర్చి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. మునుగోడు ఎన్నికల్లో డబ్బులు, మందు పంచకుండా ఓటు అడగాలని యాదగిరిగుట్ట నర్సింహస్వామిపై ఒట్టు వేస్తారా అని నేను సవాల్ విసరగా బండి సంజయ్, కెటిఆర్ వచ్చి ప్రమాణం చేస్తారా అని లేకపోతే అభ్యర్థులు వచ్చి ఒట్టేస్తారా అని ప్రశ్నించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మునుగోడు ఆత్మగౌరవాన్ని కాపాడి కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చెరుకు సుధాకర్, పిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# సిసిఎస్‌కు చిక్కిన నైజీరియా సైబర్ నేరగాడు

### ● వివాహాల పేరిట మహిళలకు టోకరా

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** భారత్‌లో అక్రమంగా వుంటూ, వివాహాల పేరిట అమాయక యువతులను నమ్మించి వారి వద్ద నుంచి దండిగా డబ్బులు దో చుకుంటున్న ఓ నైజీరియా సైబర్ నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ శనివారం మీడియాకు వెల్లడించారు. నైజీరియా దేశానికి చెందిన అమూల్యన్స్ ప్రిన్స్ ఫెలిక్స్ (50) అనే వ్యక్తి 2012లో భారత్‌కు బిజినెస్ వీసాపై వచ్చాడు.

ఈ వీసా గడువు 2016లో ముగిసింది. అయినా ఇతను తన దేశానికి వెళ్లకుండా భారత్‌లో అక్రమంగా వుంటూ మ్యాట్రిమోనియల్ నేరాలకు పాల్పడుతున్నాడు. తన వద్ద వున్న సెల్‌ఫోన్‌లో కొన్నిరకాల ఉపకరణాలను వాడి +44, +1 సీరీస్ వచ్చేలా చేస్తూ తాను విదేశాలలో వు న్నట్లు అమాయక మహిళలను మ్యాట్రిమోనియల్ పేరిట నమ్మించేవాడు. అవివాహితులు, రెండవ వివాహం చేసుకోవాలనుకునే మహిళలను టార్గెట్ చేసేవాడు. ఈ క్రమ ంలో ఇతను అనేక మంది మహిళలను మోసం చేసి వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలను దండుకుని తప్పించుకుని తిరుగసాగాడు.

నగరంలోని సంజీవరెడ్డి నగర్‌కు చెందిన ఓ యువతి ఇతని మాటలను నమ్మి నిండా మునిగి 18 లక్షల రూపాయలు పోగొట్టుకుంది, ఈ యువతిని మ్యాట్రిమోనియల్ పేరిట ఈ నేరగాడు వంచించాడు. తాను అమెరికాలో ఉన్నత ఉద్యోగినని నమ్మించాడు. అనంతరం ఆ యువతితో కొంకాలం చాటింగ్ చేయడంతో పాటు ఫోన్‌లో మాట్లాడాడు. ఆ తరువాత అమెరికా నుంచి ఖరీదైన బహుమతి పంపుతు న్నట్లు నమ్మించాడు. దీని తరువాత ఇదే నేరగాడు ఢిల్లీ విమానాశ్రయం అధికారిగా నమ్మించి ఆ యువతికి ఫోన్‌చేసి మీకు అమెరికా నుంచి ఖరీదైన బహుమతి వచ్చింది, కస్టమ్స్ ఛార్జిల కింద 18 లక్షల రూపాయలు చెల్లించాలని కోరా డు. ఇది నిజమని నమ్మిన యువతి 18 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయింది. దీని తరువాత బాధిత యువతి ఈ ఏడాది జూన్ నెలలో సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు నిందితుడి గురించి ఆరా తీయగా ఇతను నైజీరియాకు చెందిన అమూల్యన్స్ ప్రిన్స్ ఫెలిక్స్‌గా తేలింది. ఇతను ఢిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడాలో వుంటున్నట్లు తేలగా అక్కడికి వెళ్లిన సిసిఎస్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి మూడు లాప్ టాప్‌లు, ఎనిమిది సెల్‌ఫోన్లు. పది సిం కార్డులు, రెండు డెబిట్ కార్డులను జప్తు చేశారు.

నిందితుడిని శనివారం హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి న్యాయ మూర్తి ఆదేశాల మేరకు రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు.



సిసిఎస్‌కు చిక్కిన నైజీరియా సైబర్ నేరగాడు

# శ్రీలంకపై న్యూజిలాండ్ ఘనవిజయం

## 65 పరుగుల తేడాతో లంకేయుల ఓటమి





**సిడ్నీ:** గ్లెన్‌ఫిలిప్స్ వీరోచిత శతకం, ట్రెంట్‌బౌల్ట్ అద్భుత బౌలింగ్‌తో సిడ్నీవేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 167 పరుగులుచేయగా బదులుగా శ్రీలంక 19.2 ఓవర్లలోనే 102 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో న్యూజిలాండ్ టి20 ప్రపంచకప్ సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖరారుచేసుకున్నట్లయింది. తర్వాత మ్యాచ్‌ల్లో ఇగ్లండ్, ఐర్లాండ్‌లతో తలపడనున్న కివీస్ ఇంగ్లండ్ చేతుల్లో ఓడినప్పటికీ మెరుగైన నెట్‌రన్‌సాయంతో సెమీఫైనల్‌కు చేరుకోగలుగుతుంది. ఈమ్యాచ్‌లో టాస్ గెలిచిన కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బ్యాటింగ్ ఎంచుకోగా తొలి ఓవర్‌లోనే కివీస్‌కు షాక్ తగిలింది. అలెన్‌ను తీక్షణ ఔట్‌చేసాడు. ఫామ్‌లో ఉన్న కాన్వే విలియమ్సన్‌లు సైతం ఔట్ కావడంతో న్యూజిలాండ్ 15పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు, మిచెల్ 22 పరుగులతో కివీస్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. 18వ ఓవర్‌లో శతకం బాదిన ఫిలిప్స్ 19 వ ఓవర్‌లో ఔట్ అయ్యాడు. ఇక 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆరంభంలోనే వికెట్లునష్టపోయి కష్టాల్లో పడింది. తొలి ఓవర్‌లోనే సౌథీ నిస్సంకను ఔట్‌చేయగా రెండో ఓవర్‌లో కుశాల్ మెండిస్ ధనంజయ డిసిల్వాను ఔట్‌చేసిన బౌల్ట్ మరుసటి ఓవర్‌లో అసలంకను సైతం ఔట్‌చేసాడు. దీనితో లంక ఎనిమిది పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది.

కరుణరత్నేకూడా తర్వాత ఔట్ కావడంతో 24 పరుగులకే సగం వికెట్లను కోల్పోయిన శ్రీలంక పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈ దశలో భానుక రాజపక్స కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 22 బంతుల్లో 34 పరుగులుచేసిన రాజపక్స ఫెర్గుసన్ బౌలింగ్‌లోభారీ షాట్‌కు యత్నించి ఔట్ అయ్యాడు. హసరంగ కాసేపటికే ఔట్‌కాగా కెప్టెన్ దసున్ షనక 32 బంతుల్లో 35పరుగులుచేసాడు. కివీస్ బౌలర్లను కట్టడిచేసాడు. కానీ ఆతడిని బౌల్ట్ పెవిలియన్‌కు పంపించాడు.

దీనితో 17 ఓవర్లలో ఆ జట్టు 93/9గా నిలిచింది. ఇష్‌సోధీ వేసిన చివరి ఓవర్‌లో లాహిరుకుమార స్టంపౌట్ కావడంతో శ్రీలంక 102 పరుగులకు ఆలౌట్ అయింది.

# రాహుల్‌కు మరో ఛాన్స్

## హ్యాట్రిక్ విక్టరీపై భారత్ ఫోకస్

## నేడు పెర్త్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా





**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా హ్యాట్రిక్ విజయంపై ఫోకస్‌పెట్టింది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లు నెగ్గిన భారత్ ఆదివారం కఠిన ప్రత్యర్థి దక్షిణాఫ్రికాతో తలపడుతోంది. ఈమ్యాచ్‌లో నెగ్గితే భారత్ సెమీఫైనల్‌కు సుమారుగాచేరుకున్నట్లే. దాంతో భారత్ ఈమ్యాచ్‌ను సీరియస్‌గా తీసుకుంది. పెర్త్‌వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. బౌలర్లకు పండగ అవుతోంది. భారత కాలమానంప్రకారం ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం అవుతుంది. భారత్‌తోపాటు దక్షిణాఫ్రికాకు కూడా ఈమ్యాచ్‌కీలకం. ఈమ్యాచ్‌తర్వాత సఫారీజట్టు పాకిస్థాన్,నెదర్లాండ్స్‌తో ఆడాల్సి ఉంటుంది. టి20 ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ బ్యాటింగ్‌పరంగా ఆశించిన స్థాయిలో ఆడని ప్లేయర్ ఒకే ఒక్కడు ఆతడు కెఎల్‌రాహుల్.తొలిమ్యాచ్‌లో కేవలం నాలుగుపరుగులు మాత్రమే చేసాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన రెండోమ్యాచ్‌లో అంపైర్ తప్పిదం కారణంగా 12పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. దాంతో రాహుల్‌ను రిషబ్‌పంత్‌ను తీసుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు. అయితే రాహుల్‌కు మరో అవకాశం ఇచ్చేందుకే టీమ్ డిసైడ్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో ఆతడు సౌతాఫ్రికాతోజరిగే పోరులో ఆడే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో రోహిత్ ఆడినా ఆది ఆతడి స్థాయికి తగ్గ ఆటకాదు. దాంతో దక్షిణాఫ్రికాపై భారీ ఇన్నింగ్స్ ఆడాలని పట్టుదలగా ఉన్నాడు. కోహ్లీ సూర్యకుమార్‌యాదవ్ హార్ధిక్ ఫామ్‌లో ఉన్నారు. ఇక బౌలింగ్‌లో భువనేశ్వర్‌కుమార్ అర్ష్‌దీప్‌సింగ్, షమీలతోపాటు హార్ధిక్ పాండ్యాలు మెరుగ్గానే ఉన్నారు. ఇక నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్‌పటేల్ అశ్విన్‌లు మెరిసారు. పెర్త్‌పేస్‌కు సహకరించే పిచ్‌కావడంతో దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను భారత్ ఏవిధంగా ఎదుర్కొంటుందో చూడాలి. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన జట్టునే కొనసాగించే అవకాశం ఉంది. టీమిండియా మూడు విభాగాల్లో మెరుగుపడాలి. ఓపెనింగ్, పవర్‌ప్లే, డెత్‌ఓవర్లలో భారత్ మెరుగవ్వాలి. గత మ్యాచ్‌ల్లో భారత్ పవర్‌ప్లేలో ఆరుకంటే తక్కువరన్‌రేట్‌తో పరుగులుచేసింది. ఓపెనర్లు ఇప్పటివరకూ బోణీచేయలేదు. ఇక డెత్ ఓవర్స్‌లో భారత బౌలర్లు ధారాళంగా పరుగులు ఇచ్చేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటింగ్ మంచి టచ్‌లో ఉంది. రోసో బంగ్లాదేశ్‌పై సెంచరీతోమెరిసాడు. డీకాక్‌కూడా టచ్‌లో ఉన్నాడు. వీరితోపాటు హిట్టర్లు మిల్లర్ స్టబ్స్ ఉండనే ఉన్నారు. అయితే వీరి ప్రధాన సమస్య కెప్టెన్ బవుమా. గాయంనుంచి కోలుకుని వచ్చాక ఒక్కసారికూడా మంచి ప్రదర్శనచేయలేదు. దాంతో ఆతడు జట్టుకు భారంగామారాడు. ఆతడిస్థానంలో క్లాసెన్‌ను తీసుకునే అవకాశం ఉంది. అదేజరిగితే మిల్లర్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. బౌలింగ్‌పరంగా నోకియా రబాడా, ఎంగిడిలతోబలంగా ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రల్వే, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వేఉభయ తెలుగురాష్ట్రాల్లో ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు ఈనెల 30న ఆదివారం రాత్రి 7:50 గంలకు తిరుపతి నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 8:50 సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31న సోమవారం సాయంత్రం 7:05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మం గళవారం ఉదయం 8:10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే, కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07421 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 30న ఆదివారం రాత్రి 10:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్‌నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07422 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు యశ్వంతపర్ నుంచి సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి సోమవారం మధ్యాహ్నం 3 : 50 గంటలకు బయల్దేరి, మంగళవారం తెల్లవారు జామున 4:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్), అనంతపురం, ధర్మవరం, హిందపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# కోహ్లీతో పాక్ బౌలర్ల చిట్‌చాట్



**పెర్త్:** టి20 ప్రపంచకప్ 2022లో భారత క్రికెట్ జైత్రయాత్ర కొనసాగుతోంది. రెండు మ్యాచ్‌ల్లో ఘనవిజయం అందుకుంది. ప్రత్యర్థులను చిత్తుచేసింద.ఇ గ్రూప్2 పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. టీమిండియా ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. తదుపరిమ్యాచ్ ఆదివారం ఆడనున్నది. దక్షిణాఫ్రికాను ఎదుర్కొనబోతోంది. ఈ రెండుజట్లు గ్రూప్2లో తొలిరెండుస్థానాల్లోనిలిచాయి. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు మ్యాచ్ జరుగుతుంది. పెర్త్‌స్టేడియం ఇందుకు వేదిక అయింది. ఈ మ్యాచ్‌కోసం టీమ్ మొత్తం పెర్త్‌కు చేరింది. అక్కడే నెట్‌ప్రాక్టీస్‌చేస్తోంది. నెదర్లాండ్స్ ఓడించిన భారత్ పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించి ఇపుడు దక్షిణాఫ్రికాను ఢీకొంటోంది. ఈనేపథ్యంలోప్రాక్టీసులో ఉన్న పెర్త్ సేటడియంలో అరుదైన సన్నివేశం వెలుగుచూసింది. క్యాంటీన్‌లో విరాట్‌కోహ్లీ, పాకిస్థాన్ బౌలర్లు హ్యారిస్ రవూఫ్ షహీన్‌షా ఆఫ్రిదిలు ఎదురుపడ్డారు. అప్యాయంగా పలకరింపులు జరిగాయి. కోహ్లీ బౌల్‌తో క్యాంటీన్‌సూప్ తాగుతోండగా ఆతడిని పలకరించారు. ఆఫ్రిది, రవూఫ్ మాట్లాడుతుండగా కోహ్లీ నవ్వుతూ బదులిచ్చాడు. ఆఫ్రిదిచేతిలో జ్యూస్‌గ్లాస్, రవూఫ్ చేతిలో ఖాళీ ప్లేట్ కనిపించింది.

ఈనెల 23న మెల్‌బోర్న్ గ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఈ ఇద్దరి బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లోనే కోహ్లీ రెండు సిక్సర్లు బాది టీమిండియాకు విజయం ఇచ్చాడు. చివరి 12 బంతుల్లో 33పరుగులుచేయాల్సిన దశలో 19వ ఓవర్‌ను బౌల్ చేసాడు రవూఫ్. చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచాడు కోహ్లీ. దీనితో సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

# తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌కు జాతీయ గుర్తింపు

## వైద్యమంత్రి హరీశ్‌రావు హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** నాణ్యమైన వైద్యం మాత్రమే కాదు, నాణ్యమైన రోగ నిర్ధారణ పరీక్షలు సైతం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పరీక్షల నిర్వహణ,ఫలితాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నందుకు తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంట్రల్ ల్యాబ్‌కు మెడికల్ టెస్టింగ్ విభాగంలో నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాల్బ్రేషన్ లాబోరేటరీస్(ఎన్ఏబిఎల్) సర్టిఫికేషన్ లభించింది. ఈ నేపథ్యంలో ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు.

డయాగ్నొస్టిక్ కేంద్రాలు పేదలకు వైద్య పరీక్షల భారం నుంచి ఉపశమనం కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనతో అన్ని జిల్లాలో వీటిని ప్రారంభించి 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల సంఖ్యను పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కేన్సర్ మహమ్మారిని మూకుమ్మడిగా పారద్రోలాలి

> మెగాస్టార్ చిరంజీవి
>
> మల్లారెడ్డి వర్సిటీలో
>
> 'కిల్ ది కేన్సర్'పై అవగాహన

**మేడ్చల్, అక్టోబరు 29., ప్రభాతవార్త:** క్యాన్సర్ మహమ్మారిని ప్రాలద్రోలేందుకు యువత విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు లోను కాకుండ సమిష్టిగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైన ఉందని సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలో గల మల్లారెడ్డి యూనివర్శిటీలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఇస్కాన్ వ్యవస్థాపక గురువు ప్రభు పాద వర్థంతిని పురస్కరించుకుని శనివారం కిల్ ది క్యాన్సర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 40 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిరంజీవి మాట్లాడుతూ వ్యాదుల పట్ల అవగాహన లేక నేడు దేశ ప్రజలు అనారోగ్య బారిన పడి కుటుంబాలు విచ్చినం అవుతున్నాయని అన్నారు.క్యాన్సర్ వ్యాది కారణంగా దేశంలో ఒకే సంవత్సరంలో 8 లక్షల మంది మృత్యువాత పడ్డారని, ఇలాంటి మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్చంద సంస్థలు, విద్యా సంస్థలు మూకుమ్మడిగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పొరుగు చైనా దేశంలో గతంలో నల్లమందుకు ఆ దేశ ప్రజలు బానిసలై నిస్తేజంగా మారగా ఆ దేశ ప్రభుత్వం, స్వచ్చంద సంస్థలు అవిరళ కృషి చేసి ఆ దేశాన్ని ఆర్థికంగా అగ్రస్థానంలో నిలిపారన్నారు. అదే విదంగా మన దేశంలో కూడ క్యాన్సర్ నిర్మూళనకు ముందస్తు ఆరోగ్య కార్యచరణకు నడుం బిగించి యువత విద్యార్థి దశనుంచే చెడు అలవాట్లను విడనాడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థతో పాటు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి క్యాన్సర్ నిర్మూళనలకు కృషి చేయడం అభినందనీయమని ప్రసంశించారు. తాను కూడ ఎప్పటి నుండో ఇస్కాన్‌లో భక్తుడేనని చెబుతూ సంస్థ సేవలను కొనియాడారు. మంత్రి మల్లారెడ్డి ఎంతో ఆత్మీయత కలిగిన వ్యక్తి అని, తనలాగె చెడు అలవాట్లను అలవర్చుకోకుండ పట్టుదలతో కింది స్థాయి నుండి నేడు ప్రపంచంలోనె అత్యదిక గుర్తింపు సాదించిన వ్యక్తుల్లో తనతో పాటు మల్లారెడ్డి ఉన్నారని అన్నారు. కార్యక్రమ అనంతరం కిల్ ది క్యాన్సర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఐడల్ విజేత శ్రీరామచంద్రతో పాటు మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అద్యాపకులు, విద్యార్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి భద్రత పెంపు

## బుల్లెట్ ప్రూఫ్ వాహనం, నలుగురు గన్‌మెన్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో ఫిర్యాదుదారైన అధికార పార్టీ తాండూరుకు చెందిన శాసన సభ్యుడు పైలట్ రోహిత్ రెడ్డికి సర్కారు భద్రతను పెంచింది. ఈ కేసులో నిందితులుగా వున్న ముగ్గురి వెనుక బడా రాజకీయవేత్తలు వున్నట్లు వార్తలు రావడం, ఇదే స మయంలో ఈ కేసుకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసిన రోహిత్ రెడ్డికి వ్యక్తిగత భద్రత అవసరం వుందని పోలీసులు సూచించడంతో సర్కారు ఈ మేరకు శని వారం నిర్ణయం తీసుకుంది. పైలట్ రోహిత్ రెడ్డికి ఇప్పుడున్న ఒక గన్‌మెన్‌కు బదులుగా నలుగరు గన్‌మెన్లను కేటాయించారు. దీంతో పాటు రోహిత్ రెడ్డికి బుల్లెట్ ప్రూ ఫ్ వాహనాన్ని కేటాయించారు. కాగా రోహిత్ రెడ్డికి కేటాయించిన గన్‌మెన్‌లు 24 గంటలు ఆయన వెంటే వుంటారు. పోలీసు పరిభాషలో దీనిని ఫోర్ ప్లస్ ఫోర్‌గా పరిగణిస్తారు. కాగా సర్కారు ఆదేశాల మేరకు నిఘా విభాగం గన్‌మెన్లను రోహిత్‌రెడ్డి భద్రతకు వెంటనే నియమించడంతో పాటు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చింది.

# తుంగభద్ర నదీ బోర్డు నిర్ణయాలపై తెలంగాణ అభ్యంతరాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** తుంగభద్ర నదీ బోర్డు నిర్ణయాలపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. బోర్డు నిర్ణయాలు కృష్ణా మొదటి ట్రిబ్యునల్ తీర్పునకు భిన్నంగా నిర్ణయాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఆరోపించింది. ట్రిబ్యునల్ అవార్డు అతిక్రమించి బోర్డు నిర్ణయాలు తగవని పేర్కొంది. ఏపీకి నీటి మళ్లింపు నిర్ణయం ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధమని వివరించింది. తుంగభద్ర నుంచి హైలెవల్ కెనాల్ ద్వారా ఏపికి నీటిని మళ్లించాలన్న నిర్ణయం తీసుకున్నారని, ట్రిబ్యునల్ అవార్డుకు భిన్నంగా నీటి మళ్లింపు ఆపాలని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో కోరింది. డ్యామ్‌కు అధిక శాతం ఖర్చు తాము భరించాలనడం తగదని పేర్కొంది. ఈ రెండు నిర్ణయాలు సవరించాలని కోరింది. ఈ మేరకు తుంగభద్ర బోర్డు కార్యాదర్శికి తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ లేఖ రాశారు.

# నవంబర్ 1 నుంచి 3 రోజులు మునుగోడులో వైన్స్‌లు బంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు వైన్స్ లు,బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయ నున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గంలోని వైన్‌షాపులు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

నవంబర్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 3వ తేదీ సాయంత్రం వరకు,అలాగే 6న వైన్స్ లు మూసే ఉంచాలన్నారు. ఎన్నికల ప్రకటన వచ్చాక మునుగోడు పరిధిలో మద్యం అమ్మకాలు పెరిగాయని జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష్ తెలిపారు.

ఇప్పటి వరకు 2,705 లీటర్ల మద్యం, రెండు బైక్‌లు సీజ్ చేశామని, 48 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. మునుగోడు వ్యాప్తంగా 118 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.5.59 లక్షలు ఉంటుందన్నారు. కాగా, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్,నారాయణపూర్ పరిధిలో వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు మునుగోడులో ..

≫ ప్రసంగిస్తారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బిజెపిని టార్గెట్‌గా చేసుకుని మునుగోడు ఓటర్లను టిఆర్ఎస్ వైపు మళ్లించే దిశగా కెసిఆర్ ప్రసంగం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బిజెపి నేతలు రాష్ట్రంలో బలవంతంగా మునుగోడు ఉప ఎన్నికను తీసుకురావడం. వెనువెంటనే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందడం, టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెలుగులోకి రావడం వంటి పరిణామాలను మునుగోడు ఓటర్లకు కెసిఆర్ వివరించే అవకాశం ఉంది. 70 ఏళ్లలో సాధ్యం కానీ ఫ్లోరిన్ నిర్మూలన ఏడేళ్లలోనే మునుగోడులో తాము సాధించామని కెసిఆర్ వివరించనున్నారు.

# 48 గంటలు ప్రచారం చేయొద్దు

≫ సమావేశాలకు హాజరుకావొద్దని ఉత్తర్వులు జారీ చేసింది. మీడియాతో మాట్లాడొద్దని,ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని ఆదేశించింది. ఈ సాయంత్రం నుంచే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఈసీ పేర్కొంది. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో టిఆర్ఎస్‌కు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని జగదీశ్‌రెడ్డి అన్నారంటూ బిజెపి నేత కపిలవాయి దిలీప్ చేసిన ఫిర్యాదు నేపథ్యంలో ఈసీ రాష్ట్రం నుంచి నివేదిక తెప్పించుకున్న తర్వాత ఈ చర్యలకు ఉపక్రమించింది. జగదీశ్‌రెడ్డి ఇచ్చిన వివరణపై కూడా కేంద్ర ఈసీ సంతృప్తి చెందలేదు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం మునుగోడులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొననున్నారు. ఈసీ ఆదేశాల నేపథ్యంలో జిల్లా మంత్రిగా ఉన్న జగదీశ్‌రెడ్డి ఈ సభకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది.

# రాజగోపాల్‌రెడ్డి సంస్థ నుంచి భారీగా నగదు బదలీ

## 23 బ్యాంకుల ఖాతాలను స్తంభింపచేయండి

## కేంద్ర ఇసికి టిఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** మునుగోడు బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి చెందిన సంస్థ నుంచి భారీగా నగదు బదలీ అవుతుందని, పలువురు వ్యక్తులు, స్థానిక వ్యాపారుల బ్యాంకుల ఖాతాలకు బదలీ చేశారని కేంద్ర ఎన్నికల సంఘానికి టిఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. రాజగోపాల్‌రెడ్డి సంస్థ నుంచి దాదాపు రూ.5.22 కోట్లు స్థానిక వ్యాపారులు, వ్యక్తులకు చెందిన 23 బ్యాంకు ఖాతాలకు మళ్లించారని, ఆ డబ్బంతా మునుగోడు ఉప ఎన్నికల్లో పంపిణీ చేయడం కోసమేనని టిఆర్ఎస్ ఆరోపించింది. ఖాతాల నుంచి డబ్బులు తీసుకోక ముందే 23 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని టిఆర్ఎస్ కోరింది. ఓటర్లకు పంపిణీ చేసేందుకే భారీగా నగదును బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశారని ఆ పార్టీ ఆరోపించింది. ఎన్నికల నేపథ్యంలో ఈ తరహాలో భారీగా నగదు బదిలీ చేయడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని టిఆర్ఎస్ నేత భారతి కుమార్ పేర్కొన్నారు. ప్రజా స్వామ్యంలో ఈ తరహా చర్యలు సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తక్షణమే రాజ గోపాల్‌రెడ్డిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రపంచంలోనే ఎత్తైన శివుడి విగ్రహం ఆవిష్కరణ

● ప్రారంభించిన రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జైపూర్, అక్టోబరు 29 :** రాజస్థాన్‌లో ప్రతిష్మాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివుడి విగ్రహాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ శనివారం ప్రారంభించారు. విశ్వాస్ స్వరూపంగా పిలిచే ఈ విగ్రహం ప్రారంభోత్సవంలో ఆధ్యాత్మికవేత్త మొరారిబాబు, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ సిపి జోషి, ప్రతిపక్ష నేత గులాబ్‌చంద్ కటారియా, యోగాగురు రాందేవ్ పాల్గొన్నారు. ఆలయంలో ఈ నెల 29 నుంచి నవంబర్ 6 వరకు పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గెహ్లాట్ మాట్లాడ్తూ..రామకథలోని ప్రతి అంశం ప్రేమ, సామరస్యం, సోదరభావం గురించి చెబుతుంది. దేశంలో ప్రస్తుతం అదే అవసరమన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి కథలు చెప్పించాలని సూచించారు.



రాజ్‌సమంద్ జిల్లా నాథ్‌ద్వారా పట్టణంలో 369 అడుగుల ఎత్తుతో కైలాసనాథుడి విగ్రహాన్ని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహం. ఉదయ్‌పూర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో తత్ పదమ్ సంస్థాన్ అనే సంస్థ దీనిని నిర్మించింది. ధ్యానం చేస్తున్నట్లు ఉన్న కైలాసనాథుడు 20 కిలోమీటర్ల దూరం వరకూ కనిపిస్తాడు. 32 ఎకరాల స్థలంలో ఓ కొండపై ఈ ఆలయాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టింది. దీని నిర్మాణం కోసం 3000 టన్నుల స్టీల్, ఐరన్, రెండున్నర లక్షల క్యూబిక్ టన్నుల కాంక్రీట్, ఇసుకను వినియోగించారు. ఈ శివుడి విగ్రహ నిర్మాణానికి 2012 ఆగస్టులో శంకుస్థాపన చేసింది కూడా అశోక్ గెహ్లాటే కావడం గమనార్హం. ఆలయంలోకి వెళ్లేందుకు వీలుగా నాలుగు లిఫ్టులు, మూడు మెట్ల మార్గాలు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ఒక హాల్ నిర్మించారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 29:** గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శనివారం విడుదల చేసింది. టిఎస్‌పిఎస్‌సిడాట్‌జిఓవిడాట్‌ఇన్ వెబ్‌సైట్‌లో కీతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ జవాబు పత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. వాటి డిజిటల్ కాపీలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. మొత్తం 2,85,916 మంది అభ్యర్థుల డిజిటల్ ఓఎంఆర్ పత్రాలను అందుబాటులో ఉంచారు. టిఎస్‌పీఎస్సీ ఐడీ, హాల్ టికెట్ నంబర్,పుట్టిన తేదీ వివరాలు పొందుపర్చి డిజిటల్ పత్రాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ తెలిపింది. అభ్యర్థులు ఓఎంఆర్ డిజిటల్ పత్రాలు నవంబర్ 29 వరకు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, గడువు అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఎంఆర్ డిజిటల్ పత్రాలు ఇచ్చేది లేదని టిఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. ప్రిలిమ్స్ పరీక్షలో వివిధ సీరిస్‌లో ప్రశ్నాపత్రాలను కమిషన్ ఉపయోగించింది. ప్రశ్నలతో పాటు సమాధానాలను కూడా జంబ్లింగ్ చేసి బహుళ సిరీస్‌లో ప్రశ్నాపత్రాలను రూపొందించారు.వాటి అన్నింటికీ మాస్టర్‌గా ఉన్న పశ్నాపత్రాన్ని,దాని ప్రాథమిక కీని కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రాథమిక కీపై ఆదివారం నుంచి నవంబర్ 4వ తేదీ వరకు కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అభ్యంతరాలు స్వీకరించారు. కేవలం వెబ్‌సైట్‌లోని ప్రత్యేక లింక్ ద్వారానే అభ్యంతరాలు నమోదు చేయాల్సి ఉంటుందని,ఈ-మెయిల్, వ్యక్తిగతంగా అభ్యంతరాలు స్వీకరించేది లేదని కమిషన్ స్పష్టం చేసింది. అభ్యంతరాలకు సంబంధించిన ఆధారాలను కూడా లింక్‌లో పిడిఎఫ్ ద్వారా జతపర్చాలని టిఎస్‌పీఎస్సీ తెలిపింది. గడవు (నవంబర్ 4న సాయంత్రం 5 గంటల వరకు గడువు)ముగిసిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించే ప్రసక్తి లేదని కూడా పేర్కొంది. అభ్యర్థులు తేదీలను గమనించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే లింక్ ద్వారా సమర్పించాలని కోరింది. ఓఎంఆర్ పత్రాలు వెబ్‌సైట్‌లో నవంబర్ 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఈనెల 16న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన విషయం విధితమే. 2,86,031 మంది పరీక్షకు హాజరయ్యారు. పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ప్రిలిమ్స్‌లో మెరిట్,రిజర్వేషన్‌ను బట్టి 1:50 నిష్పత్తి ప్రకారం మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

# అది కదా 'మెగా' క్రేజ్...

తెలుగుసినీ పరిశ్రమ మొత్తం మీద ఎలాంటి సమస్య వచ్చినా ముందుగా గుర్తుకువచ్చే పేరు చిరంజీవి.. ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్‌లేకుండా సినీ పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన ఆయన సినీ పరిశ్రమమొత్తానికి పెద్దదిక్కుగా మారారు. తనకు ఆ 'పెద్ద' అనే బాధ్యతలు వద్దు అంటూనే సినీ పరిశ్రమకు ఏ కష్టం వచ్చినా తానున్నాను తన భుజం కాస్తాను. అంటూ ఆయన అన్ని



విషయాల్లో నూ అండగా ఉంటూ వస్తున్నారు. మెగాస్టార్ కుర్ర హీరోలకు సైతం పోటీ ఇస్తూ తన చరిష్మాతో తెలుగు సినీ పరిశ్రమను ఎప్పటికపుడు ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా మెగాస్టార్ చిరంజీవి పేరు వింటేనే ఎంతోమందికి వైబ్రేషన్స్ వస్తూఉంటాయి.. సినీ పరిశ్రమలో సైతం ఎంతో మంది నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు మెగాస్టార్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకుని సినీపరిశ్రమకు వచ్చారంటే అతిశయోక్తి కాదు.. సామాన్య ప్రేక్షకులకు గురించి చెప్పాల్సిన అవసరమే లేదు.. చిరంజీవి పేరు చెబితే దేనికైనా రెడీ అనే అభిమాన గణాన్ని ఆయన సంపాదించుకున్నారు. తాజాగా సీనియర్ జర్నలిస్టు ప్రభు 'శూన్యం నుంచి శిఖరాగ్రాలకు' అనే పుస్తకాన్ని రచించి మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఇక ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, ఆయనతో ఫొటోలు దిగేందుకు సెలబ్రిటీల భార్యలు సైతం ఆసక్తిచూపించటం చర్చనీయాంశమైంది.. వారంతా సినీ పరిశ్రమలో దర్శకులు, నిర్మాతలు అలాగే పలువురు ఉన్నతాధికారుల కుటుంబాలుకూడ ఉన్నాయి.. అయితేనేమీ మెగాస్టార్ అభిమానులే.. మెగాస్టార్‌చిరంజీవి హాజరైన కార్యక్రమానికి హాజరవుతున్నామనే ఆనందంతో వచ్చిన వారందరికీ ఆయనతోఫొటోదిగే అవకాశం వస్తే వదులుకుంటారా. వెంటనే వెళ్లి ఆయనతో ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. అంతేకాదుమెగాస్టార్ కూడఫొటోలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఒక్కసారిగా సందడి నెలకొంది..

# 'బ్లాక్ అండ్ వైట్' టీజర్

గ్లామరస్ బ్యూటీ హెబ్బాపటేల్ ప్రధాన పాత్రలో తెరకెక్కినచిత్రం బిఅండ్‌డబ్ల్యు ('బ్లాక్ అండ్ వైట్).. పద్మనాభరెడ్డి, సందీప్ రెడ్డి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. ఎస్ఆర్ ఆర్ట్స్, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ ప్రై.లి సహకారంతో ఎ.మేఘనారెడ్డి సమర్పిస్తున్నారు. ఎల్ఎన్‌వి సూర్యప్రకాష్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో సూర్య శ్రీనివాస్, లహరిశారి, నవీన్ నేని



ముఖ్యపాత్రల్లనటిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్రప్రసాద్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కాగా ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో హెబ్బాపటేల్ డిఫరెంట్‌షేడ్స్‌లో కన్పించారు.. ఉత్కంఠభరింగా ఉన్న ఈ టీజర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది.. ఇందులోయువతకు నచ్చే అంశాలు న్నాయి. టీజర్‌కట్‌తోదర్శకుడుసూర్య ప్రకాష్ ఆసక్తిని పెంచేశారు.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# 'హలో మీరా'

సింగిల్ క్యారెక్టర్, డిఫరెంట్ స్టోరీ లైన్ తీసుకుని హలోమీరా.. అనే ఓ కొత్త తరహా థ్రిల్లింగ్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు దర్శకుడు కాకర్ల శ్రీనివాసు.. ఎలాంటి భారీ తారాగణం ఎంచుకోకుండా ప్రయోగాత్మక కథతో ఈ మూవీప్లాన్ చేసి షూట్ చేశారు. ప్రముఖ దర్శకులు బాపు గారితోపలుసినిమాలకు సహ దర్శకునిగా పనిచేసిన అనుభవాన్ని రంగరించి ఈ సినిమాను రూపొందిస్తున్నారు డైరెక్టర్ కాకర్ల శ్రీనివాసు. తాజాగా టీజర్‌ను రిలీజ్ చేసిన సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ప్రముఖ దర్శకుడుహరీశ్ శంకర్ చేతుల మీదుగా ఈచిత్రం టీజర్‌నువిడుదల చేశారు. ఈసందర్భంగా హరీశ్ శంకర్ మాట్లాడారు.. ఈమూవీ ఎంతో ఆసక్తికరంగా ఉండటమేా కాకుండా వైవిధ్యభరితంగా కూడ ఉందన్నారు. ఈ విషయం టీజర్‌తో తెలిసిపోతోందన్నారు. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. మీరాగా గార్గేయి యల్లా ప్రగడ నటించారు.. డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాదరావు దుంపల, పద్మ కాకర్ల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ చిన్నసంగీతం అందిస్తున్నారు.. సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా ఉండేఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

# టైటిల్‌కు ఇంత స్పందన వస్తుందని అనుకోలేదు

సీట్ ఎడ్జ్ మూమెంట్స్‌తో రూపొందిన క్రైమ్ థ్రిల్లర్ తగ్గేదే లే .. భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. యువ హీరోనవీన్ చంద్ర లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈచిత్రాన్ని శ్రీనివాస్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్, నైనా గంగూలీ నర్తించిన స్పెషల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు శ్రీనివాస్‌రాజు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. త్వరగా పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో మర్డర్ మిస్టరీని ఎంచుకున్నా. ఈ తరహా కథలను కరోనా సమయంలో అందరూ చూశారు. ఏ సినిమా కథ అయినా కూడ లవ్, లస్ట్, వెంజెన్స్ మీదే రన్ అవుతుంటాయి.. దండుపాళ్యం సినిమాను కరోనా సమయంలో చాలామందిచూసి ఫోన్లు చేశారు.. ఈ కథలో వెంజెన్స్ ఉంటుంది.. అయితే ఈసినిమాకు టైటిల్ ముందుగానే ఏమీ అనుకోలేదు.. కానీ కరోనా సమయంలోతగ్గేదే లే అనే పదం క్కువగా పాపులర్ అయ్యింది.ఈ కథలోకూడ తగ్గేదే లే అన్నట్టుగా పాత్రలుంటాయి.. అందుకే ఈ టైటిల్ పెట్టాం.. అయితే టైటిల్ ఇంతవైరల్ అవుతుందని, స్పందనవస్తుందని మేం అపుడు అనుకోలేదు.. ఈసినిమా నిడివి దాదాపు రెండు గంటల పదిహేను నిముషాలుంటుంది.. అందులో సగానికి పైగా లవ్ స్టోరీ ఉంటుంది. నాకు ఇపుడు ప్రేమ కథలు తీయాలని ఉంది.. ఎపుడూ ఒకే రకమైన జానర్‌లో ఉన్న సినిమాలనుచేయాలనుకోవటం లేదు.. ఇపుడుమంచి ప్రేమ కథలు తీయాలని అనుకుంటున్నాను.. అయితే ఇందులో దండుపాళ్యం టీం అంతా అనుకోకుండా వచ్చేసింది.. తెలిసిన కథనే కొత్తగా చెప్పాలని అనుకుంటున్నాను. చాలా సింపుల్‌గా చెప్పాలని అనుకున్నాను. మెదడు మీద ఒత్తిడి ఉండదు..అలా చూస్తుండిపోయేలా ఉంటుంది.. నవీన్ చంద్రకు కథ చాలా బాగా నచ్చింది. ఆయనది లవ్‌స్టోరీమాత్రమే..నేను ఆయనకు పాయింట్స్ రూపంలోనేచెప్పాను.. చాలా సింపుల్‌గా ఉందని, చేద్దామని వెంటనే ఒకే చెప్పారు.. ప్రేక్షకులకు నచ్చితేనే సినిమాలు చూస్తారు.. సినిమా అంటే వినోదం మాత్రమే.. హీరోకి ఉండే డెమీ గాడ్ ఇమేజ్ ఇపుడు పోతోంది..ఒరిజినల్ సినిమా అంటే ..ఇపుడు కాంతారా అందరినీ ఆకట్టుకుంటోంది.. లిప్‌లాక్స్ పెట్టినంత మాత్రాన ప్రేక్షకులు థియేటర్లకు రారు.. దర్శకుడిగా నేను నా స్క్రిప్టు విషయంలో వెనకడుగువేయను.. వెంటవెంటనే సినిమాలుచేయాలనే ఉద్దేశ్యం లేదు.. చేసిన ఒక్కసినిమాను మనసుపెట్టి చేయాలని అనుకుంటున్నాను..



'తగ్గేదే లే' దర్శకుడు శ్రీనివాస్ రాజు

సమంత టైటిల్‌పాత్రలో నటించిన చిత్రం 'యశోద'.. ఇందులో వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్ర చేశారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు.. హరి,హరీష్ దర్శకత్వం వహించారు. నవంబర్ 11న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా వరలక్ష్మీ శరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.. ఈ ఆదివారం మీకోసం..

# మీ మనీకి వాల్యూ ఇచ్చే మూవీ



**యశోద..కథ విన్నపుడు మీ రియాక్షన్ ఏంటి?**

ఇటువంటి క్యారెక్టర్లను ఎలా రాశారు... ఈ కథను ఎలా అలోచించారా అని ఆశ్చర్యపోతూ అడిగాను.. మీరు ట్రైలర్ చూస్తే.. నా క్యారెక్టర్ చాలా కామ్‌గా ఉంటుంది.. కథ ముందు సాగేటపుడు క్యారెక్టర్ గురించి మరింత రివీల్ అవుతుంది.. గ్రేషేడ్స్ ఉన్న రోల్ చేశా.. సమంత క్యారెక్టర్, నా క్యారెక్టర్ మధ్య రిలేషన్..మా కథలు ఆసక్తిగా ఉంటాయి.

**ఈ స్క్రిప్టు వరకు మీరు ఫేస్ చేసిన ఛాలెంజెస్?**

పెద్ద ఛాలెంజీస్ ఏమీ లేవు.. సమంతలా నేను ఫైట్స్ ఏమీ చేయలేను..నటిగా మంచి క్యారెక్టర్ చేశాను.ఒక డిఫరెంట్ రోల్ చేసేటపుడు నన్నునేను ఛాలెంజ్ చేసుకుంటూ ఆ విధంగా ఛాలెంజింగ్ అన్పించింది.

**మీరు యశోద చేయటానికి , ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు?**

సమంతతోపాటు నా క్యారెకట్ర్ కూడ పార్లల్‌గా ఉంటుంది.. సినిమాలో లీడ్ రోల్ సమంతచేశారు. ఆమెకు ఒకరు అవసరం అవుతారు. అపుడు నా క్యారెక్టర్ ఎంటర్ అవుతుంది.. రెండు కథలు జరుగుతాయి.. ఆ రెండూ ఎలా కలిశాయి.. ? అనేది సినిమా . సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ సినిమా ఇది.. నాది సెకండ్‌లీడ్ అని చెప్పొచ్చు.. ఇంతకంటే ఎక్కువ చెబితే స్టోరీ రివీల్ అవుతుంది.. ప్రతిఒక్కరిలో మంచి,చెడులు చూపించారు.

**దర్శకుడు హరి, హరీష్ గురించి చెప్పండి?**

దర్శకులిద్దరూ చాలా కామ్.. నేనుపనిచేసినదర్శకుల్లో అంత కామ్‌గా ఎవరినీచూడలేదు. వాళ్లిద్దరూ అరవటం ఎపుడూచూడలేదు.. వాళ్లకు ఏం కావాలో చాలా తెలుసు.. ఒక్కో క్యారెక్టర్ కోసం చాలా రీసెర్చ్ చేశారు.మహిళల పాత్రలనుచాలా మంది రిలేట్ చేసుకుంటారు.. ఆ విధంగా క్యారెక్టర్లను డిజైన్ చేశారు..

**సమంతతో తొలిసారిగా సినిమాచేశారు కదా.. ఆమెతో వర్కింగ్‌ఎక్స్‌పీరియన్ ఎలా ఉంది?**

నాకు సమంత పది పన్నెండు ఏళ్ల క్రితమే తెలుసు.. మాకు చెన్నైలోపరిచయం అయ్యింది. సినిమాలో తనకు సీరియస్ సీన్స్ ఉన్నాయి.. నేను ఏమో షూటింగ్‌గ్యాప్ వస్తే జోక్స్ వేసేదాన్ని ..తను నవ్వేది..షాట్‌ముందే ఎందుకు ఇటువంటి జోక్స్ వేస్తావ్?.. అనేది.. తనతోనటించటం సరదాగా ఉంది..తను స్ట్రాంగ్ ఉమెన్.. పాత్రలో జీవించింది.. పవరఫుల్ రోల్ బాగా చేసింది.

**తెలుగు ప్రేక్షకుల గురించి?**

క్రాక్ ..మూవీలో జయమ్మ తర్వాత నాకు మంచి రోల్స్ వస్తున్నాయి.. రచయితలు నా కోసం ప్రత్యేకంగా క్యారెక్టర్లు రాస్తున్నారు.ఇపుడు నేను తెలుగులో ఎక్కువసినిమాలు చేస్తున్నాను. బయటకు వెళ్ళటానికి ఖాళీ లేదు.. తమిళసినిమాలుచేయటానికి డేట్స్ లేవు.. నాకు స్టీరియో టైప్‌రోల్స్‌రావటం లేదు.. అది సంతోషంగా ఉంది..

**ప్రస్తుతం చేస్తున్న చిత్రాలు?**

తెలుగులో 'శబరి' చేస్తున్నా.. అందులోనాది లీడ్ రోల్.. 'వీరసింహారెడ్డి' లో నాది క్రేజీ క్యారెక్టర్ ..ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.

# అశోక్ సెల్వన్ 'ఆకాశం'



వెర్సటైల్ యాక్టర్ అశోక్ సెల్వన్ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం ఆకాశం... కాగా ఈచిత్రం నీదాం ఒరు నానమ్‌గా తమిళంలోనవంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ వయాకామ్ 18, రైజ్ ఈస్ట్ బ్యానర్లపై ఆర్ఎ కార్తీక్ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రంలో రీతూ వర్మ, అపర్ణ బాలమురళి, శివాత్మిక రాజశేఖర్ హీరో యిన్లుగా నటిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా ట్రైలర్‌ను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు. రీసెం ట్‌గా విడుదల చేసిన ఆకాశం టీజర్‌కు మంచి స్పందన వచ్చిం ది.. అలాగే పాటలకూ కూడ మంచి స్పందన వచ్చింది. సినిమా రిలీజ్ సందర్భంగా ఇపుడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అశోక్ సెల్వన్ మూడు డిఫరెంట్ పీరియడ్ ఆఫ్ టైమ్‌లో కన్పించారు.. అతని లైఫ్‌లో మూడు దశల్లోని జీవితాన్ని ఈచిత్రంలోఆవిష్కరించినట్టు తెలుస్తోంది.. ఇదొక ఫీల్ గుడ్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతోంది.. రీతూవర్మ, అపర్ణ బాలమురళి, శివాత్మిక పాత్రలను తీర్చిదిద్దిన తీరు వాటిని వారు క్యాచ్ చేసిన విధానం ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 4న ఈచిత్రం విడుదల కాబోతోంది.

# మంచి, చెడులను చెప్పే 'కొరమీను'

జాలరిపేట నేపథ్యంలో సాగేసినిమాలు వాస్తవానికి దగ్గరగా ఉంటాయి.. అలాంటి ఆసక్తికరమైన , ఉత్కంఠభరితమైన చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది కొరమీను.. ఫుల్ బాటిల్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్‌రవి , హరీష్ ఉత్తమన్, శత్రు, కిశోర్ రాత్రక్, రాజా రవీంద్ర, గిరిధర్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ నటించారు.. శ్రీపతి కర్రి దర్శకత్వంలో పెళ్లకూరు సామాన్య రెడ్డి




నిర్మించారు.. ఈ కోరమీను మోషన్ పోస్టర్‌ను సోషల్‌మీడియా ద్వారా ప్రముఖ హీరోయిన్ లావణ్య త్రిపాఠి శనివారం విడుదలచేశారు.. మోషన్ పోస్టర్‌లోఆకాశంలోవిపరీతమైన మబ్బులతో మేఘావృతమై ఉరుములు, మెరుపులమధ్య జాలర్లు పట్టే కొన్ని వందల బోట్స్ కన్పించగా, అందులోని ఒక బోట్‌పై మీసాల రాజ్ మీసాలు ఎవరో కత్తిరించారా? ఎందుకు అటూ పోస్టర్‌లోని బిజిఎం , ,సెట్టింగ్, మరియు పోస్టర్ చూస్తుంటోఎంతో క్యూరియాసిటీని కల్గిస్తోంది.. దర్శకుడు మాట్లాడుతూ, జాలారిపేట అనే మత్స్యకారుల కాలనీ నేపథ్యలోసాగే కథ అన్నారు. సరదా ప్రేమ గల డ్రైవర్, అతని యజమాని.. ఆయన అహంకారి ధనవంతుడు , వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు ఇలా మూడుముఖ్యమైన పాత్రలతోమంచి కంటెంట్‌తో ఈచిత్రం రాబోతోం దన్నారు. అందరికీ కచ్చితంగా నచ్చేలా ఉంటుందన్నారు.

# 25 మిలియన్ ప్లస్ వ్యూస్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్‌త్రినాధనరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవి తేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగానిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా ఆల్బమ్‌లోని జింతాక్ పట మాస్ చార్ట్ బస్టర్ హిట్‌గా నిలిచింది.. తాజాగా ఈ పాట 26 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ ఏసి సెన్సేషనల్ సాంగ్‌గా అలరిస్తోంది. బీమ్స్ సిసిరోలియో సంగీ తం అందించారు.. ఈపాటకు అన్ని వర్గాల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. ప్రతి రెండురోజులకు వన్ మిలియన్ వ్యూస్ పెంచుకుంటూ యూట్యూబ్, మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్స్‌లో దూసుకుపోతోంది.. ఈ పాటలో రవితేజ మాస్ డ్యాన్సులు ఫ్యాన్‌ను మెస్మరైజ్ చేస్తున్నాయి.. రవితేజ, శ్రీలీల కెమిస్ట్రీ ఆకట్టుకుం టోంది.. ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..


# 'వినరో భాగ్యము విష్ణు కథ'



సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న మరో చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ'. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ,కశ్మీర పరదేశి కాంబి నేషన్‌లోఈచిత్రం రాబోతోంది.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ఈచిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న రిలీజ్ చేయబోతున్నారు.. ఈచిత్రాన్ని జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మిస్తు న్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తు న్నారు. మురళీ కిశోర్ అబ్బురూ దర్శ కత్వం వహిస్తున్నారు. చేతన్ భర ద్వాజ్ సంగీతం అందిస్తు న్నారు. విలేజ్ డ్రామా నేపథ్యం లో సాగనున్న ఈసిని మా ఫిబ్రవరి 17న విడుదల మేకర్స్ ప్రకటించారు.

కర్ణాటక రాష్ట్ర సీనియర్ పొలిటీషియన్ జమీర్ అహ్మద్ కుమారుడు జైద్‌ఖాన్.. బెల్ బాటమ్‌ఫేమ్ జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్ ఇండియా ప్రాజెక్టు 'బనారస్'తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా రూపొందుతోంది..సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కెప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలక్‌రాజ్ బల్లాల్ ఈచిత్రాన్నిభారీగా నిర్మిస్తున్నారు..నాంది సతీష్ వర్మ

# విజువల్ ట్రీట్‌లా ఉంటుంది



ఈచిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. భారీస్థాయిలోతెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 4న విడుదల కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో జైద్‌ఖాన్‌మీడియాతో మాట్లాడారు .ఆయన మాటల్లోనే.. ఈచిత్రం ప్రమోషన్స్‌ను దేశం మొత్తం కవర్ చేశాం.. ముంబై, పూణే, ఢిల్లీ, లక్నో, బనారస్,గుజరాత్, ఆంధ్రా, తెలంగాణ ,కోల్‌కతా, తమిళనాడు,ఇలా అంతా తిరిగాం.. అన్ని చోట్ల నుంచి మంచిస్పందన వచ్చింది. వైజాగ్‌ఈవెంట్‌లో వచ్చిన స్పందన చాలా ప్రత్యేకం.. ప్రేక్షకులు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు..లక్నోలోకూడ బాగా అద్భుతమైన స్పందన వచ్చింది.. తొలుత నాంది సతీష్‌గారు ఒక తెలుగుసినిమాచేద్దామని కలిశారు. అయితే అప్పటికే నేను ఇంకా రెడీగా లేను.. ఒక కోర్సు ట్రైనింగ్‌లోఉన్నాను.. అలాగే హిందీ నుంచి కూడ రెండు అవకాశాలు వచ్చాయి.. అయితే నా దృష్టి సౌత్ సినిమాపైనే ఉంది.. బనారస్ చాయిస్ నాదే.. నేనే దర్శకుడు జయతీర్థను అప్రోచ్ అయ్యాను..చాలా కాలం నుంచి మంచి స్క్రిప్టు , దర్శకుడు కోసం ఎదురుచూశాను.. ఫైనల్‌గా బనారస్‌తో జయతీర్థగారు వచ్చారు. అలా మా ప్రయాణం మొదలైంది. పెద్ద సినిమాలు విడుదలై ఇండస్ట్రీపై అంచనాలు పెంచుతున్నాయి.. ఇపుడు బనారస్ వస్తోంది..అయితే ఎలాంటి ఒత్తిడి కాదు.. కానీ బాధ్యత ఉంటుంది..నేను కొత్త కావచ్చు.. కానీ పాన్‌ఇండియా అనేది చిన్న విషయం కాదు.. మా నిర్మాతలకు ముందే చెప్పాను. కన్నడ నుంచిమరో పాన్‌ఇండియా వస్తుందంటే ఒకస్థాయిలో ఉండాలి.. బనారస్ ను అన్నిభాషల పంపిణీదారులకు చూపించాం.. వాళ్లంతా ఈ సినిమా అన్ని భాషల ప్రేక్షకులను అలరిస్తుందని అభిప్రాయపడిన తర్వాతే పాన్‌ఇండియా విడుదలను నిర్ణయించాం..ఈచిత్రం ఒకమిస్టీరియస్ , డార్క్ ఎలిమెంట్ ఉంది.. దానికి బనారస్ నేపథ్యం ఎంచుకున్నాం.. కంటెంట్, బ్యాగ్రౌండ , రెండూప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి..బనారస్ మంచి లవ్ స్టోరీ.. 85శాతం షూటింగ్ బనారస్‌లోనే తీశాం.. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది.. అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి.. ఇందులో ఒక ప్రయోగం కూడ చేశాం.. అది ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది..ఇందులో టైం ట్రావెల్ కూడ ఉంటుంది..అయితే అది కథలో కొంత భాగమే.. ఎన్టీఆర్, రామ్‌చరణ్, రవితేజ గారు పర్సనల్‌గా తెలుసు. చిరంజీవిగారుకూడ తెలుసు.. అలాగే పవన్ కల్యాణ్‌గారు కూడ తెలుసు.. ఇపుడు కొత్తగా నాలుగు ప్రాజెక్టులున్నాయి.. బనారస్ విడుదల తర్వాత ఒక్కొక్కటిగా చేయాలి.. ప్రేమకథలు ఎక్కువగా చేయాలని ఉంది.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' ఫస్ట్‌లుక్



భీమదేవరపల్లి బ్రాంచి .. ఇటీవల షూటింగ్‌పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ ను ప్రముఖ దర్శకుడు వేణుశ్రీరామ్ విడుదల చేశారు.. ఇలాంటి కథాంశాన్ని కామెడీ వేలోచెప్పటం వల్లప్రేక్షకులకు ఈజీగా సినిమా రీచ్ అవుతుం దన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అనితెలిపారు. చెప్పాల నుకున్న కథలోసహజత్వం పోకూడదని, వెతికి వెతికి అనేక మంది టాలెంటెడ్ థియేటర్ ఆర్టిస్టులతోచేయటం వల్ల ఈ సినిమాకు సహజత్వంగా ఉంటుందని, స్క్రీన్‌ప్లే రెండు గంటలు ప్రేక్షకుడిని కట్టిపడేస్తుందని అన్నా రు.. కాగా అంజిబాబు, రాజవ్వ, సుధాకర్‌రెడ్డి, కీర్తి లత, అభి, రూప శ్రీనివాస్, శుభోదయం సుబ్బారావు, సిఎస్ఆర్ వివరెడ్డి, పద్మ, సాయి ప్రసన్న, మానుకోట ప్రసాద్, గడ్డం నవీన్, తాటి గీత మల్లికార్జున్ నటిస్తున్నారు. బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మాతలు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వం వహిస్తున్నారు.

# కార్తీక వనభోజనం శుభకరం



**కార్తిక మాసంలో** పవిత్రమైన ఉసిరిక చెట్టుకింద ఒక్కపూటైనా భోజనం చేయాలని హిందూ ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కార్తీక మాసంలో బంధుమిత్రులతో కలిసి ఏటి ఒడ్డున ఉన్న రకరకాల పూల ఫలవృక్షలు కలిగిన వనంలో భోజనాలు చేయడాన్ని కార్తీక వనభోజనం లేదా కార్తీక సమారాధనం అంటారు. అయితే వనభోజనాలు చేసే వనంలో ఉసిరిక చెట్టు తప్పకుండా ఉండాలి. తులసి మొక్కలు కూడా ఉంటే మంచిది. వనభోజనాల ప్రదేశం చాలా శుభ్రమైనది. అత్యంత పవిత్రమైనదై ఉండాలి. వనభోజనాలలో సాత్విక ఆహారం తీసుకోవడం మేలు.

కార్తీక వనభోజనం విశేషమైన ఫలితాన్ని యిస్తుందని స్కాంద పురాణం చెబుతోంది. హోమాలు, పూజలు, తర్పణాలు చేసేటప్పుడు యితర సమయాల్లో భోజనం చేసేటప్పుడు కలిగిన దోషాలను, పాపాత్ముల దుష్ట సంభాషణలు వినటం వలన కలిగిన దోషాలను కార్తీక వన భోజనాలు పోగొడుతాయని స్కాందపురాణం చెబుతోంది. ఉసిరిక చెట్టుకింద సాలగ్రామాన్ని ఉంచి, గంధ పుష్పాక్షతలతో పూజించిన తర్వాత, విప్రులను శక్తికొలది సత్కరించాలి. తరువాత అందరితో కలిసి భోజనం చేయాలి. ఈ విధంగా శాస్త్ర బద్ధంగా వన భోజనం చేయడం వలన సకల పాపాలు నశించి, విష్ణులోక ప్రాప్తి కలుగుతుందనేది స్కాంద పురాణం చెబుతోంది. ఉసిరికచెట్టు కింద శ్రీమహా విష్ణువును ఉసిరిక కాయలతో దీపారాధన చేసిన వారిని తర్వాత వన భోజనాలు చేసిన వారిని చూసేందుకు యమ ధర్మరాజుకు శక్తి చాలదట. ఉసిరిక చెట్టుకు ఎనిమిది వైపులా దీపాలు పెట్టి, ఎనిమిది ప్రదక్షిణలు చేసి, ఉసిరిక చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని పెట్టి, ఉసిరిక పత్రితో విష్ణువుకి పూజ చేసిన తర్వాత వన భోజనం చేయాలని పండితులు చెబుతారు. లక్ష్మీదేవికి ఉసిరిక చెట్టు ఇష్టమైంది కాబట్టి ఉసిరిక చెట్టు కింద భోజనం చేస్తే, లక్ష్మీదేవి అనుగ్రహం విశేషంగా కలుగుతుందని ప్రజల విశ్వాసం. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు అన్న బలరాముడు గోప బాలకులతో కలిసి, ఉసిరిక మొదలైన వృక్షాలు కల యమునా తీరంలో ఉన్న, బృందావనంలో వన భోజనం చేసేవారని శ్రీమద్భాగవతం చెబుతోంది.



సూత మహర్షి నైమిశారణ్యంలో యితర మునులతో కలిసి, కార్తీక పౌర్ణమినాడు ఉసిరిక చెట్టుకింద వనభోజనం చేసినట్లు కార్తీక పురాణం చెబుతోంది. ఉసిరిచెట్టు మూలంలో శ్రీహరి, స్కంధంలో రుద్రుడు, ఊర్ధ్వంలో బ్రహ్మ, శాఖలలో సూర్యుడు, ఉప శాఖల్లో దేవతలు ఆశ్రయించి ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకనే కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద పాలు పెట్టడం, పూజలు చేయడం, వనభోజనాలు చేయడం లాంటి వ్యాపకాలతో ఎక్కువ సేపు ఉసిరిక చెట్టు కింద గడపటం మంచిదనే వైద్యకారణమే, కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు క్రింద దీపాలు పెట్టడం, పూజలు చేయడం, వనభోజనాలు చేయడం వెనుక దాగున్న రహస్యం. ప్రకృతి అనుగ్రహాన్ని, పరమాత్మ అనుగ్రహాన్ని పొంది, యింటికి తిరిగి వచ్చే ప్రక్రియే వనభోజనం. వనభోజనాలు సామాజిక సామూహిక తత్వాన్ని పెంపొందిస్తాయి. మనషుల మధ్య మానవ సంబంధాలను మెరుగు పడేందుకు దోహదపడాయి. బృంద కార్యక్రమాలు నిర్వహించే సామర్థ్యాన్ని పెంచుతాయి. నాయకత్వ లక్షణాలను పరోక్షంగా నేర్పుతాయి. మనషుల కలివిడి తనాన్ని పెంచుతాయి. ఒకరికి ఒకరు సహాయం చేసుకునే మంచిని అలవాటు చేస్తాయి.

పిల్లల్లో పెద్దల్లో సృజనాత్మకతను తట్టి లేపే క్రీడలు పోటీలు నిర్వహించుకోవడానికి మంచి అవకాశం, భోజనాలు చేయడం, ఒకరినొకరు పరిచయం చేసుకోవడంతో కొత్త స్నేహబంధాలు చిగురిస్తాయి. భోనాలనంతరం ఎవరిదారిన వారు వెళ్లిపోవడం కాకుండా అంతా కలిసి వెళ్లడం వల్ల మంచి జ్ఞాపకంగా మిగిలిపోతుంది. బాల్యంలో చేసిన వనభోజనాలు, ఆనాటి అల్లర్లు జీవితాంతం గుర్తుండిపోతాయి కూడా. భక్తి, ఆధ్యాత్మికత, ఆనందం, ఆరోగ్యం, మధుర స్మృతులను అందించే వనభోజనాలు మరెన్నో సందేశాలని అందిస్తాయంటే అతిశయోక్తి కాదు మానవళికి ప్రకృతి పరంగా చెట్లు, వనాలు చేసే మేలు ఇంతా అంతాకాదు. మానవ జీవితానికి అవసరమయే ఎన్నింటినో వనాలు మనకందిస్తున్నాయి. అయినా స్వార్థపరుడై మనిషి వనాలను నరుక్కుంటోనే పోతున్నాడు. దీంతో ఎడారి ప్రపంచాన్ని. ప్రతిరోజూ పరోక్షంగా వీక్షిస్తున్నాడు. వన సమారాధన ద్వారా మొక్కలను పెంచాలని, వనాలని సంరక్షించాలన్న సందేశాన్ని ప్రతి ఒక్కరికీ అందిస్తున్నాయి. వనభోజనాల్లో కేవలం భోజనాలదే ప్రాముఖ్యత కాదు. అంతకుమించి గ్రహించాల్సినవి ఎన్నో ఉన్నాయి. ఎన్నో ప్రయోజనాలు వనభోజనాల్లో కనిపిస్తాయి. ప్రజల మధ్య సమైక్యతనూ, మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇవి దోహదం చేస్తాయి. ప్రస్తుత దైనందిన యాంత్రిక జీవనంలో ఆనందాన్ని మానవ సంబంధాల్ని మరిచిపోతున్న మనిషి ఒక్క రోజైనా ఆహ్లాదంగా అందరితో కలిసి భోజనం చేయడం, సర్వత్రా కాలుష్యం కోరలు చాచి మనిషి ఆరోగ్యాన్ని కబళిస్తున్న తరుణంలో పచ్చని చెట్లు అందించే స్వచ్ఛమైన గాలిని, ఆపహ్లాదకరమైన పరిసరాలతో మానసిక ప్రశాంతలను పొందేందుకు వీలవుతుంది. మొత్తంగా కార్తీకవనభోజనాలు, సర్వ విధాలా లాభకరం ఆనందకరం, ఆహ్లాదకరం, శ్రీకరం, శుభకరం.

**- రమా ప్రసాద్ ఆదిభట్ల.**



కార్తీక మాసంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వాటితో ఎంతో ఈజీగా ఉసిరి రైస్ తయారు చేసుకోవచ్చు. అదెలాగో తెలుసు కుందాం.

# కార్తికమాసం స్పెషల్..ఉసిరి రైస్..

కార్తీకమాసంలో చాలా మంది ఉపవాసాలు ఉంటారు. ప్రత్యేక వ్రతాలు, పూజలు చేస్తారు. అంతా ఆధ్యాత్మికమే. అయితే శీతాకాలంలో కొన్ని రకాల రోగాలకు చెక్ పెట్టేందుకు.. అదే శీతాకాలంలో కొన్ని రకాల ఫలాలు కాస్తుంటాయి. వాటిలో చెప్పుకోతగ్గవి ఉసిరికాయలు. ఈ ఉసిరికాయలతో చట్నీలు చేసుకోవడం కామన్. వీటితో ఉసిరి రైస్ కూడా చేసుకోవచ్చు. ఇది ఎంతో ఈజీ కూడా. పిక్నిక్‌కి, వనభోజనాలకూ వెళ్లినప్పుడు.. అప్పటికప్పుడు దీన్ని తయారుచేసుకోవచ్చు. కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చెయ్యాలనే సంప్రదాయం ఉంటుంది. ఆ చెట్టుకిందే ఎందుకో తెలుసా. ఉసిరి చెట్టు శీతాకాలంలో చక్కగా పెరిగి.. గుబురుగా ఉంటుంది. ఎక్కువగా ఆక్సిజన్ రిలీజ్ చేస్తుంది. అందువల్ల దాని కింద కాసేపు ఉంటే.. చక్కగా ఆక్సిజన్ అందుతుంది. అలాంటి ఉసిరి చెట్టు నుంచీ వచ్చే కాయలతో రెసిపీ చేసుకోవడం ఇంకా మంచిది. దీని వల్ల వింటర్‌లో వచ్చే ఆనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.



**ఉసిరి రైస్‌కి కావలసిన పదార్థాలు : .**
6 ఉసిరి కాయలు, అరకేజీ రైస్ (ఉడికించినది), నాలుగు టీస్పూన్ల నూనె, 3 టీస్పూన్ల శెనగపప్పు, ఐదు స్పూన్ల పల్లీలు, ఆరు ఎండు మిర్చి, అర స్పూన్ ఆవాలు, ఒక స్పూన్ పంచదార, తగినంత ఉప్పు, ఒక కప్పు కరివేపాకు తరుగు, ఒక టీస్పూన్ మినపప్పు.

**ఉసిరి రైస్ తయారీ :** ఉసిరికాయల్లో గింజల్ని తొలగించి మిక్సీల ముద్దలా చేసుకోవాలి. ఉడికిన అన్నాన్ని.. ఒ ప్లేటులో వేసి ఆరబెట్టుకోవాలి. స్టౌ వెలిగించి ప్యాన్ (బాణలి) పెట్టి.. నూనె వెయ్యాలి. నూనె వేడెక్కాక.. ఆవాలు, ఎండుమిర్చి, వెనగపప్పు, పల్లీలు, మినపప్పులను వేసి వేపాలి. అవి వేగాక ఉసిరి ముద్దను కూడా వేసిఐదు నిమిషాలు వేయించాలి. అందులో పసుపు, కరివేపాకు, నిలువుగా చిల్చిన పచ్చిమిర్చి లేదా ఎండు మిర్చి వెయ్యాలి. ఇప్పుడు అందులో రైస్ వేసి కలపొచ్చు. లేదా. ఆ మిశ్రమాన్ని రైస్‌లో వేసి కలపొచ్చు. లాస్ట్‌లో పంచదార వేసి కలిపి ఒ గంటసేపు పక్కన పెట్టాలి. అప్పుడు తింటే చాలా టేస్టీగా ఉంటుంది. కొత్త రెసిపీ తిన్న ఫీల్ కలుగుతుంది. ఈ రెసిపీని ఇంటి దగ్గర వండుకొని వన భోజనాలకు వెళ్లి.. అక్కడ తింటే కూడా చాలా మంచిది. ❑

# చన్నీటి స్నానంతో ఆరోగ్యం

**స్పందన కలిగించి...**
**రక్త నాళాలను స్పందించేలా చేసే చన్నీటి స్నానం శరీరానికి మనసుకు ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ స్పందనతో గుండెకు రక్త సరఫరా చేసే నాళాల్లో పేరుకుపోయే కొవ్వు నిల్వల శాతం తగ్గుముఖం పడుతుందంటున్నారు నిపుణులు.**
మానసికంగానూ చాలా రకాల ప్రయోజనాలున్నాయి. చన్నీటి స్నానం అలవాటున్నవారు అనారోగ్యానికి దూరంగా ఉన్నట్లు ఎన్నో అధ్యయనాల్లో తేలింది.



**సమన్వయం :...** మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి పరిస్థితులను ఈ స్నానం మెరుగుపరుస్తుంది. చన్నీటి స్నానంతో శరీరంలో డోపమైన్, సెరటోనిన్ స్థాయులు పెరిగినట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. చన్నీళ్లను ఒంటిపై వేసుకున్న వెంటనే రక్తనాళాలు శరీరాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావడానికి, వెచ్చగా మార్చడానికి ప్రయత్నిస్తాయి. ఇలా చేయడంతో శరీరం అదనపు శక్తిని పొందడమే కాదు , జీవక్రియలన్నీ సమన్వయమడానికి తోడ్పడతాయి.

**వ్యాధినిరోధక శక్తి....** నెదర్లాండ్స్‌లో జరిపిన ఒ అధ్యయనం చన్నీటి స్నానం వ్యాధినిరోధక శక్తిని పెంచి, అనారోగ్యాలు దరిచేరకుండా కాపాడుతుందని తేల్చి చెప్పింది. అలాగే ఒత్తిడిని దూరం చేసే హార్మోన్లను విడుదల య్యేలా చేసి మనసు ఉల్లాసంగా మారుసు_ందని మెడికల్ హైపోథీసిస్ జర్నల్‌లో ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో_ ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో స్నానాన్ని ముగిస్తే శారీరక, మానసికారోగ్యాలు మెరుగ్గా ఉంటా యంటున్నారు నిపుణులు. ❑

**చెలి చిట్కా**

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి.

# ఆలస్యంగా భోజనం వద్దు..

**రకరకాల కారణాల వల్ల కొందరు రాత్రిళ్లు ఆలస్యంగా భోజనం చేస్తుంటారు. ముఖ్యంగా మహిళలు ఇలాంటి తప్పు చేస్తే.. దీర్ఘకాలంలో ఎన్నో అనారోగ్య ముప్పుల్ని ఎదుర్కొంటారని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు.**



- ఆలస్యంగా తినడం వల్ల.. జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు నిద్రలేమీ ఇబ్బంది పెడుతుంది. జీవక్రియారేటు తగ్గి.. ఆ ప్రభావం మర్నాటి దినచర్యపై పడుతుంది. శరీరంలో ఇన్సులిన్, కొవ్వు శాతం పెరుగుతుంది. అధిక బరువూ పెరుగుతారు.
- చర్మం, జుట్టు నిగారింపుని కోల్పోతాయి. హార్మోన్లు సమతుల్యత దెబ్బతిని..నెలసరి క్రమం తప్పుతుంది. అందుకే రాత్రిపూట విధులు నిర్వర్తించేవారు సమయానికి తినేలా జీవనశైలిని క్రమబద్ధం చేసుకోవాలి. లేదంటే అధిక రక్తపోటు, గుండె సంబంధితసమస్యలు వెంటాడుతాయి. ❑

# క్యాన్సర్ తగ్గించే సైక్లింగ్



కసరత్తులు కష్టంగా కాకుండా.. కాస్త సరదాగానూ ఉండాలని కోరుకుంటారు కొందరు. ఆలాంటి వారికి సైక్లింగ్ చక్కటి సాధనం. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సరదాగానూ చేసేయొచ్చు. దృఢంగా ఉండొచ్చు.

- కాస్త విసుగ్గా ఉన్నప్పుడు సైక్లింగ్ చేస్తే.. క్షణాల్లో చిరాకు మాయమై మనసంతా హాయిగా ఉంటుంది. సైకిల్ తొక్కుతున్నప్పుడు మెదడులో విడుదలయ్యే డొపమైన్ అనే హార్మోన్ మనసుని ఉల్లాసంగా ఉంచుతుంది. శక్తీని అందిస్తుంది.
- ఒక వయసుకు వచ్చేసరికి మహిళల్లో ఎముకలు బలహీనంగా మారతాయి. దాంతో కీళ్ల నొప్పులూ ప్రారంభ మవుతాయి. సైకిల్ తొక్కడం వల్ల మోకాళ్లు మోచేతులు, ముంజేతుల దగ్గరి ఎముకలుచురుగ్గా, దృఢంగా మారతాయి. అంతేకాదు రక్త పోటును అదుపులో ఉంచుతుంది.
- సైకిల్ తొక్కడం వల్ల శరీరం మొత్తానికి రక్త ప్రసరణ సక్రమంగా సాగి శరీరంలోని అన్ని భాగాలకూ సరిపడినంత ఆక్సిజన్ అందుతుంది. మెనోపాజ్ ముందూ తరువాత దశల్లో రొమ్ము కాన్సర్ బారిన పడకుండా కాపాడుతుంది.
- ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా అధిక బరువును తగ్గించుకోవడానికి సైక్లింగ్ తోడ్పడుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తుంది. అంతేకాదు శరీరమూ చురుగ్గా మారుతుంది. ❑

# మనల్ని ఆదరించే దేవుడు..

'ఆయన సమరయ మార్గమున వెళ్లవలసి వచ్చెను...సమరయ స్త్రీ ఒకతె నీళ్ల చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు-నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను.. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు' (యోహాను 4:4-26). యేసుప్రభువు సమరయుల మార్గంలో ఎందుకు వెళ్లాల్సి వచ్చింది? అక్కడ ఒక స్త్రీ ఉంది. ఆమె ఐదుగురి భర్తలను వదిలేసి, ఆరవ వ్యక్తితో వివాహం చేసుకోకుండానే సహజీవనం సాగిస్తున్నది. సమాజంలో ఆమె ఒక చెడిపోయిన స్త్రీగా ముద్రించ బడింది. అందుకే ఆమె ఉదయకాలంలో కాక మధ్యాహ్నం 12గంటల సమయంలో బావివద్దకు నీళ్ల చేదుకునేందుకు వచ్చింది. ఆమె ఆ సమయంలో వస్తుందని యేసు ముందే గ్రహించి, ఆమెకోసం వెళ్లాడు. ఆమెతో అతిసౌమ్యంగా మాట్లాడాడు. మనుష్యుల చేత ద్వేషించబడుతున్న స్త్రీతో ఆరాధన గురించి ప్రభువు చర్చించాడు. అంటే ఆమె మనసు దేవుడిని ఎంతగా హత్తుకుని ఉందో గ్రహించవచ్చు. యేసుప్రభువు ఆమెతో మాట్లాడి, ఆమె రహస్య జీవితాన్ని గురించి చెప్పాడు. అంతేకాదు చివరికి తాను దేవుడని తనను తాను ప్రత్యక్షపరచుకున్నాడు. దాంతో ఆ స్త్రీ ఊర్లోకి వెళ్లి ఆ ఊరి ప్రజలనందరినీ తీసుకొచ్చింది. ప్రభువు వాక్యాన్ని విన్న ఆ ప్రజలు ప్రభువుని విశ్వసించారు. అప్పటివరకు ఆయన 12మంది శిష్యులు చేయలేని సువార్త పనిని ఆ సమరయ స్త్రీ చేసింది. ప్రజలను రక్షణమార్గంలోకి నడిపింది. అవును దేవుడు మన హృదయాన్ని చూస్తున్నాడు. మనం చాలాసార్లు మనలో ఉన్న లోపాలను బట్టి మనుష్యుల చేత తృణీకరింపబడి, నిరాశ నిస్పృహల్లో జీవిస్తుంటాం. కానీ ప్రభువు మాత్రం మనల్ని తృణీకరించడు. మనల్ని ప్రేమిస్తున్నాడు.. ఆదరిస్తున్నాడు. మనుష్యులు పైరూపాన్ని, సొగసును, తెలివితేటల్ని చూసి, మనల్ని గౌరవించవచ్చు. కానీ ప్రభువు మాత్రం హృదయాన్ని చూస్తాడు. అందుకే మనమందరం రక్షణ ధన్యతలోకి వచ్చాం. కాబట్టి పరిస్థితులను బట్టి, ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను బట్టి కృంగిపోతున్న వారు దేవుడివైపు చూసి, ధైర్యంగా జీవించాలి. దేవుడి పని చేసేందుకు ప్రయాసపడాలి. పాపంలో జీవిస్తుంటే నేడే ఆయన చెంతకు చేరి, క్షమాపణలు వేడుకుని, దేవుడు ఉచితంగా అనుగ్రహించే రక్షణభాగ్యాన్ని పొందుకోవాలి. దేవుడు అట్టి కృపను అనుగ్రహించునుగాక..



**అంతర్వాణి**

**-పి.వాణిపుష్ప**

# ఇరవై నిమిషాలకోసారి విరామం..

**మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటివి.. ప్రస్తుతం దాదాపు అందరి జీవితాల్లోనూ భాగమైపోయాయి. ఇక విధుల్లో భాగంగా రోజుకు గంటల కొద్దీ కంప్యూటర్ స్క్రీన్‌ను చూస్తూనే పని చేయడం మన కళ్లపై ఒకింత ప్రభావం చూపిస్తుంది. కంటి సంబంధింత సమస్యలను నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..**



- ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకన్ల విరామం తీసుకోండి. ఆ సమయంలో 20 వీటర్ల దూరం ఉన్న వస్తువుపై మీ దృష్టిని కేంద్రీకరించండి. లేదా గంటకు అయిదు నిమిషాల పాటు మీ కళ్లకు తగినంత విశ్రాంతినివ్వండి. 2.చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తూ ఉంటారు. ఇలా చేస్తే కళ్లు పొడిబారి, మంట పుడతాయి. అందుకే తరచుగా రెప్పలు వాల్చుతూ ఉండాలి. ఒకవేళ కళ్లు తరచూ పొడిబారుతూ ఉంటే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించి ఐడ్రాప్స్ తీసుకోవడం మంచిది.
- కళ్లు, మానిటర్ పైభాగం ఒకే ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల మానిటర్ మధ్య భాగానికి కళ్లకు 15 నుంచి 20 డిగ్రీ కోణం ఉంటుంది. ఫలితంగా కళ్లు ఎటువంటి ఒత్తిడికి గురవ్వవు.
- విశ్రాంతి తసీఉకొనే సమయంలో కళ్లను సవ్య, అపసవ్య దిశల్లో గుండ్రంగా తిప్పాలి. లేదంటే కళ్లను మూఐసి ఉంచాలి.
- దుమ్ము, ధూళి లేకుండా స్క్రీన్‌ను తరచూ శుభ్రం చేసుకోవాలి.
- అలాగే స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మన కంటికి సరిపోయే రీతిలో అమర్చుకోవాలి.
- కళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేయడానికి వీలుగా లభించే యాంటీ రిఫ్లెక్టివ్ కళ్లద్దాను ఉపయోగించవచ్చు. ఈ విషయంలో వైద్యుని సలహా తప్పనిసరి.
- గదిలో ప్రసరిస్తున్న వెలుగుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కలర్ సెట్టింగులను మార్చే సాఫ్ట్‌వేర్‌లను కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. వీటి వల్ల గది వెలుతురుకు అనుగుణంగా స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మారుతూ ఉంటాయి.
- సాధ్యమైనంత వరకు ఫాంట్‌సైజు పెంచుకోవాలి.
- ముఖానికి ఎదురుగా ఫ్యాన్ పెట్టుకోవద్దు.గాలి వల్ల కూడా కళ్లు తొందరగా పొడిబారిపోయే అవకాశం ఉంటుంది.
- కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసేవాఉ కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం. ఎందుకంటే వాటివల్ల కూడా కళ్లు పొడిబారే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

చూశారుగా! కంప్యూటర్ ఉపయోగించేటప్పుడు కళ్ల విషయంలో తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలు. మీరు కూడా వీటిని తప్పకుండా పాటించండి. మీ కళ్లను జాగ్రత్తగా సంరక్షించుకోండి. అలాగే నిర్ణీత వ్యవధిఉల్లో క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం. ❑




కోట్లాదిమంది వచ్చేసారు, మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి.
ఇప్పుడు మీరూ దిగండి!

**MUTUAL FUNDS** నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, మీ **మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని** కానీ, **ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని** కానీ సంప్రదించండి **ఇవాళే!**

సందర్శించండి: mutualfundssahihai.com

ఫాలో కండి:

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.